
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

చిత్తూరు

16

గురువారం 4 జనవరి 2018





కత్తి దూసిన కోడి

సంక్రాంతి కోడి సంగ్రామానికి సిద్ధమైంది. అప్పుడే అక్కడక్కడా పందెం కోళ్ల చురకత్తులు కణేల్ కణేల్‌మంటూ నిప్పులు చిమ్ముతున్నాయి. ఇంతకాలం కఠోర శిక్షణ పొందిన కోళ్లు తమ యజమానులకు విజయం సాధించడమే లక్ష్యంగా పోరుకు కాలు దువ్వుతున్నాయి. మదనపల్లె నియోజకవర్గం, తూర్పు మండలాలు, నెల్లూరు సరిహద్దు ప్రాంతాల్లో లక్షలాది రూపాయల బెట్టింగులతో కోడి పందేలు సాగుతున్న విషయం బహిరంగ రహస్యమే. పందేలు నిషిద్ధం కావడంతో పోలీసులు యధాప్రకారం దాడులు చేస్తూ పందెగాళ్లను అదుపులోకి తీసుకోవడం ప్రారంభించారు.

వివరాలు 9లో..

లెట్రిన్లు కట్టుకోకుంటే రేషన్, పెన్షన్ నిలిపేస్తాం

వివరాలు 2,6 పేజీల్లో

- కేఎంపురం గ్రామసభలో జేసీ గిరీషా హెచ్చరిక
- మరుగుదొడ్ల బిల్లులివ్వలేదని చౌడసముద్రంలో పేచీ
- పెన్షన్ల విషయమై పుల్లూరులో ఎంపీడీవోపై గ్రామస్తుల ధ్వజం
- పద్మాపురంలో డ్రైనేజీకి రూ. 5 లక్షలిచ్చిన గీర్వాణి
- రెండోరోజు జన్మభూమి సభలు మొత్తం 181



కుప్పం మండలం వి.మిట్టపల్లె జన్మభూమి సభలో అధికార, నాయక బృందం వెళ్లిపోయాక అర్జీదారుల పాట్లు

జన్మభూమి గ్రామ సభల్లో ప్రజలిస్తున్న అర్జీలకు దిక్కు లేకుండా పోతోంది. సుదీర్ఘ ప్రసంగాలు ముగించుకుని నాయకులు,అధికారులు అటు తిరగ్గానే ఆదరబాదరాగా అర్జీలు లాగేసుకుంటున్న సిబ్బంది రశీదు కూడా ఇవ్వకుండా కొద్దిసేపటికే అక్కడినుంచి వెళ్లిపోతున్నారు. దీంతో తమ అర్జీలు చేరాల్సిన చోటకు చేరి సమస్యలు తీరుతాయన్న నమ్మకం అర్జీదారులకు మిగలడంలేదు.

ప్రసంగాలతో సరి

- అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షకు చోటెక్కడ?
- నిపుణులతో అవగాహన కార్యక్రమాలేవీ?
- రొడ్డకొట్టుడు ఉపన్యాసాలతో జనాన్ని విసిగించేస్తున్న నాయకులు,అధికారులు
- రశీదుకూ నోచుకోలేకపోతున్న అర్జీదారులు

రసరమ్యం... ప్రణయ కలహోత్సవం

వివరాలు మెయిన్‌లో



- తిరుమల మాడవీధుల్లో సందడి వాతావరణం



జగన్‌ కు బొట్టు పెడుతున్న రోజా

విజయా డెయిరీని పునఃప్రారంభిస్తాం

పాదయాత్రలో విపక్ష నేత జగన్‌ హామీ 7

ప్రజా సంకల్పయాత్ర ప్రాంతాలపై పీకే టీమ్ సర్వే

సంక్షిప్తం...

జన్మభూమిలో 'విద్యావికాసం'

రేపు సభల్లో వివరించనున్న ఉపాధ్యాయులు



'విద్యావికాసం' కరదీపిక

చిత్తూరు(విద్య), జనవరి 3: జన్మభూమి కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పన తదితర అంశాలను వివరించడానికి జిల్లా విద్యాశాఖ సిద్ధమైంది. ఇందులో భాగంగా శుక్రవారం జరిగే గ్రామసభలను వేదికగా ఎంచుకుంది. సర్వశిక్షా అభియాన్, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో 'విద్యావికాసం' పేరిట కార్యక్రమం జరగనుంది. ఈ మేరకు పాఠశాలల్లో వసతుల కల్పన, విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలపై ప్రత్యేక కరదీపికను ముద్రించింది. వీటిని ఎమ్మార్సీల ద్వారా వార్డుసభలు, గ్రామసభలు నిర్వహించే పాఠశాలలకు తరలించారు. విద్యావికాసంలో సర్వశిక్షా అభియాన్ ద్వారా పాఠశాలల్లో కల్పిస్తున్న మౌళిక సదుపాయాలు, కృత్యాలు, బోధనా పద్ధతులు, విద్యావిధానం, భవితకేంద్రాలు, కేజీబీవీల ప్రయోజనం తదితర అంశాలను వివరించనున్నారు. రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్(ఆర్ఎంఎస్ఏ) ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, మధ్యాహ్న భోజన పథకం, ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫాం పంపిణీపైనా అవగాహన కల్పించనున్నారు. మొత్తం మీద ఈ కార్యక్రమం ద్వారా వచ్చే విద్యాసంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగవచ్చని విద్యాశాఖ భావిస్తోంది.

3 వేల రేషన్‌కార్డుల కోటా విడుదల

చిత్తూరు కలెక్టరేట్, జనవరి 3: ప్రభుత్వం రెండో విడత కింద బుధవారం మూడువేల రేషన్‌కార్డుల కోటా విడుదల చేసినట్లు డీఎస్వో చాముండేశ్వరి తెలిపారు. కాగా, తొలివిడత 13,848 రేషన్‌కార్డులు విడుదలైనట్లు చెప్పారు. 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో లబ్ధిదారుల నుంచి వస్తున్న అభ్యర్థన మేరకు ప్రభుత్వం విడుదల చేసినట్లు వివరించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి అర్హులను జాయింట్ కలెక్టర్ ఎంపిక చేస్తారని వివరించారు. తొలివిడత కోటా కింద విడుదలైన కార్డుల పంపిణీ ఇప్పటికే మొదలైనట్లు గుర్తుచేశారు.

రెండోరోజు 181 జన్మభూమి సభలు

శ్రీకాళహస్తి, పల్లమాలల్లో వైసీపీ, టీడీపీ వర్గాల వాగ్వాదం

మదనపల్లెలో జనమిచ్చిన అర్జీలను పారవేసి పోయిన అధికారులు



శ్రీకాళహస్తి పట్టణం 6వ వార్డులో జరిగిన సభలో టీడీపీ, వైసీపీ వర్గాల నడుమ వాగ్వాదం



కార్వేటినగరం మండలం కేఎంపురంలో చిన్నారికి అన్నప్రాసన చేస్తున్న జేసీ గిరీషా

చిత్తూరు జనవరి 3(ఆంధ్రజ్యోతి): 5వ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు జిల్లావ్యాప్తంగా 181 గ్రామ, వార్డుసభలు జరిగాయి.మంత్రి అమరనాథ రెడ్డి పలమనేరు నియోజకవర్గంలోనూ, జడ్పీ ఛైర్‌పర్సన్ గీర్వాణి పూతలపట్టు, జీడీనెల్లూరు నియోజకవర్గాల్లో, అనంతపురం జిల్లాకు చెందిన ఎమ్మెల్సీలు పోతుల సునీత పూతలపట్టు, తిప్పేస్వామి పుంగనూరు, జిల్లాకు చెందిన ఎమ్మెల్సీలు ముద్దుకృష్ణమనాయుడు నగరి, గౌనివారి శ్రీనివాసులు కుప్పం నియోజకవర్గాల్లో జరిగిన జన్మభూమి సభల్లో పాల్గొన్నారు. చిత్తూరులో ఎమ్మెల్యే సత్యప్రభ, మేయర్ హేమలత, మదనపల్లెలో ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, తంబళ్ళపల్లెలో ఎమ్మెల్యే జి.శంకర్, సత్యవేడులో ఎమ్మెల్యే తలారి ఆదిత్య, తిరుపతిలో ఎమ్మెల్యే సుగుణ, తుడా ఛైర్మన్ నరసింహయాదవ్ జన్మభూమి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రైతులకు పంట రుణ మాఫీ పత్రాలతో పాటు వివిధ పథకాల కింద లబ్దిదారులకు ఆస్తులు పంపిణీ చేశారు.విశేషాల విషయానికొస్తే... మరుగుదొడ్లు నిర్మించుకోకపోతే రేషన్, పెన్షన్లు నిలిపివేస్తామంటూ కార్వేటినగరం మండలం కేఎంపురం గ్రామసభలో జాయింట్ కలెక్టర్ గిరీషా ప్రజలను హెచ్చరించగా మరుగుదొడ్లు కట్టుకుని రెండేళ్ళవుతున్నా ఇంతవరకూ బిల్లులివ్వలేదంటూ ములకలచెరువు మండలం చౌడసముద్రం గ్రామసభలో బాధితులు అధికారులపై గొడవకు దిగారు.బుచ్చినాయుడు కండ్రిగ మండలం పల్లమాల గ్రామసభ నిర్వహణ విషయమై వైసీపీ, టీడీపీ వర్గాల నడుమ వాగ్వాదం ముదిరి ఘర్షణ వాతావరణం అలుముకుంది. అలాగే శ్రీకాళహస్తి 6వ వార్డు సభలో వైసీపీ నేత మిద్దెల హరి గతంలో ఇచ్చిన అర్జీలను పరిష్కరించకుండానే మళ్ళీ సభ ఎందుకు జరుపుతునారంటూ ఇన్‌ఛార్జి ఛైర్మన్ పార్థసారధితో వాగ్వాదానికి దిగారు. మదనపల్లె పట్టణం 8వ వార్డు సభలో పక్కా ఇళ్ళ కోసం ప్రజలిచ్చిన అర్జీలను తీసుకున్న అధికారులు తర్వాత వాటిని తమ వెంట తీసుకెళ్ళకుండా వేదిక కింద పారేసి వెళ్ళిపోయారు. దీంతో ఆవేదన చెందిన కౌన్సిలర్ జయమ్మ వాటిని తీసుకుని మున్సిపల్ కార్యాలయానికి వెళ్ళారు. ములకలచెరువు మండలం చౌడసముద్రం గ్రామసభలో జనం అధికారులపై గొడవకు దిగారు. రెండేళ్ళ కిందట నిర్మించుకున్న మరుగుదొడ్లకు ఇంకా బిల్లులివ్వకుండా తిప్పించుకుంటున్నారని ఆరోపించారు. పుంగనూరులో జరిగిన వార్డు సభలో దస్తావేజు లేఖరులు తమ సమస్యలు పరిష్కరించాలంటూ వినతి పత్రం అందజేశారు. చిత్తూరు నగరం 11వ డివిజన్ సభలో తమకు కనీస సమాచారం కూడా ఇవ్వలేదంటూ వైసీపీకి చెందిన స్థానిక కార్పొరేటర్ మార్తాల్, ఆమె కుటుంబ సభ్యులు కార్యక్రమానికి అడ్డుతగిలారు. శ్రీరంగరాజపురం మండలం పుల్లూరు సభలో గ్రామస్తులు ఎంపీడీవో ఉమావాణిపై చిందులు తొక్కారు. వృద్ధాప్య పెన్షన్లకు అర్హులైన పేదలు ఎంతోమంది గ్రామంలో వున్నారని, వారి జాబితాను ప్రభుత్వానికి పంపకపోవడం వల్ల వారికి అర్హత వున్నా పెన్షన్లు పొందలేకపోతున్నారని ఆరోపించారు. అర్హత కలిగిన వృద్ధులను వెంటబెట్టుకుని మరీ సభకొచ్చి గొడవకు దిగారు. ఎంపీడీవో రాజకీయ నేతలాగా వ్యవహరిస్తున్నారని జన్మభూమి కమిటీ సభ్యులు సైతం ధ్వజమెత్తారు.అదే మండలం పద్మాపురంలో మురికి కాలువలు లేవని గ్రామస్తులు ఫిర్యాదు చేయగా జడ్పీ నిధుల నుంచీ అప్పటికప్పుడే రూ. 5 లక్షలు మంజూరు చేస్తున్నట్టు ఛైర్‌పర్సన్ గీర్వాణి ప్రకటించారు.



పోలీసుస్టేషన్‌కు బీజేపీ శ్రేణుల తరలింపు

రసాభాసగా కల్లూరు గ్రామసభ

ఎంపీడీవో డౌన్‌డౌన్ అంటూ నినాదాలు

కల్లూరు, జనవరి 3: పులిచెర్ల మండలం కల్లూరు గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో బుధవారం జరిగిన జన్మభూమి -మాఊరు గ్రామసభ రసాభాసగా సాగింది. సర్పంచు షబానా అధ్యక్షతన జరిగిన ఈ గ్రామసభలో తొలుత ఏవో హరిప్రసాద్ ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. అనంతరం అధికారులు మాట్లాడుతుండగా వైసీసీ నాయకులు షౌకత్‌అలీ తన అనుచరులతో సభావేదిక వద్దకు వచ్చి కల్లూరులో జరిగిన మరుగుదొడ్ల అవకతవకలపై చెప్పాలని కోరడం, ఇంతలో బీజేపీ నాయకులు మాదాసు బాలసుబ్రహ్మణ్యం ఎంపీడీవో డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేస్తూ మరుగుదొడ్ల నిధులను స్వాహా చేశారని గట్టిగా నినాదాలు చేయడంతో సభలో గందరగోళం చోటు చేసుకున్నది. ఎస్ఐ విశ్వనాథనాయుడు నాయకులకు సర్ది చెప్పినా వినకపోవడంతో ప్రత్యేక పోలీసు దళాలను రప్పించి వారిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌కు కృషి చేద్దాం

జవ్వునిపల్లె గ్రామసభలో మంత్రి అమరనాథరెడ్డి



జవ్వునిపల్లె సభలో ప్రసంగిస్తున్న మంత్రి అమరనాథరెడ్డి

వి.కోట, జనవరి 3 : ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మంత్రి అమరనాథరెడ్డి అన్నారు. బుధవారం వి.కోట మండలం జవ్వునిపల్లిలో, తోటకనుమ పంచాయతీల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. జవ్వునిపల్లి గ్రామసభకు ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వంతో కలసి అందరూ భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ముందుగా కృష్ణాపురం విద్యార్థులు మాతృభాషపై మక్కువతో మెలగాలన్న సందేశంతో చేసిన నృత్యప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. అనంతరం ఆరోగ్యం, ఆనందం అనే అంశంపై జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారిణి విజయగౌరి ప్రసంగించారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కోసం ముఖ్యమంత్రి అమలు చేస్తున్న అనేక పథకాలను సభలో వివరించారు. తల్లీ,బిడ్డా ఎక్స్‌ప్రెస్, ఆసుపత్రుల్లో ఉచిత రక్త పరీక్షలు, ఎన్టీఆర్ వైద్యసేవ, ఎన్టీఆర్ బేబీ కిట్స్, మహిళా మస్టర్ హెల్త్ చెక్‌అప్, ఉచిత డయాలసిస్, ప్రధానమంత్రి మాతృత్వ వందనాయోజన లాంటి అనేక కొత్త పథకాలకు రూపకల్పన చేశారన్నారు. అనంతరం కలెక్టర్ ప్రద్యుమ్న మాట్లాడుతూ పేద కుటుంబాలకు నెలకు రూ. 10 వేల ఆదాయం వచ్చేలా ప్రణాళిక రూపొందించి ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. మంత్రి అమరనాథరెడ్డి మాట్లాడుతూ జవ్వునిపల్లెలో రూ. 38 లక్షల ఇన్‌పుట్ సబ్సిడీ పంపిణీ చేశామన్నారు. వ్యవసాయానికి 7గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. వందశాతం మరుగుదొడ్లను నిర్మించి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ ఉగాదికి బీసీలకు పెళ్ళి ఖర్చులకు రూ. 30 వేలు, ఎస్సీ, ఎస్టీలకు రూ. 40వేలు వంతున అందించే కార్యక్రమం అమలు చేయనున్నామన్నారు. నిరుద్యోగ భృతి ఇచ్చేందుకు త్వరలోనే రూపకల్పన చేస్తామన్నారు. అనంతరం కార్డుదారులకు చంద్రన్న కానులను, రైతులకు రైతు రథాలను, మహిళా సంఘాలకు చెక్కులను పంపిణీ చేశారు. మంతిక్రి అర్జీలు ఇచ్చేందుకు ప్రజలు ఎగబడ్డారు. కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ వెట్రిసెల్వి, జేసీ-2 చంద్రమౌళి, ప్రత్యేకాధికారి సుభానీ, డీఎస్పీ చేడీశ్వరి, ఎంపీపీ సులోచన, జడ్పీటీసీ నాగవేణి, ఏఎంసీ మాజీ ఛైర్మెన్ రామచంద్రనాయుడు, సర్పంచ్ చంద్రమ్మ, రామకృష్ణప్ప, రాంబాబు, సుకన్య, ఎంపీటీసీలు మునిరత్నం, కృష్ణప్ప, రామూర్తిఆచ్చారి, టీడీపీ నాయకలు రంగనాథ్, విశ్వనాథ్, సోము, చంద్రారెడ్డి, ధీరజ్, సుబ్బన్న, రత్నప్ప, చౌడప్ప, గుణ, కిషోర్ ఎంపీడీవో బాలాజీ, తహసీల్దార్ సుబ్రమణ్యం, ఎంఈవో చంద్రశేఖర్, వైద్యాధికారి మురళీకృష్ణా, ఎస్ఐ రవిప్రకాష్‌రెడ్డి, ఏఈ రాము, రవి, రెడ్డెప్ప ఇతర అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

రూ.6.53 కోట్లతో భూగర్భ డ్రైనేజీ పనులు



» కుప్పం, పలమనేరుల్లో ప్రయోగాత్మకంగా పనులు

చిత్తూరు(వ్యవసాయం), జనవరి 3: జిల్లాలో రూ.6.53 కోట్లతో భూగర్భ డ్రైనేజీ పనులు చేపట్టేందుకు ప్రభుత్వం సంకల్పించింది. ప్రయోగాత్మకంగా చేపట్టే పనులు సత్ఫలితాలిస్తే జిల్లావ్యాప్తంగా ఆపై రాష్ట్రవ్యాప్తంగా చేపట్టాలని యోచిస్తోంది. దీనికి సంబంధించి గతనెల జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో ఒక పంచాయతీని ఎంపిక చేసి పనులను మంజూరు చేసింది. అయితే ఈ నిర్ణయాన్ని మార్చుకుని తాలుత కుప్పం, పలమనేరు నియోజకవర్గాల్లోని ఒక్కో పంచాయతీలో భూగర్భ డ్రైనేజీ పనులు చేపట్టాలని నిర్ణయించింది. ఆ మేరకు కుప్పం నియోజకవర్గంలో రామకుప్పం, పలమనేరు నియోజకవర్గంలో వి.కోట గ్రామ పంచాయతీలను ఎంపిక చేసింది. రామకుప్పంలో రూ.2.78 కోట్లతో 12 కిలోమీటర్లు, వి.కోటలో రూ.3.25 కోట్లతో 15 కిలోమీటర్ల పనులను సుప్రీం పైప్స్ కంపెనీ చేపట్టనుంది. దీనికి సంబంధించి ఈఎన్‌సీ(ఇంజినీరింగ్ ఇన్ చీఫ్) కార్యాలయం ఉత్తర్వులు కూడా జారీ చేసింది. వారం పదిరోజుల్లో పనులు ప్రారంభంకానున్నట్లు పంచాయతీరాజ్ ఇన్‌చార్జి ఎస్‌ఈ అమరనాథరెడ్డి పేర్కొన్నారు.

నీటిగుంటలో పడి విద్యార్థి మృతి



పవన్ కుమార్ (పాత చిత్రం)

తొట్టంబేడు, జనవరి 3: తొట్టంబేడు మండలంలోని కాసరం ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న పవన్ కుమార్ (15) నీటిగుంటలో పడి మృతిచెందిన ఘటన బుధవారం వెలుగు చూసింది. కుటుంబ సభ్యుల కథనం మేరకు... కాసరం దళితవాడకు చెందిన గున్నయ్య, విజయమ్మ దంపతుల రెండవ కుమారుడు పవన్ సోమవారం ఉదయం బహిర్భూమి కోసం ఇంటి నుంచి వెళ్ళి, తిరిగి రాలేదు. దీంతో అతడి కోసం కుటుంబ సభ్యులు రెండు రోజులుగా వెతికారు. బుధవారం ఉదయం దళితవాడ సమీపంలోని గుడిగుంటలో ఉన్న బాలుడి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి కుటుంబ సభ్యులకు తెలిపారు. ప్రమాదవశాత్తు గుంటలో పడి బాలుడు మృతి చెందినట్లు వారు తెలిపారు. తొట్టంబేడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మేయర్ దంపతుల హత్యకేసు 18కి వాయిదా

చిత్తూరు లీగల్, జనవరి 3: మేయర్ కఠారి అనురాధ దంపతుల హత్యకేసును 9వకోర్టు జడ్జి కపర్ది ఈనెల 18కి వాయిదా వేశారు. చిత్తూరు మేయర్ కఠారి అనురాధ, మోహన్ దంపతులు రెండేళ్ల కిందట కార్పొరేషన్ కార్యాలయంలో హత్యకు గురయ్యారు. ఈ ఘటనలో వన్‌టౌన్ పోలీసులు చింటూతో పాటు మరో 22 మందిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. వీరిలో 18 మందికి హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేయగా, మిగిలిన నిందితులు రిమాండ్‌లో ఉన్నారు. ఈ కేసు బుధవారం 9వ కోర్టుకు విచారణకు రాగా, జడ్జి కపర్ది ఈనెల 18కి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. కాగా, వైఎస్ఆర్ కడప జిల్లా సబ్‌జైలులో వున్న చింటూను పోలీసులు బందోబస్తు నడుమ కోర్టులో హాజరు పరిచారు. ఈ కేసులో పోలీసులు ఎ11 శశిధర్, ఎ12 ఎం.ఎస్.యోగానంద్, ఎ13 ఆర్వీటీబాబు, ఎ16 నాగరాజు, ఎ18 కమలాకర్, ఎ19 రంజిత్‌లను నిందితులని ఆరోపిస్తూ పోలీసులు చార్జిషీట్ దాఖలు చేశారు.

అయితే తమకు ఎలాంటి సంబంధం లేదనీ, ఈ కేసు నుంచి తప్పించాలంటూ యోగానంద్ తదితరులు వేర్వేరు పిటిషన్లను దాఖలు చేశారు. వీటిపై వాదనలు వినేందుకు జడ్జి కేసును ఈనెల 18కి వాయిదా వేశారు.

కొడుకును చంపిన తండ్రికి జీవిత ఖైదు

తిరుపతి (లీగల్), జనవరి 3: భార్యపై అనుమానం పెంచుకుని కొడుకును హత్య చేసిన తండ్రికి జీవిత ఖైదు విధిస్తూ పదో జిల్లా కోర్టు న్యాయమూర్తి పురుషోత్తం కుమార్ బుధవారం తీర్పు చెప్పారు. నగరి మండలం మేల్పట్టు దళితవాడకు చెందిన జి.బాబు, రూతమ్మకు 2011లో వివాహం జరిగింది. బాబుకు పెళ్లి సమయంలో అత్తింటి వారు రూ.30వేలతోపాటు 12 సవర్ల బంగారం ఇచ్చారు. అయినా అదనపు కట్నం కోసం భార్యను వేధించేవాడు. ఈ నేపథ్యంలో ఐదు నెలల గర్భవతిగా ఉన్న రూతమ్మను ఆమె తల్లిదండ్రులు పుట్టింటికి తీసుకెళ్లారు. 2013 జనవరిలో రూతమ్మ మగబిడ్డకు జన్మనిచ్చింది. భార్య, కొడుకును చూడటానికి అత్తారింటికి వెళ్లి అక్కడే భోజనం చేసి పడుకున్నాడు. అర్ధరాత్రి రూతమ్మ నిద్రపోయాక కొడుకును తీసుకొచ్చి చంపేసి.. మృతదేహాన్ని 2013 జూన్ తొమ్మిదో తేదీన అరణియార్ ప్రాజెక్టు సమీపంలోని పొదల్లో వేసి వెళ్లిపోయాడు. రూతమ్మ కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో నగరి పోలీసులు కేసు నమోదు చేయడంతో నేరారోపణ రుజువైంది. దీంతో న్యాయమూర్తి నిందితుడికి జీవిత ఖైదుతోపాటు రూ.వెయ్యి జరిమానా విధించారు.

ఎమ్మెల్యే చెవిరెడ్డికి

నాన్‌బెయిలబుల్ వారెంట్

తిరుపతి (లీగల్), జనవరి 3: ఓ కేసులో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డికి మూడో అదనపు మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి సాయికుమారి బుధవారం నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేశారు. ముత్యాలరెడ్డిపల్లె పోలీసులు చెవిరెడ్డిపై కేసు నమోదు చేయడంతో మూడో మున్సిఫ్ కోర్టుకు ఆయన హాజరు కావాల్సి ఉంది. పలు వాయిదాలకు చెవిరెడ్డి హాజరు కాకపోవడంతో న్యాయమూర్తి నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేశారు.

ప్రమాదపు అంచులో..

3నెలలుగా రోడ్డుపైనే మతిస్థిమితం లేని మహిళ తిష్ట



రింగురోడ్డులో పడుకుని ఉన్న మహిళ

తిరుమల, డిసెంబరు 30: తిరుమలలోని రింగ్‌రోడ్డులో మతిస్థిమితంలేని ఓ మహిళ ప్రమాదపు అంచుల్లో ఉంది. అతివేగంగా వాహనాలు దూసుకొస్తున్నా పట్టించుకోకుండా ఓ మలుపు వద్ద రోడ్డుపై తిష్ట వేసింది. పక్కకు పొమ్మని ఎవరైనా చెబితే.. వారిపై దాడికి దిగుతోంది. మూడు నెలలుగా ఒకే ప్రదేశంలో కూర్చొని వాహనదారులను బెంబేలెత్తిస్తోంది. గతంలో మతిస్థిమితం లేని ఇద్దరు వ్యక్తులు వాహనాల కిందపడి మృతిచెందిన విషయం తెలిసిందే. 2014 సెప్టెంబరు 19వ తేదీన నందకం విశ్రాంతి భవనం వద్ద మతిస్థిమితం లేని ఓ వ్యక్తి ఉచిత బస్సు వస్తుండగా.. పరుగు పెట్టి దాని కింద పడ్డాడు. బస్సు వెనుక చక్రాలు అతడి తలపై ఎక్కడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. రెండేళ్ల కిందట తిరుమలలోని పీఏసీ-2 వద్ద కూడా మరో మతిస్థిమితం లేని వ్యక్తి ఆర్టీసీ బస్సు కింద పడ్డాడు. అతను కూడా సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. ఇలాంటి ఘటనలను దృష్టిలో పెట్టుకుని అధికారులు ఈ మహిళ విషయంలో ఆ పరిస్థితి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో

ఎల్‌ఈడీ టీవీల ఏర్పాటు

గ్రానైట్ అసోసియేషన్ రూ.20 లక్షల విరాళం



కలెక్టర్‌కు చెక్కును అందజేస్తున్న నాని తదితరులు

చిత్తూరు కలెక్టరేట్, డిసెంబరు 3: అంగన్‌వాడీల్లో వెలుగులు నింపే లక్ష్యంగా కలెక్టర్ ప్రద్యుమ్న అడుగులు వేస్తున్న విషయం విదితమే. ఇందులో భాగంగా పలువురు దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఎల్‌ఈడీ టీవీలను విరాళంగా ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా గ్రానైట్ క్వారీలు, ఫ్యాక్టరీ యజమానుల సంఘం అధ్యక్షుడు నాని ఆధ్వర్యంలో సంఘ నాయకులు జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలకు 150 ఎల్‌ఈడీ టీవీలను విరాళంగా ఇవ్వాలని సంకల్పించారు. దీనికి సంబంధించి బుధవారం రాత్రి నాని తదితరులు కలెక్టరేట్‌లో కలెక్టర్ ప్రద్యుమ్నను కలసి రూ.20 లక్షల చెక్కును అందజేశారు. నిరుపేదలు ఆశ్రయించే గ్రామీణ అంగన్‌వాడీల విద్యాభివృద్ధికి సాయం చేసి, నలుగురికి ఆదర్శంగా నిలిచారంటూ నాని, సంఘ సభ్యులను కలెక్టర్ అభినందించారు.

చిత్తూరు

ఐరాల - పూతలపట్టు - పాకాల - యాదమరి - గుడిపాల - తవణంపల్లె - గంగాధరనెల్లూరు - పాలసముద్రం - పెనుమూరు


ఎస్ఐని సన్మానిస్తున్న డీఎస్పీ తదితరులు

బదిలీ అయిన ఎస్ఐకి సన్మానం

యాదమరి, జనవరి 3: మండలకేంద్రంలో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన ఎస్ఐ రఘుపతిని బుధవారం స్థానికులు సన్మానించారు. చిత్తూరు ఎస్బీకి బదిలీ అయిన ఆయన్ను డీఎస్పీ సుబ్బారావు, సీఐ ఆదినారాయణ తదితరులు సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ఐలు మనోహర్, శివశంకర్, ఏఎస్ఐలు సుబ్రహ్మణ్యం, లక్ష్మీపతి, నాయకులు అమరనాథ, భజలింగం తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా జన్మభూమి సభలు



కృష్ణాపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పోతుల సునీత - ఎట్టేరి గ్రామసభలో రేషన్‌కార్డుల పంపిణీ

ఐరాల, జనవరి 3: సమస్యలను పరిష్కరించడానికే జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జడ్పీటీసీ లత, నియోజకవర్గ ప్రత్యేక అధికారి సోమశేఖరం అన్నారు. బుధవారం చిగరపల్లె, బొమ్మసముద్రంలో జన్మభూమి సభలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ శాంతమ్మ, వైస్ ఎంపీపీ ధనంజయ నాయుడు, సర్పంచ్ పాండుఆచారి, మండల టీడీపీ అధ్యక్షుడు గిరిధర్‌బాబు, జిల్లా పార్టీ కార్యనిర్వాక కార్యదర్శి వీడీబీ హరిబాబు, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు రామచంద్ర నాయుడు, నాయకులు మణినాయుడు, తహసీల్దార్ ప్రసాద్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

పాలసముద్రం: ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రత్యేక అధికారి చంద్రశేఖర్ పేర్కొన్నారు. మండలంలోని ఎస్ఆర్ఆర్‌కండ్రిగలో జరిగిన సభలో ఎంపీపీ మీన, జడ్పీటీసీ చిట్టిబాబు, ఎంపీడీవో రుక్మిణమ్మ, తహసీల్దార్ మోహనవళ్ళి, సర్పంచ్ గంగయ్య నాయుడు, ఎంపీటీసీలు, షణ్ముగం, బాబు నాయుడు, వినాయకబాబు, ఏవో సునీల్‌రెడ్డి పాల్గొన్నారు.

గుడిపాల: ప్రజా సమస్యల పరిష్కారమే జన్మభూమి ధ్యేయమని ఎమ్మెల్యే సత్యప్రభ అన్నారు. మండలంలోని పాపసముద్రం, గుడిపాల, రామభద్రాపురం పంచాయతీల్లో జరిగిన సభలో రాష్ట్ర మహిళా ఆర్థిక సంక్షేమశాఖ డైరెక్టర్ వైవీరాజేశ్వరి, సింగిల్ విండో చైర్మన్ చంద్రశేఖర్ నాయుడు, నాయకులు కమలేష్‌బాబు, సాంబశివ నాయుడు, అనిల్, రాజా, మురళి, రవినాయుడు, స్పెషలాఫీసర్ సాయినాథ్, ఎంపీడీవో మల్లికార్జున, తహసీల్దార్ బెన్నిరాజ్, వైద్యాధికారి లావణ్య, ఎంఈవో రామ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

యాదమరి: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జడ్పీ చైర్‌పర్సన్ గీర్వాణి అన్నారు. మండలంలోని మాధవరం, జంగాలపల్లె, దాసరాపల్లె పంచాయతీల్లో జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని కోరారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ లలితకుమారి మాట్లాడుతూ అందరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు దొరబాబు, పోతుల సునీత, జడ్పీ సీఈవో తుకారాం, మార్కెట్ కమిటీ చైర్మన్ జయచంద్ర, నాయకులు చంద్రప్రకాష్, తహసీల్దార్ రెడ్డెప్ప, ఎంపీడీవో పారిజాతం పాల్గొన్నారు.

గంగాధరనెల్లూరు: బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి టీడీఈపీ కృషి చేస్తున్నట్లు జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు మనోహర్ నాయుడు, వేపంజేరి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు శ్రీధర్‌యాదవ్ అన్నారు. నెల్లేపల్లె, ఎట్టేరిలో జరిగిన సభలు సర్పంచ్‌లు పూర్ణచంద్రారెడ్డి, మణెమ్మ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీకాంత్, టీడీపీ నాయకులు ప్రకాష్ నాయుడు, కోదండరెడ్డి, ఆంజనేయులుశెట్టి, సునీల్, కరుణాకర్, దాము, పట్టాభి తదితరులు పాల్గొన్నారు.

పూతలపట్టు: నెలలు గడుస్తున్నా మరుగుదొడ్ల బిల్లులు ఇవ్వడం లేదని తలపులపల్లె సభలో పలువురు అధికారులను నిలదీశారు. మండలంలోని పేటమిట్ట, తలపులపల్లె, గాండ్లపల్లె పంచాయతీల్లో జన్మభూమి కార్యక్రమం జరిగింది.


మాధవరంలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న గీర్వాణి


కావలివారిపల్లెలో చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీ


గుడ్యాణంపల్లెలో మాట్లాడుతున్న పీడీ రవిప్రకాష్‌రెడ్డి

సంక్షిప్తంగా

కొండేపల్లెలో గ్రామసభ రద్దు


ఎట్టేరిలో జనం కోసం ఎదురుచూపులు

గంగాధరనెల్లూరు, జనవరి 3: రోడ్డు ప్రమాదంలో టీడీపీ నేత సోదరుడు గాయపడగా, స్థానిక నేతల వినతితో బుధవారం కొండేపల్లెలో జరగాల్సిన జన్మభూమి సభ రద్దయింది. మండలంలోని కొండేపల్లె పంచాయతీ ఉప సర్పంచ్, మండల టీడీపీ బీసీ సెల్ మాజీ అధ్యక్షుడు మునిరాజుల యాదవ్ సోదరుడు నరసింహులు మందడి. కాగా, మంగళవారం ఆయన ద్విచక్రవాహనంపై వెళ్తుండగా ఓ వాహనం ఢీకొట్టడంతో గాయపడ్డారు. దీంతో మునిరాజులు హాజరుకాలేక పోవడంతో టీడీపీ నేతలు బుధవారం జరగాల్సిన కొండేపల్లె గ్రామసభను రద్దు చేయాలని కోరారు. దీంతో అధికారులు సభను రద్దు చేసి, 11వతేదిలోపు ఏదో ఒకరోజు నిర్వహిస్తామని చెప్పారు.

ప్రజల కోసం ఎదురుచూపులు..

మండలంలోని రెండు ప్రాంతాల్లో జరగాల్సిన గ్రామసభలు ప్రజలు రాక రద్దయ్యాయి. నిర్దేశిత షెడ్యూల్ మేరకు ఉదయం 10 గంటలకు నెల్లేపల్లె, 11 గంటలకు ఎట్టేరి పంచాయతీల్లో గ్రామసభలు జరగాల్సి ఉంది. అయితే అనుకోకుండా సమయం మార్పు చేయడంపై అధికారులు దండోరా వేయించారు. విషయం తెలియక మధ్యాహ్నమైనా జనం రాకపోవడంతో అధికారులు, టీడీపీ నేతలు ఎదురుచూపులు చూడాల్సి వచ్చింది.

ప్రజా సంకల్పయాత్రను విజయవంతం చేయండి


మాట్లాడుతున్న సునీల్ కుమార్

తవణంపల్లె, జనవరి 3: జగన్ ప్రజా సంకల్పయాత్రను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సునీల్‌కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక మండల పార్టీ కార్యాలయంలో ఆయన వైసీపీ కార్యకర్తలతో మాట్లాడుతూ ఈ నెల 8, 9 తేదీల్లో పూతలపట్టు నియోజకవర్గ పరిధిలో జగన్ పర్యటన ఉంటుందన్నారు. 8న పూతలపట్టులో జరిగే జగన్ బహిరంగను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు పట్నం ప్రతాప్‌రెడ్డి, గాంధీబాబు, ఉమామహేశ్వరరెడ్డి, రవిరెడ్డి, రమణారెడ్డి, దేవరాజులు, చిట్టిబాబు పాల్గొన్నారు.

పది మంది పేకాటరాయుళ్ల అరెస్టు

గంగాధరనెల్లూరు, జనవరి 3: మండలంలోని పేయన్‌చెరువు ప్రాంతంలో పోలీసులు దాడులు జరిపి పది మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేశారు. ఎస్ఐ రాజశేఖర్ వివరాల మేరకు.. మండలంలోని బంగారెడ్డిపల్లె సమీపంలోని పేయన్‌చెరువు వద్ద పలువురు పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఎస్ఐ రాజశేఖర్ సిబ్బందితో కలసి పేకాట స్థావరంపై దాడి చేశారు. పది మందిని అరెస్టు చేయగా, నలుగురు పరారయ్యాయరు. దాడుల్లో రూ.17,150 నగదును స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారిలో తిరుపతి కట్టకిందపల్లెకు చెందిన గిరిబాబు, అరుళ్‌కుమార్, యోవాన్, వెంకటేష్, చిత్తూరు నగరం సంతపేటకు చెందిన వాసురెడ్డి, వాసు, చిత్తూరు రూరల్ మండలం కన్నికాపురానికి రుక్మాంగద నాయుడు, కార్వేటినగరం మండలం కొల్లాంగుంటకు చెందిన గోవిందరాజులు, పరమసాత్తుకు చెందిన బాబు ఉన్నారు. మహిమదాస్, డేవిడ్, దినకర్, రాజ పరారైనట్లు ఎస్ఐ తెలిపారు.

నేడు వైసీపీ సమావేశం

పూతలపట్టు, జనవరి 3: మండలంలోని సంజీవరాయనిపల్లె రంగారెడ్డి కల్యాణ మండపంలో గురువారం వైసీపీ సమావేశం జరుగుతుందని ఆ పార్టీ మండల కన్వీనర్ జయచంద్రారెడ్డి, నాయకులు వావిల్‌తోట శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలన్నారు.

పూతలపట్టు తహసీల్దార్‌గా కులశేఖర్



పూతలపట్టు, జనవరి 3: పూతలపట్టు తహసీల్దార్‌గా కులశేఖర్ బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేస్తున్న సుధాకరయ్య ఏసీబీకి చిక్కిన విషయం విదితమే. దీంతో ఆయన్ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. అప్పటి నుంచి మండల రెవిన్యూ అధికారి పోస్టు ఖాళీగా ఉంది. ఆయన స్థానంలో వడమాలపేట తహసీల్దార్ కులశేఖర్‌ను ఇక్కడ బదిలీపై నియమించారు.

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి


మొగరాలలో సావిత్రిబాయికి నివాళులు

దామలచెరువు, జనవరి 3: పాకాల మండలం మొగరాల ఉన్నత పాఠశాలలో బుధవారం సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం గోపి మాట్లాడుతూ బాలికల విద్య కోసం పాఠశాలలు స్థాపించిన విద్యాప్రధాత సావిత్రి అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గుండ్లపల్లె ఆంజినేయులు, రామకృష్ణయ్య, బాబు, రేవతి, హేమశ్రీ, గిరిజమ్మ, బాలరాజు, గణపతి, బాలాజీ, గోవిందరాజులు, కుమార్, శేఖర్ పాల్గొన్నారు.

యాదమరి: మండలకేంద్రంలో మహిళా ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రముఖులు పద్మారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయలు సావిత్రీబాయిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో రెడ్డెప్పపిళ్లై, కనకాచారి, మదన్‌మోహన్ శివప్రసాద్, రుషేంద్రబాబు, అమరనాథరెడ్డి పాల్గొన్నారు.

పూతలపట్టు: భారతదేశలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిరాలు సావిత్రిబాయి పూలే అని దళిత సంఘ నాయకులు పాండురంగయ్య, లోకనాథం, సుబ్బరాజు కొనియాడారు. మండలకేంద్రంలో జరిగిన సావిత్రీబాయి పూలే జయంతి కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్బయ్య, ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాదయాత్రను విజయవంతం చేయండి

ఐరాల, జనవరి3: పూతలపట్టు నియోజకవర్గంలో వైసీపీ అధినేత జగన్ ఈనెల 7, 8న పాదయాత్ర చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే సునీల్ కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక వైఎస్‌గేటులో జరిగిన వైసీపీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జగన్ పాదయాత్రను నాయకులు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో చంద్రశేఖర్‌రెడ్డి, విజయానందరెడ్డి, గుర్రప్ప పాల్గొన్నారు.

జోనల్స్ విజేతలకు అభినందన


హెచ్‌ఎంతో ప్రతిభ చూపిన కె.గొల్లపల్లె విద్యార్థులు

యాదమరి: ఇటీవల జరిగిన పూతలపట్టు జోనల్స్‌లో కె.గొల్లపల్లె విద్యార్థులు ప్రతిభ చాటారు. సాఫ్ట్‌బాల్‌లో కె.దివ్య, ప్రీతి, వాణి, భూమిక, బేబి, లక్ష్మి, చంద్రిక, నందిని, వైష్ణవి, లిఖిత, గాయత్రి ప్రతిభ చూపి రన్నర్స్‌గా నిలిచారు. హైజంప్‌లో హరిదీప్ ద్వితీయస్థానం, డిస్కస్‌త్రోలో తాండవకుమార్ ప్రత్యేక ప్రశంసాపత్రాన్ని పొందారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను బుధవారం పాఠశాల హెచ్‌ఎం రమేష్ తదితరులు అభినందించారు. విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని కోరారు.

అలరించిన హరికథా కాలక్షేపం

చిత్తూరు లీగల్, జనవరి 3: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా నగరంలోని నాగయ్య కళాక్షేత్రంలో బుధవారం సాయంత్రం జరిగిన హరికథా కాలక్షేపం అలరించింది. జన్మభూమి కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో జరపాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇందులో భాగంగాపే సాంప్రదాయ కళల్లో ఒకటైన హరికథ ప్రదర్శనను అధికారులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం 11వతేదీ వరకు ప్రతి రోజూ సాయంత్రం నిర్వహించనున్నారు.


హరికథ చెబుతున్న భాగవతారిణి

సంక్షిప్తంగా

ఘనంగా మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం


మహిళలకు క్రీడా పోటీలు

చిత్తూరు కల్చరల్, జనవరి 3: నగర సంతపేటలోని బృందావన్ పాఠశాలలో బుధవారం జాతీయ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శైలజా కుమారి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు గుర్తుచేశారు. మహిళల చదువు దేశానికి వెలుగని చాటిన మహనీయురాలు సావిత్రి అన్నారు. అనంతరం టీచర్లకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను ప్రదానం చేసారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ

డీఎఫ్ఓ శ్రీనివాస్



చిత్తూరు సెంట్రల్, జనవరి 3: భావితరాలకు బంగారు భవిష్యత్‌ను అందజేసే లక్ష్యంగా ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని సామాజిక అటవీ వనవిభాగం డీఎఫ్ఓ శ్రీనివాస్ వెల్లడించారు. బుధవారం నగర కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఆయన మాట్లాడుతూ గ్రీన్ చిత్తూరులో భాగంగా పర్యావరణాన్ని పరిక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని గుర్తుచేశారు. ఇప్పటికే పలు పథకాల కింద మొక్కలు నాటుతున్నామన్నారు. ప్రతిఒక్కరూ మొక్క నాటాలనే నూతన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. జన్మనక్షత్రం, రాశి ఆధారంగా మొక్కలు నాటి, వాటి సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలంటూ ప్రచా చేస్తున్నామని చెప్పారు. ఇందుకు అవసరమైన మొక్కలను అటవీశాఖ నర్సరీల నుంచి ఉచితంగా పొందవచ్చని తెలిపారు. 12 రాసులు, 27 నక్షత్రాలు ఉన్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఏదో ఒక రాసిలో, నక్షత్రంలో జన్మించి ఉంటారని తెలిపారు. వారి రాసికి, నక్షత్రానికి తగిన మొక్కలను ఇంటి పెరట్లోనో, కాలనీలో, ప్రాంతాల్లో, ఆలయాల్లో నాటి వాటిని సంరక్షించాలని కోరారు.

7న సంగీత పోటీలు

చిత్తూరు కల్చరల్, జవవరి 3: నగర పొన్నియమ్మ గుడివీధిలోని పొన్నియమ్మ ఆలయంలో ఈనెల 7వతేది శాస్త్రీయ నృత్య, సంగీత పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రజాహిత సేవాసంస్థ అధ్యక్షుడు రాజరత్నంరెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం 10.30 గంటలకు జరిగే పోటీల్లో పాల్గొనేవారు నెం.9908274927 ఫోన్ చేసి పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

ప్రజా సంక్షేమమే టీడీపీ ధ్యేయం

ఎమ్మెల్యే సత్యప్రభ

చిత్తూరు కల్చరల్/చిత్తూరు, జనవరి 3: ప్రజా సంక్షేమమే టీడీపీ ధ్యేయమని ఎమ్మెల్యే సత్యప్రభ, ఎంపీపీ సునీత అన్నారు. బుధవారం రూరల్ మండలంలోని ఆనంతాపురం, పచ్చనపల్లెలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే ధ్యేయంగా టీడీపీ కృషి చేస్తోందన్నారు. చంద్రబాబు పేదల పక్షపాతి అనీ, వారి సంక్షేమానికి పింఛన్లు ఐదురెట్లు పెంచారని చెప్పారు. ప్రతి ఇంటికీ మరుగుదొడ్లు ఉండాలనీ, రైతులు పంట సంజీవని కుంటలు తవ్వుకోవాలని కోరారు. ఆర్డీవో కోదండరామిరెడ్డి మాట్లాడుతూ జన్మభూమి సభలను ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం లబ్ధిదారులకు కొత్త రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుక, పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్, మండల ప్రత్యేకాధికారి జగదీశ్వర్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసన్, సర్పంచులు జనార్దన్, మోహన్ రాజ్, ఏవో శ్రీకాంత్ రెడ్డి, నాయకులు జయచంద్ర నాయుడు, శశికర్‌బాబు, కుమార్ పాల్గొన్నారు.

ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే ఆర్థికంగా ఎదిగే అవకాశం ఉందని ఎమ్మెల్యే సత్యప్రభ, మేయర్ కఠారి హేమలత అన్నారు. నగర పరిధిలోని కొంగారెడ్డిపల్లె, శ్రీనివాసనగర్, నాయిబ్రాహ్మణవీధి, 190-బండపల్లెలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలన తీసుకెళ్ళాలనే సీఎం చంద్రబాబు జన్మభూమి కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారన్నారు. ఇందులో ప్రజల సమస్యలను ఎక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు చేపట్టినట్లు గుర్తుచేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న వైద్యసేవల్ని వినియోగించుకొని అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేసి నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. చంద్రన్న బీమా ద్వారా అర్హులకు సాయం అందిస్తున్నట్లు చెప్పారు. కాగా, తమ డివిజనల్‌లో జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నా సమాచారం ఇవ్వలేదని కార్పొరేటర్ మార్తాల్, ఆమె భర్త శివకుమార్ నిలదీశారు. ప్రజలు ఓట్లేస్తేనే గెలిచామనీ, డివిజన్ సమస్యలు అధికారులు పరిష్కరించడం లేదన్నారు. దీంతో కమిషనర్‌కు ఫిర్యాదు చేయాలనీ, సభను అడ్డుకోవడం సరికాదని అధికారులు సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దొరబాబు, జిల్లా టీడీపీ అధ్యక్షుడు పులివర్తినాని, డిప్యూటీ మేయర్ సుబ్రహ్మణ్యం, కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం, కార్పొరేటర్లు అల్లిరాణి, అన్నపూర్ణ, వెంకటేష్, లలిత , లక్ష్మీశేషాద్రి నాయుడు, నాయకులు కఠారి ప్రవీణ్, టౌన్‌బ్యాంకు చైర్మన్ షణ్ముగం, మార్కెట్ కమిటీ చైర్మన్ మాపాక్షి మోహన్ పాల్గొన్నారు.


సభలో మాట్లాడుతున్న ఎంపీపీ సునీత


సంక్రాంతి చంద్రన్న కానుక ఇస్తున్న ఎమ్మెల్యే తదితరులు

డిప్యూటీ సీటీఎం బాధ్యతల స్వీకరణ


రామును సన్మానిస్తున్న ఎన్ఎంయూ నాయకులు

చిత్తూరు లీగల్, జనవరి 3: నగర ఆర్టీసీ డిప్యూటీ సీటీఎంగా రాము బుధవారం బాధ్యతలను స్వీకరించారు. గతంలో ఇక్కడ డీవైసీటీఎంగా పనిచేస్తున్న కృష్ణారావు బదిలీపై నెల్లూరు వెళ్లారు. దీంతో పలమనేరు డిపో డీఎంగా ఉన్న రాము పదోన్నతిపై స్థానిక డిపోకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎంయూ డివిజనల్ చైర్మన్ గణేష్, ప్రెసిడెంట్ ఉపేంద్ర, కార్యదర్శి నరసింహులు, నాయకులు భాస్కర్, పరంధామయ్య, అల్లయ్య, శ్రీకర్‌రెడ్డి తదితరులు డిప్యూటీ సీటీఎంకు శాలువాలు కప్పి సన్మానించారు.

కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరించాలి


డీఈకి వినతిపత్రం సమర్పిస్తున్న విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు

చిత్తూరు లీగల్, జనవరి 3: విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న కంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించాలని విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల ఐక్యవేదిక రాష్ట్ర కో-ఆర్డినేటర్, డివిజనల్ సెక్రటరీ హేమంత్ కుమార్ డిమాండ్ చేశారు. అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలంటూ బుధవారం కాంట్రాక్టు కార్మికులు డీఈ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు మరణిస్తే మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.20 లక్షల వంతున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. అనంతరం డిమాండ్లను పరిష్కరించాలంటూ డీఈ బాలకృష్ణారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సంఘ డివిజనల్ ప్రెసిడెంట్ మధుకుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్‌కుమార్, ట్రెజరర్ చిరంజీవి, జాయింట్ సెక్రటరీ సుబ్రహ్మణ్యంరెడ్డి, మధుసూదన్, నాయకులు బాలాజీ, కిరణ్‌కుమార్, భూపతి, పండు, జ్యోతికుమార్, బాషా, హేమాపతి, నారాయణస్వామి, కిరణ్‌కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై గుంతలు... వాహనాల గంతులు

చిత్తూరు సిటీ, జనవరి 2: నగర రైల్వే ఓవర్‌బ్రిడ్జి ప్రాంతంలోని రోడ్డు అధ్వానంగా మారింది. నిత్యం రద్దీగా ఉన్న మార్గం గుంతలమయంగా ఉండడంతో వాహనదారులు పాట్లు పడుతున్నారు. దీనికి తోడు తాగునీటి పైపులు లీకేజీల బారిన పడడం సమస్య తెస్తోంది. రైల్వే ఓవర్ బ్రిడ్జి, మిట్టూరు ప్రాంతంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు పోలీసులు వన్‌వేను ఏర్పాటు చేశారు. హైరోడ్డు నుంచి మిట్టూరు వెళ్ళే వాహనాలు బ్రిడ్జి కిందుగా వెళ్ళాల్సి ఉంది. ఈ ప్రాంతంలో బీఎస్ఎన్ఎల్ కార్యాలయం, విజయం, ఆర్‌కే విద్యాలయ జూనియర్ కళాశాల, సరస్వతి విద్యానికేతన్, పలు వ్యాపార సంస్థలు ఉన్నాయి. దీంతో రోజూ అధిక సంఖ్యలో వాహనాలు ప్రయాణిస్తుంటాయి. బీఎస్ఎన్ఎల్ ప్రిపెయిడ్ బిల్లులు చెల్లించేందుకు జనం వస్తుంటారు. ఇక ఉదయం, సాయంత్రం పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే స్కూల్ బస్సులతో ఈ దారి రద్దీగా వుంటుంది. అయితే మట్టిదిబ్బలు, గుంతలమయంగా ఉన్న రోడ్లలో వాహనదారులు ప్రయాణించ లేకపోతున్నారు. నీటి లీకేజీలు కూడా ఉండడంతో ఏం జరుగుతుందోనన్న భయంతో ప్రయాణిస్తున్నారు. ఇకనైనా నగరపాలక సంస్థ అధికారులు రోడ్డు మరమ్మతులు చేపట్టాల్సి ఉంది.


పైపుల లీకేజీలతో గుంతల్లో చేరిన నీరు

ప్రారంభానికి సిద్ధంగా డయాలసిస్ కేంద్రం

చిత్తూరు క్రైం, డిసెంబరు 31: నగర ప్రభుత్వాస్పత్రిని ఆశ్రయించే పేద రోగులకు ఇక మెరుగైన సేవలు అందనున్నాయి. ఆస్పత్రిని అపోలో యాజమాన్యం లీజుకు తీసుకున్న విషయం విదితమే. దీంతో ఇక్కడ ఆధునిక టెక్నాలజీతో కూడిన పరికరాల ఏర్పాటు జోరందుకుంది. ఇప్పటికే సీటీ స్కాన్, డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. వీటిని త్వరలో రోగులకు అందుబాటులోకి తేనున్నారు. ఇదివరకే ఆస్పత్రిలో ఉన్న స్కానర్ కంటే ఇది ఎంతో సమర్థవంతంగా పనిచేస్తుందని అధికారులు అంటున్నారు. అత్యవసర విభాగం పక్కన దీనిని ఏర్పాటు చేశారు. ఆస్పత్రిలోని వార్డుల సముదాయం పక్కనే డయాలసిస్ కేంద్రాన్ని సిద్ధం చేశారు. వీటిలో నాలుగు యంత్రాలను ఏర్పాటు చేయగా, ప్రస్తుతం రెండింటిని వెంటనే ప్రారంభించనున్నారు. జిల్లాలో నిర్వహిస్తున్న జన్మభూమి సభలకు సీఎం హాజరుకానున్నారు. ఇందులో భాగంగా చిత్తూరుకు కూడా రానున్నడంతో ఆయన చేతుల మీదుగా వీటిని ప్రారంభించడానికి అధికారులు చర్యలు చేపట్టారు.



ప్రారంభానికి సిద్ధంగా సీటీస్కాన్ సెంటర్

అర్జీలు అక్కడిదాకా చేరేనా?

» రశీదుకూ నోచుకోలేకపోతున్న అర్జీదారులు » ప్రసంగాలతోనే ముగిసిపోతున్న జన్మభూమి సభలు

కుప్పం, జనవరి 3: జన్మభూమి-మా ఊరు గ్రామ సభల్లో ప్రజలిస్తున్న అర్జీలకు దిక్కు లేకుండా పోతోంది. ఇక అర్జీలు ఫలానాచోట ఇవ్వండంటూ నాయకగణం సుదీర్ఘ ప్రసంగాలు ముగించుకుని అటు తిగ్గానే ఆదరాబాదరా అర్జీదారుల నుంచి అర్జీలు లాగేసుకుంటున్న సదరు వ్యక్తులు కొద్దిసేపటికే వెళ్లిపోతున్నారు. గతంలో లాగా కనీసం రశీదు కూడా ఇవ్వకపోవడంతో తమ అర్జీలు కడదాకా చేరతాయా లేదా తెలియక అర్జీదారులు ఆందోళన చెందుతున్నారు. ఇక ప్రభుత్వం చర్చ జరపమంటే సభల్లో పోటీపడి ప్రసంగాలు చేస్తున్న నాయకులు, అధికారులు జనాలను విసిగించేస్తున్నారు.

ఐదో విడత జన్మభూమి గ్రామ సభలు కుప్పం నియోజకవర్గంలో మొక్కుబడిగా ముగిసిపోతున్నాయి. దాదాపు గంటా, గంటన్నర ఆలస్యంగా నాయక, అధికార గణాలు సభలకు చేరుకుంటున్నాయి.జనాలను చూడగానే మైకును ముందుకు తీసేసుకుంటున్న ఒక్కో నాయకుడు కనీసం పది పదిహేను నిముషాలు తక్కువ కాకుండా ప్రసంగాలను దంచేస్తున్నారు. అధికారులు సైతం వారికి ఏమాత్రం తీసిపోవడంలేదు. అర్ధగంట అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష జరపాల్సి ఉంటుంది. అంటే, సభ జరుగుతున్న పంచాయతీలో ఇప్పటిదాకా అమలవుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను సంఖ్యలతో సహా వివరించి, అమలులో లోటుపాట్లేమైనా ఉన్నాయేమో స్థానికులనడిగి సభాముఖంగా తెలుసుకోవాల్సి ఉంటుంది. ఏవైనా లోటుపాట్లుంటే వారి సమక్షంలోనే దిద్దుబాటు చర్యలకు దిగాలి. అయితే ఇక్కడ సమీక్షకు చోటే లేకుండా పోతోంది.రొడ్డకొట్టుడు ప్రసంగాలతోనే అర్ధగంట సమయాన్నీ తినేస్తున్నారు. ఇదికాక ప్రభుత్వం నిర్దేశించిన అంశాలపై రోజుకో అంశంపైన మరో అర్ధగంట చర్చ నిర్వహించాలి. అందుకు ఆయా అంశాల పరిధిలోకి వచ్చే వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులు, నిపుణులతో ప్రజలకు అవగాహన కల్పించాలి.ఈ అర్ధగంట సమయాన్ని కూడా నాయకులే తమ ప్రసంగాలతో మింగేస్తున్నారు. ఉదాహరణకు ప్రభుత్వం ఇచ్చిన షెడ్యూలు ప్రకారం రెండోరోజైన బుధవారంనాటి జన్మభూమి గ్రామ సభల్లో 'ఆరోగ్యం-ఆనందం' అనే అంశంపై చర్చ నడవాలి. ఆరోగ్యంపై ప్రధానంగా వైద్యులతో, వైద్యరంగ నిపుణులతో చర్చ నడిపించాలి. ఆరోగ్యంగా ఉండడంవల్ల ఆనందం ఎలా వస్తుందో, మహిళల ఆత్మగౌరవ నినాదంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణం అందులో భాగం ఎలా అవుతుందో నేరుగా ప్రజలతో చర్చ జరపాలి. కుప్పం మండలంలో ఇటువంటి చర్చలు జరిపిన సూచనలేవీ కనిపించలేదు. వి.మిట్టపల్లెలో ఉదయం 9 గంటలకు సభ ప్రారంభం కావాల్సి ఉండగా, రెండు గంటలు ఆలస్యంగా 11 గంటలకు ప్రారంభమైంది. ఇకప్పటినుంచీ మధ్యాహ్నం 1.15 గంటదాకా నాయకుల ప్రసంగాలతోనే సరిపోయింది. వారు అందరూ మాటలాడడం అయిపోగానే కార్యక్రమానికి చాపచుట్టేసి తర్వాతి పంచాయతీ అయిన ఎన్.కొత్తపల్లెకి జన్మభూమి బృందం వెళ్లిపోయింది. ఇక అర్జీదారుల గోడు మరో విధంగా ఉంది. అధికార, అనధికార బృందం సభనుంచి తరలి వెళ్లిన తర్వాతే.. ప్రజలనుంచి అర్జీల స్వీకరణ ప్రారంభమవుతోంది. పంచాయతీ కార్యదర్శికో, మరొకరికో ఈ బాధ్యత అప్పగిస్తున్నారు. అర్జీదారులు అధికమైపోవడంతో ఆ ఒక్క ఉద్యోగి వారి తాకిడికి తట్టుకోలేక చేతులెత్తేస్తున్నారు. మీదపడి చుట్టుముట్టేస్తున్న జనాల నుంచి చేతికందిన అర్జీలను దాదాపు లాక్కున్నంత పనిచేసి పేర్చి పెట్టుకుంటున్నారు. అందులో ఎవరి అర్జీ ఆయనచేతికి వెళ్లిందో, మరెవరిది కిందికి జారిపోయిందో తెలియడంలేదు. అసలు ఫలానా సమస్యపై అర్జీలిచ్చినట్లు జనం వద్ద ఎటువంటి రుజువూ ఉండడంలేదు. గతంలో అర్జీ తీసుకున్నట్లు రశీదు ఇచ్చేవారు. ఇప్పుడదీ లేదు. దీంతో తమ అర్జీలు చేరాల్సిన చోటకు చేరి సమస్యలు తీరుతాయన్న నమ్మకం అర్జీదారులకు మిగలడంలేదు.

11న 'మా పంట - మా వంట'

మండల స్థాయిలో వంటకాల పోటీలు

చిత్తూరు కలెక్టరేట్, జనవరి 3: నిత్యం పండుగ వాతావరణంలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు రోజుకో అంశం పేరిట అధికారులను సభలను నిర్వహిస్తున్నారు. కాగా, జన్మభూమి కార్యక్రమం చివరిరోజైన 11వ తేదీ 'మా పంట - మా వంట' పేరిట మండలస్థాయి మహిళలకు వంటల పోటీలు నిర్వహిస్తారు. ఈ మేరకు ప్రభుత్వం బుధవారం ఆదేశాలనూ జారీ చేసింది. తృణధాన్యాలు తదితర వాటితో వంటకాలను తయారు చేయడంలో స్థానిక మహిళలు, మహిళా సంఘాల సభ్యుల ప్రతిభను వెలుగులోకి తెచ్చేలా పోటీలు నిర్వహించాలని పేర్కొంది. ఈ మేరకు అల్పాహారం, భోజనం (మాంసాహార, శాఖాహారం), స్వీట్స్ తయారీపై పోటీలు జరపాల్సి ఉంది. పర్యాటకశాఖ ఆధ్వర్యంలో మూడు కేటగిరీల్లో జరిగే పోటీల నిర్వహణ బాధ్యతలను ఎంపీడీవోలకు ప్రభుత్వం అప్పగించింది. పోటీలకు అవసరమయ్యే సామగ్రి, న్యాయనిర్ణేతలను వీరే ఎంపిక చేస్తారు. ఇందుకుగాను మండలానికి రూ.5 వేలు మంజూరు య్యాయి. ఐసీడీఎస్, డీఆర్డీఏ సహకారంతో జరిగే కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో జేసీ-2 చంద్రమౌళి పర్యవేక్షిస్తారు. మూడు కేటగిరీల్లో ప్రతిభ చూపిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేస్తారు. ప్రథమస్థానంలో నిలిచిన విజేతలు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంది.

తిరుపతిలో ముద్రగడ



తిరుపతి నగరం, జనవరి 3: కాపు ఉద్యమ నాయకుడు, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం బుధవారం రాత్రి తిరుపతి చేరుకున్నారు. వ్యక్తిగత పర్యటనపై వచ్చిన ఆయనకు మన స్వాగతం లభించింది. స్వాగతం పలికిన వారిలో తిరుపతి బలిజ సంఘం ఉపాధ్యక్షుడు, జిల్లా వైసీపీ యువజన విభాగ అధ్యక్షుడు బాలిశెట్టి కిశోర్, నగర కమిటీ అధ్యక్షుడు బండ్ల లక్ష్మీపతి, నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, ఆకుల రామకృష్ణ, ఆరేటి ప్రకాష్, రమణమ్మ తదితరులున్నారు. ఈ సందర్భంగా ముద్రగడకు జ్ఞాపిక అందజేశారు.

7న మండల కేంద్రాల్లో 5కే రన్

చిత్తూరు కలెక్టరేట్, జనవరి 3: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఈనెల 7న 'ఆరోగ్యం - ఆనందం' పేరిట జరిగే కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రాల్లో 5కే రన్ నిర్వహించాలని ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆరోజు ఉదయం 6.30 నుంచి 7.30 గంటల నడుమ పరుగు పోటీలు 25 ఏళ్లలోపు, 25 నుంచి 50 ఏళ్ల మధ్య వయసున్న, 50 ఏళ్ల పైబడిన వారికి నిర్వహిస్తారు. మహిళలు, పురుషులకు వేర్వేరుగా పోటీలు నిర్వహించనున్నారు. ఉదయం 6.30 నుంచి 9 గంటల మధ్య, సాయంత్రం 4.30 నుంచి 6 గంటల మధ్య పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల వద్ద వీటిని జరుపుతారు. ఎంపీడీవో, సర్పంచ్, పీఈటీలు కమిటీ సభ్యులుగా ఉంటారు. జన్మభూమి సభల చివరిరోజున విజేతలకు బహుమతులు అందజేస్తారు.

టీచర్లకు బోధనేతర పనులా?

» ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి

తిరుపతి(టీలకరోడ్), జనవరి 3: ఉపాధ్యాయులను బోధనేతర పనులకు ఉపయోగించవద్దని ప్రభుత్వానికి ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి సూచించారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమం మంచిదే అన్నారు. పరీక్షల దగ్గర పడుతున్న సమయంలో జన్మభూమికి నోడల్ అధికారులుగా, గ్రామ కో-ఆర్డినేటర్లుగా ఉపాధ్యాయులను నియమిస్తూ ఉత్తర్వులివ్వడం సహేతుకం కాదన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వ కార్యక్రమాలకు వేదికగా తీసుకోవడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాలకు ఉపయోగించడమనేది రాజ్యాంగానికి తూట్లు పొడవడమే అన్నారు. గతంలోనూ మరుగుదొడ్ల నిర్మాణానికి సంబంధించిన ప్రచారంలో విద్యార్థులను ఉపయోగించారన్నారు. ప్రభుత్వంలో అనేక విభాగాలు, శాఖలున్నా కేవలం ఉపాధ్యాయులపై భారాన్ని మోపడం దురదృష్టకరమైన చర్య అన్నారు. అదే సమయంలో కార్పొరేట్ విద్యాసంస్థలను ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయకపోవడం విచారకరమన్నారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఉత్తర్వులను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. లేదంటే ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకై ఉద్యమిస్తామని హెచ్చరించారు. కాగా, శుక్రవారం ఉదయం ఎనిమిది గంటలకు నరసింహతీర్థం రోడ్డులోని ఎల్‌బీసీ కార్యాలయం ఎదురుగా పెన్షనర్ల నూతన భవనాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో బాలాజీ, గురు రాజా రావు, చంద్రశేఖరరెడ్డి పాల్గొన్నారు.

పంచాయతీలు, వార్డులకు టెన్‌స్టార్ రేటింగ్

» ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

చిత్తూరు కలెక్టరేట్, జనవరి 3: జన్మభూమి కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం పెంచడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ మేరకు జిల్లాలోని గ్రామ పంచాయతీలు, వార్డుల్లో పది అంశాల అమలుకు సంబంధించి టెన్‌స్టార్ రేటింగ్ ఇచ్చేందుకు నిర్ణయించింది. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులనూ జారీ చేసింది. ఇందులో భాగంగా 1. ప్రతి ఇంటికీ వ్యక్తిగత మరుగుదొడ్లు 2. గృహ విద్యుత్తు కనెక్షన్లు 3. వంటగ్యాస్ కనెక్షన్ 4. ఇంటింటికీ మంచినీటి సరఫరా 5. వ్యర్థ పదార్థాల నిర్వహణ 6. రోడ్ కనెక్టివిటీ 7. ఫైబర్‌నెట్ కనెక్టివిటీ 8. ప్రతి కుటుంబానికీ రూ.10 వేల నికర ఆదాయ కల్పన 9. పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పన, వందశాతం డ్రాపౌట్లు 10. తల్లీబిడ్డలకు పోషకాహారం, ప్రభుత్వాస్పత్రుల్లో కాన్పులు అంశాలున్నాయి. ఈ పది అంశాల్లో మెరుగైన ప్రగతి సాధించిన గ్రామ పంచాయతీలు, వార్డులకు ప్రభుత్వం టెన్‌స్టార్ రేటింగ్ ఇస్తుంది.

విజయా డెయిరీని పునఃప్రారంభిస్తాం

▸▸ పాడి రైతులకు సబ్సిడీ ఇస్తా : జగన్ హామీ

పీలేరు టౌన్/కలికిరి, జనవరి 3: తాము అధికారంలోకి వచ్చిన వెంటనే చిత్తూరు విజయా డెయిరీని పునఃప్రారంభిస్తామని వైసీపీ అధినేత జగన్ హామీ ఇచ్చారు. ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా బుధవారం కలికిరిలో నిర్వహించిన బహిరంగ సభలో జగన్ మాట్లాడుతూ మంచి లాభాల్లో నడుస్తుండిన విజయా డెయిరీని తన స్వంత సంస్థ అయిన హెరిటేజ్ కోసం ఒక పథకం ప్రకారం చంద్రబాబు మూసివేయించారని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే దానిని పునఃప్రారంభిస్తామని, పాడి రైతుల్ని దోచుకుంటున్న ప్రైవేటు డెయిరీల కన్నా ఎక్కువ ధర కల్పిస్తామని తెలిపారు. అంతే కాకుండా విజయా డెయిరీకి పాలుపోసే రైతులకు ప్రోత్సాహకం కింద లీటరుకు రూ.4 సబ్సిడీ అందిస్తామన్నారు. హంద్రీ-నీవా నీళ్లిస్తామని ప్రకటనలు చేయడం తప్ప ప్రాజెక్టు పూర్తి చేయడానికి చంద్రబాబు చేసింది శూన్యమన్నారు. చెరకు, టమోటా సాగుచేస్తున్న రైతులు ప్రతి ఏడాదీ గిట్టుబాటు ధరలేక తీవ్రంగా నష్టపోతున్నారని వాపోయారు. తాము అధికారంలోకి వస్తే రాష్ట్రంలోని రైతాంగం కోసం రూ.12,500 కోట్లతో ప్రత్యేక పెట్టుబడి నిధి, 0 శాతం వడ్డీతో పంట రుణాలు, రూ.3000 కోట్లతో గిట్టుబాటు నిధి, రూ.2000 కోట్లతో ప్రకృతి విపత్తుల నిధి ఏర్పాటు చేస్తామన్నారు.చంద్రబాబు తాను చేసిన పాపాలకు 2019 ఎన్నికల్లో మూల్యం చెల్లించుకుంటారని ఎంపీ మిథున్‌రెడ్డి జోస్యం చెప్పారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేల నియోజకవర్గాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు కక్షసాధింపు ధోరణి అవలంబిస్తున్నారని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆరోపించారు.కాగా వాల్మీకిపురం మండలంలోని చింతపర్తి నుంచి బుధవారం ఉదయం ప్రారంభమైన పాదయాత్ర వాల్మీకిపురం,పాతకోటపల్లె,దాసరివారిపల్లె, బీదవాండ్లపల్లె, తాటిగుంటపల్లె క్రాస్, గండబోయనపల్లె, కంభంవారిపల్లె క్రాస్,టేకులకోన,జేఎన్‌టీయూ కళాశాల, ఇందిరమ్మ కాలనీ మీదుగా కలికిరి క్రాస్ వరకు సాగింది.ఎమ్మెల్యేలు గడికోట శ్రీకాంత్‌రెడ్డి, నారాయణస్వామి, ఆర్కే రోజా, మాజీ ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసులు రెడ్డి,ఎంపీపీలు హరిత, మహిత, నక్కా చంద్రశేఖర్, స్థానిక నాయకులు హరీష్‌రెడ్డి, హబీబ్, వెంకటరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, పెద్దోడు, తలపుల మస్తాన్, చక్రపాణిరెడ్డి, ఎర్రమరెడ్డి, చిచ్చిలి బాబు, చంద్రమోహన్‌రెడ్డి, నారే వెంకటరమణారెడ్డి, వేపులబైలు రమేష్, ఉదయ్‌కుమార్, చక్రధర్, ఆవుల లోకనాథరెడ్డి, ద్వారకనాథరెడ్డి, సైపుల్లా, భానుప్రకాష్‌రెడ్డి, షఫి, జావీద్, రెడ్డిబాష, స్టాంపుల మస్తాన్, సయ్యద్, సదాశివ, ఆనంద్, కడప గిరి, జెట్టిమణి, అల్లాబక్ష్, శ్రీనాథరెడ్డి, విశాల్ గిరి, జిలానీ, గాయం భాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంకల్పయాత్రపై పీకే టీమ్ సర్వే

కల్లూరు, జనవరి 3: జగన్ ప్రజాసంకల్పయాత్ర శనివారం పులిచెర్ల మండలం కల్లూరు చేరుకోనున్న సందర్భంగా వైసీపీ సిద్ధాంతకర్త ప్రశాంత్‌కిశోర్ టీమ్ సభ్యులు ప్రత్యేక సర్వే చేస్తున్నారు. మండలంలో వైసీపీ స్థితిగతులు, ప్రజాప్రతినిధులకు ప్రజల్లో ఆదరణ, స్థానిక సమస్యలు తదితరాలపై సర్వే సాగుతోంది.అలాగే టీడీపీ నాయకుల ధోరణి , ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో లొసుగులు తదితరాలపై సర్వే చేస్తున్నారు. అధికారుల పనితీరు, అధికార పార్టీ వైపు మొగ్గుచూపే అధికారుల గురించి కూడా ఆరా తీస్తున్నారు. రైతుల స్థితిగతులు, నీటి వనరులు, పంటలకు మార్కెట్ సౌకర్యాలపై కూడా ప్రజలను అడిగి తెలుసుకుంటున్నారు.



పాదయాత్రలో జగన్‌తో చింతల,బాలినేని,మిథున్ రెడ్డి


నేటి పాదయాత్ర ఇలా...

జగన్ ప్రజా సంకల్ప యాత్ర గురువారం ఉదయం 8 గంటలకు కలికిరి సమీపంలోని చెరువుముందరపల్లె నుంచి ప్రారంభమవుతుంది.,అసిపిరెడ్డిగారిపల్లె ,కొత్తపల్లె క్రాస్, కర్రేవాండ్లపల్లె క్రాస్,సదుం మండలం ఊటుపల్లె క్రాస్ ,ఊటుపల్లె ,పెద్దూరు,చెరువుముందరపల్లెల మీదుగా కురువపల్లె వద్దకు సాయంత్రానికి చేరుకుంటుంది.

వేగంగా రుణమాఫీ సమస్యల పరిష్కారం

▸▸ పర్యవేక్షణకు జిల్లా స్పెషలాఫీసర్‌గా దేవేంద్ర

▸▸ జన్మభూమి సభల్లో రైతులకు ప్రత్యేక శిబిరాలు



చిత్తూరు(వ్యవసాయం), జనవరి 3: జిల్లాలో రుణమాఫీ బాధితుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. దీనికి సంబంధించి కడప, అనంతపురం జిల్లాల్లో ప్రత్యేక గ్రీవెన్స్ డేను నిర్వహించారు. ఈ తరహాలోనే జిల్లాలోనూ ఈనెలాఖరులో కార్యక్రమం జరపాల్సి ఉంది. అయితే అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం నిర్ణయాన్ని మార్చుకుంది. జన్మభూమిసభల్లోనే ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి రైతుల నుంచి అర్జీలను స్వీకరించాలంటూ జిల్లా వ్యవసాయశాఖ అధికారులను ఆదేశించింది. ఈ మేరకు అధికారులు, సిబ్బందిని నియమించాలని సూచించింది. కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు జిల్లా స్పెషలాఫీసర్‌గా రైతు సాధికార సంస్థ ఓఎస్‌డీ దేవేంద్ర కుమార్‌ను నియమించింది. ఇందులో భాగంగానే మంగళవారం నుంచి ఆయన జిల్లాలో పర్యటిస్తున్నారు. రోజుకు రెండు మూడు గ్రామసభల్లో పాల్గొంటూ రైతులిస్తున్న అర్జీల స్వీకరణను పరిశీలిస్తున్నారు. రుణమాఫీకి సంబంధించి తొలిరోజే 48 అర్జీలందాయి.

ప్రత్యేక శిబిరాల ఏర్పాటు..

జిల్లావ్యాప్తంగా జన్మభూమి కార్యక్రమంలో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి రుణమాఫీ కాని రైతుల నుంచి అర్జీలను స్వీకరిస్తున్నారు. వ్యవసాయ శాఖ ఏవోలు, ఏఈవోలు, ఎంపీహెచ్‌ఈవోలు, ఆయా శాఖల సిబ్బంది శిబిరాల్లో ఉంటున్నారు. సొమ్ము జమకాని రైతులే కాకుండా ఇప్పటివరకు వర్తించని పథకం రైతులు కూడా తమకు జరిగిన అన్యాయంపై అర్జీలిచ్చే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. సేకరించిన వినతులను అధికారులు ప్రత్యేక రిజిష్టరులో నమోదు చేసుకుని రసీదులిస్తారు. వీటిని 12న జిల్లా స్పెషలాఫీసర్ దేవేంద్ర కుమార్ స్వయంగా అమరావతి తీసుకెళతారు. వాటిని రైతు సాధికార సంస్థ ద్వారా పరిష్కరిస్తారు. అయితే అర్జీదారులు దళారులను నమ్మి మోసపోవద్దని వ్యవసాయశాఖ ఇన్‌చార్జి జేడీ సూచిస్తున్నారు. జన్మభూమి శిబిరాల్లో మాత్రమే అర్జీలిచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.

అపోలో పరిశ్రమ భూముల పరిశీలన

వరదయ్యపాళెం, జనవరి 3: వరదయ్యపాళెం మండలం చిన్నపాండూరు సమీపంలో అపోలో టైర్ల పరిశ్రమకు ప్రభుత్వం కేటాయించిన భూముల్లో ఈ నెల 9వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశ్రమ నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించనున్నారు. ఈ నైపథ్యంలో బుధవారం తిరుపతి సబ్ కలెక్టర్ నిశాంత్‌కుమార్, రాష్ట్ర పరిశ్రమల శాఖాధికారులతో అపోలో భూములను పరిశీలించారు.భూమి పూజ చేసే ప్రదేశం, సభ నిర్వహించేందుకు అనుకూలమైన ప్రాంతాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ రామ్, ఇండస్ట్రియల్ జనరల్ మేనేజర్ అనిల్ కుమార్ రెడ్డి, పుత్తూరు డీఎస్పీ భవానీ శ్రీహర్ష తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని చిన్నపాండూరు రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 44లో 384 ఎకరాల డీకేటీ భూములను ప్రభుత్వం ఏపీఐఐసీ ద్వారా అపోలో పరిశ్రమకు కేటాయించిన సంగతి తెలిసిందే. ఈ భూసేకరణలో భాగంగా మొదట విడతలో 216 ఎకరాలకుగాను 145 మంది లబ్ధిదారులకు ఎకరాకు రూ.6.50 లక్షల చొప్పున పరిహారం అందించారు. మిగిలిన భూములను రెండో విడతలో సేకరించాల్సి వుండగా ఆ భూముల రికార్డులు సక్రమంగా లేకపోవడంతో అధికారులు లబ్ధిదారులకు నష్టపరిహారాన్ని నిలిపివేశారు. దీనిపై వీకేఆర్‌వై కాలనీ, రాచర్ల, చిన్నపాండూరు రైతులు అధికారులకు వినతులు సమర్పించిన సంగతి తెలిసిందే.



అపోలో పరిశ్రమకు కేటాయించిన భూములను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్, అధికారులు

ఒకే సర్వే నెంబర్‌కు ఒకటికన్నా ఎక్కువ లబ్ధిదారులు..!

చిన్నపాండూరు రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 44లో ఉన్న ప్రభుత్వ భూమి 384 ఎకరాలను గతంలో పనిచేసిన కొందరు రెవెన్యూ అధికారులు ఇష్టారాజ్యంగా భూపందేరం చేసినట్టు సమాచారం. ఒకే సర్వే నెంబర్‌లోని భూమిని ఇద్దరు, ముగ్గురి పేరిట పట్టాలు రూపొందించారు. దీంతో అక్కడ 384 ఎకరాల భూమి ఉండగా, 550 ఎకరాలకు పైగా పందేరం జరిగింది. ఎడాది క్రితం ఇక్కడ నుంచి బదిలీ అయిన ఓ మండలస్థాయి రెవెన్యూ అధికారి, క్షేత్రస్థాయి అధికారుల చేతివాటం కారణంగా నెల రోజుల వ్యవధిలో 150 ఎకరాలకు పైగా భూపందారం జరిగినట్లు రికార్డులు చెబుతున్నాయి. దీంతో ఒక సర్వే నెంబర్ పేరిట ఒకరు కన్నా ఎక్కువ మంది పట్టాదారులు పుట్టుకొచ్చారు. దీంతో భూ సేకరణ చేసిన అధికారులు పరిహారాన్ని ఎవరికి అందించాలో తెలియకనే నిలిపివేసినట్టు సమాచారం. దీనిపై విచారణ చేపట్ట నిజమైన లబ్ధిదారులకు భూపరిహారం అందించాలని బాధిత రైతులు కోరుతున్నారు.



ననియాల ఎలిఫెంట్ క్యాంపులో కలెక్టర్ ప్రద్యుమ్న, ఎస్పీ రాజశేఖరబాబు తదితరులు

సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

రామకుప్పం, జనవరి 3 : ఈ నెల 9న ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటించనున్న ననియాలలో బుధవారం మధ్యాహ్నం కలెక్టర్ ప్రద్యుమ్న, ఎస్పీ రాజశేఖర్‌బాబు పర్యటించారు. స్థానిక ఎలిఫెంట్ క్యాంపు ఎదురుగా హెలీప్యాడ్ స్థలాన్ని, ఎకో టూరిజం ప్రాజెక్టు పనులను, ఎకో టూరిజం కేంద్రం ఎదురుగా సీఎం సభా స్థలాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులతో మాట్లాడుతూ సీఎం పర్యటన విజయవంతానికి కృషి చేయాలన్నారు. సీఎం పాల్గొనే జన్మభూమి మా ఊరు సభలో ఈ నెల 9న ఉదయం నుంచే కోలాటాలు, పండరి భజనలు, గిరిజన నృత్యాల ప్రదర్శనతో బాటు, విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలను నిర్వహించాలని ఆయన ఆదేశించారు. సీఎం సభకు హాజరయ్యే జనానికి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. చివరగా కలెక్టర్, ఎస్పీ ఎలిఫెంట్ క్యాంపులో శిక్షణ పొందిన ఏనుగులను సందర్శించారు.

అటవీ అధికారులు వారికి ఏనుగుల తొండాలతో పుష్పమాల ధారణ చేసి సత్కరించారు. కార్యక్రమంలో డీఎస్పీ చౌడేశ్వరి, డీఎఫ్‌వో చక్రపాణి, సీఎం పీఏ మనోహర్, సీఐ రాజశేఖర్, ఎస్‌ఐ సురేష్, జడ్పీటీసీ మునస్వామి, టీడీపీ మండలాధ్యక్షుడు ఆంజినేయరెడ్డి, తహసీల్దార్ ఖాదర్‌షరీఫ్, ఎంపీడీవో శివప్రసాద్, సర్పంచ్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

నేడు మదనపల్లెలో మంత్రి అమర్ పర్యటన

మదనపల్లె క్రైం, జనవరి 3: జన్మభూమి-మా ఊరు ఐదోవిడత కార్యక్రమంలో భాగంగా గురువారం జరిగే జన్మభూమి సభకు రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి హాజరవుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ కొడవలి శివప్రసాద్ పేర్కొన్నారు. 26, 27వ వార్డులకు సంబధించి స్థానిక బెంగళూరురోడ్డులోని బీటీ కళాశాల మైదానంలో నిర్వహించే సభలో మంత్రి పాల్గొంటరాన్నారు.మంత్రితో పాటు జడ్పీ చైర్‌పర్సన్ గీర్వాణి, జిల్లా టీడీపీ అధ్యక్షుడు పులివర్తి నాని, ఎమ్మెల్సీ దొరబాబు తదితరులు హాజరవుతున్నట్లు చెప్పారు.

నోరు తిరుగుతోందా?

How can a
clam cram
in a clean
cream can?



సామెత


శతకోటి దరిద్రాలకు
అనంతకోటి ఉపాయాలు


ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న దాన్ని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!



రంగులు వేయండి





పండగ సమయాల్లో వీధులు, పార్కులను కళ్లు మిరుమిట్లుగొలిపే లైట్లతో అలంకరించుకోవడం మనకు తెలుసు. కానీ ఫ్రెంచ్ రివెరాలో మాత్రం నిమ్మకాయలతో, నారింజ పండ్లతో పార్కులన్నీ అలంకరించి పండుగ చేసుకుంటారు. ఏటా అక్కడ జరిగే లెమన్ ఫెస్టివల్ కోసం ఇలా చేస్తుంటారు. ఈ ఫెస్టివల్‌ను చూడటానికి కొన్ని లక్షల మంది పర్యాటకులు అక్కడికి వెళ్తుంటారు.

కనువిందు చేసే
లెమన్ ఫెస్టివల్





ఫ్రాన్స్‌లో జరిగే ముఖ్యమైన పండుగల్లో ఈ లెమన్ ఫెస్టివల్ ఒకటి. ఫార్ములా గ్రాండ్ 1 తరువాత ఫ్రెంచ్ రివెరాలో జరిగే రెండో అతి పెద్ద ఈవెంట్ ఈ లెమన్ ఫెస్టివల్. ప్రతి ఏటా ఫిబ్రవరిలో జరిగే ఈ వేడుకకు సుమారు 2 లక్షల 50 వేల మంది సందర్శకులు హాజరవుతారు. ఈ పండుగ ఈ మధ్య పుట్టిందేమీ కాదు. 1928 నుంచి ఈ ఫెస్టివల్‌ను జరుపుకుంటున్నారు. ఫిబ్రవరి 11 నుంచి మార్చి 1 వరకు జరిగే ఈ వేడుక కోసం కొన్ని వేల మంది కార్మికులు శ్రమించి పార్కులు, ఇతర ముఖ్యమైన స్థలాలన్నింటినీ అందంగా తీర్చిదిద్దుతారు. ఇందుకోసం 120 టన్నుల నిమ్మ పండ్లను ఉపయోగిస్తారట. నిమ్మ పండ్లు మాత్రమే కాకుండా ఆరెంజ్, గ్రేప్‌ఫ్రూట్ వంటి సిట్రస్ జాతికి చెందిన పండ్లను కూడా వాడతారు. అయితే ఎక్కువగా నిమ్మపండ్లే కనిపిస్తాయి. ఇలా అలంకరించిన పార్కులను చూడటానికి సందర్శకులను అనుమతిస్తారు. అత్యంత సుందరమైన తీర ప్రాంతం కలిగిన ఈ పట్టణాన్ని లెమన్ ఫెస్టివల్ జరిగే సమయంలో సందర్శించడానికి పర్యాటకులు ఆసక్తి చూపుతారు.

గోల్డెన్ ఫ్రూట్ పరేడ్

నారింజపండ్లు, నిమ్మపండ్లు రోడ్డుపై నీటివరదలా జారుకుంటూ వస్తే ఎలా ఉంటుంది? ఈ దృశ్యం చూడాలంటే గోల్డెన్ ఫ్రూట్ పరేడ్ చూడాల్సిందే. లెమన్ ఫెస్టివల్ జరిగే రోజుల్లో ప్రతి ఆదివారం మధ్యాహ్నం ఈ పరేడ్ నిర్వహిస్తారు. జానపద బృందాలు చేసే నృత్యాలు, అభిమానుల కోలాహలంతో ఈ పరేడ్ కన్నుల పండువగా ఉంటుంది. చివరి ఆదివారం రోజున పెద్ద ఎత్తున బాణసంచా కాలుస్తారు. గురువారం రోజుల్లో పరేడ్ రాత్రివేళ ఉంటుంది. ఈ ఫెస్టివల్‌ను మెంటన్ లెమన్ ఫెస్టివల్ అని కూడా అంటారు. ఎందుకంటే మెంటన్‌లోనే నిమ్మపండ్లు ఎక్కువ పండుతుంటాయి. మెంటన్ ఒక చిన్న పట్టణం. నైస్ పట్టణానికి 30 కి.మీల దూరంలో ఉంటుంది. ఇది యూరప్‌లో అత్యధికంగా నిమ్మపండ్లను పండిస్తున్న ప్రదేశంగా గుర్తింపు పొందింది.



పద్యం

నిక్కమైన మంచినీలమొక్కటి చాలు
తళుకు బెళుకు రాళ్లు తట్టెడేల
చాటుపద్యమిలను చాలదా ఒక్కటి?
విశ్వదాభిరామ వినురవేమ

భావం : జాతిరత్నం విలువ ఎన్నటికీ పూత అద్దిన రాళ్లకు రాదు. పనికిరాని వేల కవితల కన్నా మంచి నీతిని చాటే పద్యం ఒక్కటి చాలు.

జనరల్ నాలెడ్జ్

చంద్రునిపై కాలుపెట్టిన మొదటి వ్యక్తి ఎవరు?

సూక్తి

లేని గొప్పతనం ప్రదర్శిస్తే నీలో ఉన్న నిజమైన గొప్పతనం మరుగున పడిపోతుంది.

- గౌతమ బుద్ధుడు



చుక్కలు కలపండి



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ENHUR ▶..............
2. NDGAIH ▶..............
3. AKTIL ▶..............
4. HAGKLOE ▶..............
5. AADZ ▶..............

జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ :
1. NEHRU
2. GANDHI
3. TILAK
4. GOKHALE
5. AZAD

జనరల్ నాలెడ్జ్ :
నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్

పొడుపు కథ :
అరుగు

నేర్చుకుందాం! Anger = కోపం



పొడుపు కథ


ఎందరు ఎక్కినా విరగని మంచం

మంచి మాట

అత్తరు దుకాణానికి వెళితే అక్కడ మనమేమీ కొనకపోయినా కొంత పరిమళాన్ని గ్రహిస్తాం.
ఉత్తముల సాహచర్యమూ అంతే!..



బొమ్మ గీయండి




మైల


డేగ


సవల


పచ్చకాకి


సేతువ


పర్ల

పండుగ పందిరి

సమరానికి సై!!

సంక్రాంతి పండుగ సీజన్ మొదలు కావడంతో కోడి పందేల జోరు ఎక్కువైంది. సర్కారు జిల్లాలకు దీటుగా కాకపోయినా చిత్తూరు జిల్లాలో కూడా ఓ మాదిరి స్థాయిలో కోడిపందేలు జరుగుతాయి. మదనపల్లె, నిమ్మనపల్లె, తంబళ్లపల్లె, పెద్దమండ్యం, అటు తూర్పున శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి మండలాలు నెల్లూరు జిల్లా సరిహద్దు ప్రాంతాలు కోడి పందేలకు ప్రసిద్ధి. నిషేధం కారణంగా పోలీసులు దాడులు చేస్తున్నా ప్రతి ఏడాది పందెం రాయుళ్లు అరెస్టులకు వెరవకుండా కోడి పందేలు ఆడుతుండడం రివాజు.

- మదనపల్లె/తంబళ్లపల్లె



పుంజులకు రంజైన మెనూ..

ఉదయం: ఇడ్లీ, బాదంపప్పు, ఉడకబెట్టిన కోడిగుడ్డు, కొన్నింటికి పచ్చి కోడిగుడ్డును కూడా తాగిస్తారు.
మధ్యాహ్నం: నానబెట్టిన రాగులు, సజ్జలు, ఇతర అపరాలు
సాయంత్రం: స్పెషల్ రాగిరొట్టె (రాగులు, సజ్జలు, ఉలవలు, మినుములు, గోధుములు, కొర్రలు, తదితర 12 రకాల చిరుధాన్యాలతో తయారుచేసిన స్పెషల్ రొట్టె ఆహారంగా ఇస్తారు)
రోజు మార్చి రోజు: మేకపోతు ఖైమా, మేకపోతు కాళ్ల సూపు పెడతారు.

అలుపు లేకుండా పోరాడేలా వీటి శక్తిసామర్థ్యాలు పెంచడానికి, కాళ్ల పటుత్వం, ఎండకు తట్టుకోవడానికి గ్లూకోజ్ తాగించడంతో పాటు నాటు మందులు కూడా వాడతారు. కత్తి తగిలినా తెగకుండా దేహం గట్టి పడడానికి ఈ మందులు ఉపయోగపడతాయట. తిన్న ఆహారం జీర్ణం కావడానికి ప్రత్యేకంగా నిర్మించిన తొట్టెలో రోజూ శిక్షకులు వీటితో ఈత కొట్టిస్తారు.



కాలు దువ్వుతున్న పందెం కోళ్లు



సంక్రాంతి సీజన్ మొదలవుతుందనగా కొన్ని నెలలకు ముందు నుంచే పోటీల నిర్వాహకులు గ్రామాల్లో,ఊరు బయట పొలాల్లో, మామిడి తోటల్లో రకరకాల అరుదైన జాతులకు చెందిన పందెం పుంజులను తెచ్చి వాటికి శిక్షణ ఇచ్చి మేపుతుంటారు. జాతి పుంజులకు శిక్షకులను నియమించి ప్రత్యేక పర్యవేక్షణలో వాటిని కంటికి రెప్పలా కాపాడుతారు. పందెం కోళ్ల బాగోగులు చూడడానికి వేలాది రూపాయల జీతమిచ్చి నైపుణ్యం గల వ్యక్తులను నియమించుకుంటారు. సమయానికి మేత, నీళ్లు పెడుతూ వాటి ఆరోగ్య విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటారు.





నిషేధమున్నా ఆగని వినోదం

కోడి పందేలను ప్రభుత్వం నిషేధించినా ఇది సంప్రదాయంగా వస్తున్న ఆటగా సంక్రాంతి సీజన్‌లో వేలు, లక్షల రూపాయలు ఒడ్డి పందేలు ఆడుతుండడం ప్రతిఏటా సాగుతోంది. కొస్తా జిల్లాల్లో కోడిపందేలకు ఎంతో ప్రాధాన్యం ఇస్తారు. నిషేధం ఉన్నా లెక్క చేయకుండా రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు సైతం పోటీలలో పాల్గొంటుంటారు. ఈ క్రీడకు అంత క్రేజుంది. కోడిపుంజులకు ఉన్నంత పోరాట పటిమ మరే జీవిలో కనిపించదు. ప్రాణం పోతున్నా కోడిపుంజు విజయమో వీరస్వర్గమో అన్నట్లు పోరాటానికే మొగ్గుచూపుతుంది. ఇది హింసతో కూడిన జూదపు క్రీడ కావడంతో చట్టం దీన్ని నిషేధించింది. పోలీసులు ఓ వైపు దాడులు జరుగుతున్నా రహస్యంగా ఈ ఆటను ఆడుతూ జనం వినోదిస్తుంటారు.

ఉత్తరాది నుంచి జాతి కోళ్లు

అరుదైన జాతి కోళ్లను పందేలకు ఉపయోగిస్తారు. వీటిని మాంసం కోసం కంటే కత్తులు కట్టి యుద్ధం చేయించడమే లక్ష్యంగా వీటిని పెంచుతారు. కాకిడేగ, కాకినెమలి, ఎర్రపొడ కోడి, తెల్లనెమలి, ఎర్రడేగ, పెట్టమారి, కాకిపెట్టమారి వంటి రకరకాల పేర్లతో ఇవి లభ్యమవుతాయి. ఈ జాతి కోళ్లను కోస్తా ఆంధ్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి తీసుకువచ్చి జాతిని అభివృద్ధి చేయడం, పిల్లల్ని పెంచిపోషించి విక్రయించడం జరుగుతోంది. వీటి మేతగా అత్యంత ఖరీదైన పదార్థాలను పెడతారు. ఒక్కొక్క కోడికి రోజుకు రూ.500 తగ్గకుండా ఖర్చు చేస్తున్నారంటే ఈ జాతి కోళ్ల ప్రాధాన్యత ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. నిమ్మనపల్లె మండలంలోని ఓ మామిడితోటలో దాదాపు 25 కోడి పుంజులను మేపుతున్నారు. వీటి మేతకు రోజుకు వేలల్లోనే ఖర్చు. ఒక్కొక్క కోడి రూ.5 వేల నుంచి రూ.25 వేల వరకూ ధర పలుకుతాయి. వీటిని పెంచడం సరదా, హాబీ అంటున్నారు నిర్వాహకులు. సర్కారు జిల్లాల్లోని అమలాపురం, బీమవరం, బొబ్బిలి, యానాం తదితర ప్రాంతాల్లో జరిగే పోటీలకు సైతం వీటిని తరలిస్తుంటారు.






కోళ్ల ఈతకు వాడే నీటి తొట్టి

ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్ నూతన అధ్యక్షుడు?

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

1. 2017కి గాను పురుషుల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?
ఎ) మాగ్నస్ కార్ల్‌సన్(నార్వే)
బి) వ్లాదిమర్ ఫెడోసివ్(రష్యా)
సి) విశ్వనాథన్ ఆనంద్(ఇండియా)
డి) అలెగ్జాండర్ గ్రిషుక్(రష్యా)

2. 2017కి గాను మహిళల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?
ఎ) జువెన్‌జున్(చైనా)
బి) జుడిత్ పోల్గర్(హంగేరి)
సి) సోఫియా పోల్గర్(హంగేరి)
డి) అనా ఉషెనినా(ఉక్రెయిన్)

3. 2017కి గాను 'రాయల్‌కప్' ఏషియన్ టూర్ టైటిల్ విజేత శివకపూర్. అతడు ఏ క్రీడకు సంబంధించిన వ్యక్తి?
ఎ) షూటింగ్ బి) బిలియర్డ్స్
సి) గోల్ఫ్ డి) జిమ్నాస్టిక్స్

4. గ్లోబ్ సాకర్ అవార్డ్స్-2017 ఉత్తమ సాకర్ ఆటగాడిగా ఎవరు ఎంపికయ్యారు?
ఎ) లియోనల్ మెస్సీ బి) క్రిస్టియనా రొనాల్డో
సి) నెయ్‌మార్(బ్రెజిల్) డి) ముల్లర్(జర్మనీ)

5. ఢిల్లీపై గెలుపొంది 2017-18 రంజీ ట్రోఫీ చాంపియన్‌గా నిలిచిన జట్టు?
ఎ) ముంబై బి) గుజరాత్
సి) తమిళనాడు డి) విదర్భ



6. 61వ జాతీయ షూటింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు ఆతిథ్యమిస్తున్న వేదిక?
ఎ) లుధియానా(పంజాబ్)
బి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
సి) బెంగళూరు(కర్ణాటక)
డి) తిరువనంతపురం(కేరళ)

7. రంజీ ట్రోఫీ ఫైనల్‌లో హ్యాట్రిక్ సాధించిన రెండో బౌలర్ రజనీస్ గుర్బాని(విదర్భ). అయితే 1972-73లో ఈ ఘనత సాధించిన తొలి బౌలర్?
ఎ) కళ్యాణ సుందరం(తమిళనాడు)
బి) ఆర్.పి.సింగ్(ఉత్తరప్రదేశ్)
సి) అర్షద్ అయూబ్(హైదరాబాద్)
డి) జవగళ్ శ్రీనాథ్(కర్ణాటక)

8. క్రికెట్ చరిత్రలో తొలిసారిగా నాలుగు రోజుల టెస్ట్ మ్యాచ్‌ను ఏ రెండు దేశాల మధ్య నిర్వహించారు?
ఎ) ఆస్ట్రేలియా - న్యూజిలాండ్
బి) దక్షిణాఫ్రికా-జింబాబ్వే
సి) దక్షిణాఫ్రికా - న్యూజిలాండ్
డి) వెస్టిండీస్ - జింబాబ్వే

9. 2018 జనవరి 12-16 వరకు 22వ జాతీయ యువజన ఉత్సవాలు ఏ నగరం వేదికగా నిర్వహించనున్నారు?
ఎ) జైపూర్(రాజస్థాన్)
బి) రాయ్‌పూర్(ఛత్తీస్‌గఢ్)
సి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
డి) మదురై(తమిళనాడు)

10. 2017 డిసెంబర్ 27-31 వరకు జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌కు ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) హైదరాబాద్(తెలంగాణ)
బి) గాంధీనగర్(గుజరాత్)
సి) కొచ్చి(కేరళ) డి) భువనేశ్వర్(ఒడిశా)

11. 2018 జనవరి 13-15 వరకు అంతర్జాతీయ తీపి పదార్థాల ఉత్సవాలకు ఆతిథ్యం ఇవ్వనున్న నగరం?
ఎ) కాకినాడ(ఆంధ్రప్రదేశ్)
బి) నాగపూర్(మహారాష్ట్ర)
సి) అమరావతి(ఆంధ్రప్రదేశ్)
డి) హైదరాబాద్(తెలంగాణ)

12. 78వ 'ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్-2017' సదస్సును ఎక్కడ నిర్వహించారు?
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) జాదవ్‌పూర్ యూనివర్సిటీ(కోల్‌కతా)
సి) షేర్-ఎ-కశ్మీర్ యూనివర్సిటీ(శ్రీనగర్)
డి) బర్కతుల్లా యూనివర్సిటీ(భోపాల్)

13. 2017 డిసెంబర్ 31న బహిరంగ మలవిసర్జన రహిత రాష్ట్రంగా దేన్ని ప్రకటించారు?
ఎ) మిజోరాం బి) ఒడిశా
సి) అరుణాచల్‌ప్రదేశ్ డి) బీహార్

14. కూరగాయలకు కనీస మద్దతు ధర ప్రకటించడం ద్వారా ఆ ప్రత్యేకత పొందిన తొలిరాష్ట్రంగా నిలిచింది?
ఎ) పంజాబ్ బి) హర్యాన
సి) నాగాలాండ్ డి) బీహార్

15. ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్‌కు నూతన అధ్యక్షుడు?
ఎ) వినయ్ సహస్రబుద్దే బి) లోకేశ్ చంద్ర
సి) ప్రతిష్టశర్మ డి) నజ్మాహెప్తుల్లా

16. కేంద్ర పునర్వినియోగ ఇంధన వనరుల శాఖ వివరాల ప్రకారం మునిసిపల్ వ్యర్థాల నుంచి తయారవుతున్న విద్యుత్ 65.75 మెగా వాట్స్. మొత్తం విద్యుత్‌లో ఎంత శాతం?
ఎ) 1.6% బి) 0.02% సి) 0.8% డి) 0.6%

17. 2018 మార్చిలో 105వ సైన్స్ కాంగ్రెస్ సమావేశానికి ఆతిథ్యమిస్తున్నది?
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) మణిపూర్ యూనివర్సిటీ(ఇంఫాల్)
సి) శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీ(తిరుపతి)
డి) ఫిజికల్ రీసెర్చ్ లేబరేటరీ(అహ్మదాబాద్)

18. పాసింజర్ రైళ్లకు ఎప్పటిలోగా బయోటాయ్‌లెట్లను 100% అమర్చాలని కేంద్రం నిర్ణయించింది?
ఎ) 2018 డిసెంబర్ బి) 2019 మార్చి
సి) 2018 జూలై డి) 2022 మార్చి

19. 2017కి గాను PETA పర్సన్ ఆఫ్ ద ఇయర్'గా ఎంపికైన బాలీవుడ్ నటి అనుష్కశర్మ. PETA ను విస్తరించండి.
ఎ) పీపుల్ ఫర్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
బి) ప్రొటెక్షన్ ఎంటాంజిబుల్ యానిమల్స్
సి) ప్రిజర్వేషన్ అండ్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
డి) పీపుల్ ఫర్ ఎమోషనల్ ట్రాకింగ్ ఆఫ్ యానిమల్స్

20. 2018 జనవరి 12న కార్టోశాట్-2 సహ 31 ఉపగ్రహ ప్రయోగాలకు ఇస్రో ఉపయోగిస్తున్న వాహక నౌక?
ఎ) PSLV-C36 బి) PSLV-C40
సి) PSLV-C342 డి) PSLV-C39

21. 2017 డిసెంబర్ 29న నిర్మలా సీతారామన్ 'సెంటర్ ఫర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అపర్చునిటీస్ అండ్ లెర్నింగ్' కేంద్రాన్ని ఎక్కడ ప్రారంభించారు?
ఎ) మంగళూరు(కర్ణాటక)
బి) విశాఖపట్నం(ఆంధ్రప్రదేశ్)
సి) ట్యుటికొరిన్(తమిళనాడు)
డి) పనాజి(గోవా)

22. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2018 సంవత్సరాన్ని ఏ విధంగా ప్రకటించింది?
ఎ) నవతేజ శిశు వికాస సంవత్సరం
బి) విద్యుదీకరణ సంవత్సరం
సి) రైతు సౌభాగ్య సంవత్సరం
డి) తెలుగు అభివృద్ధి సంవత్సరం

23. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కు గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో తొలి మూడు స్థానాలు పొందిన దేశాలు వరుసగా ...
ఎ) స్వీడన్, స్విట్జర్లాండ్, డెన్మార్క్
బి) ఐస్‌లాండ్, నార్వే, ఫిన్లాండ్
సి) స్వీడన్, స్విట్జర్లాండ్, ఫిన్లాండ్
డి) ఫిన్లాండ్, స్వీడన్, నార్వే

24. హిమాచల్‌ప్రదేశ్ నూతన ముఖ్యమంత్రి?
ఎ) జయప్రకాశ్ నడ్డా బి) ప్రేమ్‌కుమార్ దుమాల్
సి) జైరామ్ ఠాకూర్ డి) సత్పాల్‌సింగ్ సాధి

25. జాతీయ ఇ-గవర్నెన్స్‌లో భాగంగా చేపట్టిన క్రిమినల్ ట్రాకింగ్ అండ్ నెట్‌వర్క్ సిస్టం ఆధారంగా 2018 జనవరి 1 నుంచి అన్ని పోలీస్ కార్యకలాపాలను డిజిటలైజ్ చేసిన రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) గోవా సి) గుజరాత్ డి) ఒడిశా

26. 2017 డిసెంబర్ 27న రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ ఏ రాష్ట్రానికి చెందిన ఫైబర్ నెట్ ప్రాజెక్టును ప్రారంభించారు?
ఎ) మధ్యప్రదేశ్ బి) ఆంధ్రప్రదేశ్
సి) బీహార్ డి) తెలంగాణ

27. 2018 జనవరి 1న తెలంగాణ పోలీస్‌శాఖ ప్రవేశపెట్టిన 'TSCOP' యాప్ ద్వారా ఎన్ని రకాల సేవలు అందుబాటులోకి రానున్నాయి?
ఎ) 100 బి) 63 సి) 44 డి) 54

28. సాయుధ బలగాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని ఇటీవల ఏ రాష్ట్రంలో ఆరు నెలల పాటు పొడిగించారు?
ఎ) త్రిపుర బి) నాగాలాండ్
సి) మణిపూర్ డి) మేఘాలయ


29. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 700 మెగావాట్ల లక్ష్యంతో పాకిస్థాన్ ప్రభుత్వం 'ఆజాద్ పట్టాన్ జల విద్యుత్ కేంద్రం'ను ఏ నదిపై నిర్మిస్తోంది?
ఎ) సింధు నది బి) జీలం నది
సి) స్వాత్ నది డి) కుర్రం నది

30. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కి గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో భారత ర్యాంక్?
ఎ) 90 బి) 163
సి) 106 డి) 123

31. ఆంధ్రప్రదేశ్ నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డిజిపి)?
ఎ) నండూరి సాంబశివరావు
బి) గౌతం సవాంగ్
సి) మాల కొండయ్య
డి) అరవిందరావు



32. లైబీరియా నూతన అధ్యక్షుడు?
ఎ) జార్జి వా
బి) చార్లెస్ టేలర్
సి) ఎలెన్ జాన్సన్ సర్లీఫ్
డి) విలియం ట్యూబ్‌మన్



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

33. కేర్‌రేటింగ్స్(క్రెడిట్ రేటింగ్స్ అండ్ రీసెర్చ్)-2017 నివేదిక ప్రకారం ప్రపంచంలో అత్యధిక నిరర్థక ఆస్తులు కలిగిన దేశం గ్రీసు, కాగా భారత్ ర్యాంక్?
ఎ) 18 బి) 35
సి) 14 డి) 5

34. దేశ చరిత్రలో తొలిసారి ప్రపంచ చెస్ టోర్నీకి ఆతిథ్యం ఇవ్వడం ద్వారా ప్రాచుర్యం పొందిన దేశం?
ఎ) లిబియ బి) ఖతార్
సి) సౌదీ అరేబియా డి) ఘనా

35. 2018 జనవరి 1 నుంచి VAT(వాల్యూ ఆడెడ్ ట్యాక్స్)ను ప్రవేశపెట్టిన దేశాలు?
ఎ) సౌదీ అరేబియా, యుఎఇ బి) కెన్యా, దక్షిణాఫ్రికా
సి) గ్రీసు, వెనిజులా డి) ఇథియోపియా, గ్రీసు

36. 2017 డిసెంబర్ 26న భారత్ ఏ దేశానికి 1 మిలియన్ డాలర్ల మానవతాపరమైన వైద్య సహాయం అందించాలని నిర్ణయించింది?
ఎ) గ్రీసు బి) యెమన్
సి) మయన్మార్ డి) శ్రీలంక

37. జింబాబ్వే నూతన ఉపాధ్యక్షుడు?
ఎ) అబ్దుల్లాహి పర్మాజో బి) ఒమర్-అల్-బషీర్
సి) సెబాస్టియన్ పినెరా డి) కాన్‌స్టాంటిన్ చివెగా

38. మాలి నూతన ప్రధాని?
ఎ) ఇబ్రహిం కేయిత బి) బొబయ్ మైగా
సి) మిచెల్లి బాబ్లెట్ డి) సెబాస్టియన్ పినెరా

సమాధానాలు

1) సి	9) ఎ	17) బి	25) డి	33) డి
2) ఎ	10) బి	18) బి	26) బి	34) సి
3) సి	11) డి	19) ఎ	27) బి	35) ఎ
4) బి	12) బి	20) బి	28) బి	36) బి
5) డి	13) సి	21) ఎ	29) బి	37) డి
6) డి	14) బి	22) డి	30) ఎ	38) బి
7) ఎ	15) ఎ	23) సి	31) సి	
8) బి	16) బి	24) సి	32) ఎ	

ఉద్యోగాలు

సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్

బెంగళూరులోని డిఆర్‌డిఒ-సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్ జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
జూనియర్ రీసెర్చ్ ఫెలో: 15
విభాగాలు:ఏరోడైనమిక్స్ స్ట్రక్చరల్ డిజైన్ అనాలసిస్, రాడార్ ఇంజనీరింగ్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, నెట్‌వర్కింగ్ & డిస్‌ప్లే సిస్టమ్స్, మిషన్ కంప్యూటర్, థర్మల్ మేనేజ్‌మెంట్.
అర్హత:బిఇ/బిటెక్/ఎంఇ/ఎంటెక్(ఎలక్ట్రానిక్స్/ఇసిఇ/ఎలక్ట్రికల్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఇఇఇ/సిఎస్ఇ/ ఇన్ఫర్మేషన్ సైన్స్/ఏరోనాటిక్స్/మెకానికల్ ఇంజనీరింగ్). నెట్/గేట్ అర్హత ఉండాలి.
వయోపరిమితి: 28 సంవత్సరాలు మించకూడదు
ఫెలోషిప్: రూ.25,000 **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **చివరి తేదీ:** 2018 జనవరి 19
చిరునామా: The Director, Centre for Airborne Systems (CABS), DRDO, Ministry of Defence, Belur, Yemlur PO., Bengaluru - 560 037.
వెబ్‌సైట్: https://www.drdo.gov.in

టిఫర్ విఎస్ఆర్‌పి-2018

ముంబైలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్(టిఫర్) సమ్మర్ ప్రోగ్రాంలో రీసెర్చ్ కోసం దరఖాస్తులు కోరుతోంది.
ప్రోగ్రాం: విజిటింగ్ స్టూడెంట్స్ రీసెర్చ్ ప్రోగ్రాం
కాల వ్యవధి: 2018 మే 7 నుంచి జూలై 4 వరకు
స్టయిపెండ్: నెలకు రూ.7000
అర్హత: ఆయా కోర్సుల్లో ప్రస్తుతం చదువుతున్న డిగ్రీ లేదా పీజీ విద్యార్థులు
ఎంపిక: అకడమిక్ మెరిట్, రైటప్, రిఫరీ నివేదికల ఆధారంగా **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్
చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 28
వెబ్‌సైట్: http://www.tifr.res.in

ఎన్ఐపిజిఆర్

న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ జినోమ్ రీసెర్చ్ సీనియర్ రీసెర్చ్ ఫెలో భర్తీకి దరఖాస్తు కోరుతోంది.
సీనియర్ రీసెర్చ్ ఫెలో:01
అర్హత: ఎమ్మెస్సీ(లైఫ్ సైన్సెస్/బయో టెక్నాలజీ/ బయో ఇన్‌ఫర్మాటిక్స్/ మాలిక్యూలర్ బయాలజీ)
అనుభవం:సంబంధిత విభాగంలో రెండేళ్ల అనుభవం ఉండాలి. **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
చివరి తేదీ: 2018 జనవరి 12
చిరునామా: Dr. Swarup Kumar Parida, Scientist, NIPGR. Aruna Asraf Ali Mrag, P.O. Box No. 10531, New Delhi - 110067.
వెబ్‌సైట్: http://www.nipgr.res.in/careers

భారతదేశంలో జనగణనను ఎవరు నిర్వహిస్తారు?

పాఠం-5

భారతదేశ నదులు, నీటి వనరులు

ఒక మార్కు ప్రశ్నలు

1. భారత నదీ వ్యవస్థ ఏ అంశాలకు అనుగుణంగా రూపొందింది?

జ: భారతదేశ నదీ వ్యవస్థ భౌతిక అంశాలకు అనుగుణంగా రూపొందింది. అవి 1) హిమాలయాలు, 2) ద్వీపకల్ప పీఠభూమి, 3) గంగా - సింధూ మైదానం.

2. హిమాలయ నదులను జీవనదులని ఎందుకు పిలుస్తున్నారు?

జ: హిమాలయ నదులు జీవనదులు, సంవత్సరమంతా వీటిలో నీరు ఉంటుంది. వర్షపాతం, కరుగుతున్న మంచుతో నీరు అందడం వల్ల వీటిని జీవనదులుగా పిలుస్తున్నారు.

3. తుంగభద్రానది పరివాహక ప్రాంతాన్ని ఎలా విభజిస్తారు?

జ: తుంగభద్రానది పరివాహక ప్రాంతాన్ని మూడుగా విభజిస్తారు. 1)కర్ణాటకలోని ఎగువ, మధ్య పరివాహక ప్రాంతాలు, 2)ఆంధ్రప్రదేశ్ లోని దిగువ పరివాహక ప్రాంతం.

4. భూగర్భ జలాలకు సంబంధించిన చట్టాలు ఎందుకు ప్రస్తుత పరిస్థితులకు అనుకూలమైనవి కావు?

జ: భూగర్భ జలాల వినియోగం నామమాత్రంగా ఉన్న రోజుల్లో సంబంధిత చట్టాలను రూపొందించారు. దాంతో అవి నేటి కాలానికి అనువుగా లేవు.

5. 'వాటర్ షెడ్' పదాన్ని చర్చించండి.

జ: ఒక ఎత్తయిన ప్రాంతంలో ఒక వైపు నీటి ప్రవాహాలు ఒక నదిలోనూ, మరో వైపు నీటి ప్రవాహాలు మరో నదిలోనూ కలిస్తే దానిని 'వాటర్ షెడ్' అని అంటారు. ఈ నీటిని భూమిలోనికి ఇంకేలా చేయడానికి చెట్లు నాటవచ్చు. లేదా చెరువులు లాంటివి తవ్వించవచ్చు. అలా చేయడాన్ని 'వాటర్ షెడ్ అభివృద్ధి పథకం' అని అంటారు.

2 మార్కుల ప్రశ్నలు

1. హిమాలయ నదుల గూర్చి తెలపండి?

జ: హిమాలయ నదులు మూడు ముఖ్యమైన వ్యవస్థల కిందకు వస్తాయి. అవి గంగ, సింధూ, బ్రహ్మపుత్ర నదులు. ఈ నదులు దాదాపు ఒకే ప్రాంతంలో కొన్ని కిలోమీటర్ల వ్యత్యాసంతో పుట్టి పర్వత శ్రేణుల వల్ల వేరు అయ్యాయి. అవి మొదట పర్వతాల ప్రధాన అక్షానికి సమాంతరంగా ప్రవహిస్తాయి. తరవాత ఒక్కసారిగా అవి దక్షిణానికి మలుపు తిరిగి ఎత్తయిన పర్వత శృంఖలాలను కోసుకుంటూ ఉత్తర భారత మైదానాలను చేరుకుంటాయి. ఈ క్రమంలో ఇవి లోతైన v ఆకారపు లోయలను ఏర్పరిచాయి. ఇది సింధు, బ్రహ్మపుత్ర నదుల్లో బాగా కనిపిస్తుంది.

2. అవపాతం అంటే ఏమిటి?

జ: అవపాతం అంటే వర్షం ఒక్కటే కాకుండా వడగళ్లు, హిమం, పొగమంచు కూడా ఉంటాయి. అవపాతం అన్ని సంవత్సరాలు ఒకేలా కాకుండా ఏటా మారుతూ ఉంటుంది. అవపాతం సగటును పరిగణనలోకి తీసుకుంటారు.


3. హివారే బజారులో నాలుగు ముఖ్యమైన నిషేధాలు ఏవి?

జ: మహారాష్ట్రలో ఆదర్శ గ్రామ పథకాన్ని మొదలు పెట్టినపుడు గ్రామాల ఎంపికకు కొన్ని షరతులు పెట్టారు. దీంట్లో ముఖ్యమైన నాలుగు నిషేధాలు ఉన్నాయి. 'రాలేగావ్ సిద్ధి' సాధించిన విజయంతో అవి ప్రఖ్యాతిగాంచాయి. అవి..చెట్లను నరకడం నిషేధం, పశువులను స్వేచ్ఛగా మేయడానికి వదలడం నిషేధం, మత్తు పానీయాల నిషేధం, అధిక సంతానం నిషేధం. అంతే కాకుండా ప్రజలు కొంత శ్రమదానం కూడా చెయ్యాలి. భూమిలేని పేదలకు దీని నుంచి మినహాయింపు ఉంది.

4. పుట్టుక ఆధారంగా మనదేశ నదీ జలవ్యవస్థను వర్గీకరించండి.

జ: పుట్టుక ఆధారంగా మనదేశ నదీ జల వ్యవస్థను రెండుగా విభజించవచ్చు. అవి:1)హిమాలయ నదులు, 2)ద్వీపకల్ప నదులు. **హిమాలయ నదులు:** వీటిలో నీళ్లు ఉంటాయి. వర్షపాతం, కరుగుతున్న మంచుతో నీళ్లు అందడం వల్ల జీవనదులుగా పిలుస్తున్నారు. ఉదా: గంగా, సింధు, బ్రహ్మపుత్ర మొదలైనవి.
ద్వీపకల్ప నదులు: ద్వీకల్ప నదుల్లో సంవత్సరమంతా నీరు ఉండదు. ఇవి వర్షం మీద ఆధారపడి ఉంటాయి.
ఉదా: గోదావరి, కృష్ణా, కావేరి, మహానది మొదలైనవి

5. పటాన్ని పరిశీలించి కింది ప్రశ్నలకు జవాబులు రాయండి?



1. హిమాలయాల్లో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదు లేవి?
2. బ్రహ్మపుత్ర నదిని టిబెట్ లో ఏ పేరుతో పిలుస్తారు?
3. ద్వీకల్ప పీఠభూమిలో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులు ఏవి?
4. గంగానది ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది?

సమాధానాలు:

1) గోమతి, గండక్, కోసి, ఘగ్గర్ మొదలైన ఉపనదులు
2) బ్రహ్మపుత్ర నదిని టిబెట్ లో సాంగ్ పో నది అని పిలుస్తారు
3) చంబల్, బేత్వా, ధమ్సా, సోన్ మొదలైనవి ద్వీపకల్ప పీఠభూమిలో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులు
4) గంగానది ఉత్తరాఖండ్, ఉత్తర ప్రదేశ్, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది

4 మార్కుల ప్రశ్నలు

1. మీ ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. ఏయే కారణాల వల్ల ఇలా జరిగిందని నీవు భావిస్తున్నావు?

జ: 1) భూగర్భ జలం ప్రధాన జలవనరుగా ఉన్నది
2) భూగర్భ జలాలు అక్కడికి చేరుకునే వాటి కంటే ఎక్కువ మొత్తంలో వాటిని తోడి వేస్తున్నారు.
3) పర్యవసానంగా ఎక్కువ లోతుకు బోరుబావులను తవ్వుతున్నారు
4) భూగర్భ జలాలను వ్యవసాయానికి ఎక్కువగా ఉపయోగిస్తున్నారు.
5) పారిశ్రామిక, గృహ అవసరాలకు కూడా భూగర్భ జలాలను ఎక్కువగా వినియోగిస్తున్నారు.
6) అడవుల నరికివేత వల్ల కూడా భూమిలోకి ఇంకే నీటి పరిమాణం తగ్గుతుంది.
7) ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కువగా భూమి మీద వదలడం వల్ల భూమిలోకి నీరు ఇంకే స్థాయి తగ్గి, భూగర్భ జల మట్టాలు తగ్గిపోతున్నాయి.
8) ఇంకుడు గుంతలను సరిగా వినియోగించకపోవడం మొదలైన కారణాల వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి.

పాఠం-6

ప్రజలు

ఒక మార్కు ప్రశ్నలు

1. భారతదేశంలో జనగణనను ఎవరు నిర్వహిస్తారు?

జ: సెన్సస్ ఆఫ్ ఇండియా అనే కేంద్ర ప్రభుత్వ సంస్థ జనగణన, సేకరణ, నమోదు, విశ్లేషణ మొదలైన కార్యక్రమాలను నిర్వహిస్తుంది.

2. భారతదేశ అక్షరాస్యత ఎంత?

జ: భారతదేశ అక్షరాస్యత: 74.04%, పురుషుల అక్షరాస్యత:82.14%, స్త్రీల అక్షరాస్యత: 65.46%

3. జనాభా మార్పును ప్రభావితం చేసే అంశాలు ఏవి?

జ: 1) జననాలు 2)మరణాలు 3)వలసలు

4. 2011లో భారతదేశ జనాభా వృద్ధి శాతం ఎంత?

జ: 2011లో భారతదేశ జనాభా వృద్ధిశాతం : 17.58%

5. భారతదేశంలో అత్యధిక జన సాంద్రత గల రాష్ట్రం ఏది?

జ: అత్యధిక జన సాంద్రత గల రాష్ట్రం - పశ్చిమ బెంగాల్(904)

6. భారతదేశంలో అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రం ఏది?

జ: అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రం - అరుణాచల్ ప్రదేశ్(13)

7. ఆంధ్ర ప్రదేశ్ లో అత్యధిక జన సాంద్రత గల జిల్లా ఏది?

జ: ఆంధ్రప్రదేశ్ లో అత్యధిక జనసాంద్రత గల జిల్లా - కృష్ణా(519)

8. ఆంధ్రప్రదేశ్ లో అత్యల్ప జన సాంద్రతగల జిల్లా ఏది?

జ: ఆంధ్రప్రదేశ్ లో అత్యల్ప జన సాంద్రతగల జిల్లా - వైఎస్ఆర్ కడప జిల్లా(188)

9. జనాభా వృద్ధి శాతం అంటే ఏమిటి?

జ: జనాభా వృద్ధి శాతం చాలా ముఖ్యమైన అంశం. దీనిని సంవత్సరానికి శాతంలో లెక్కగడతారు. ఉదాహరణకు సంవత్సరానికి 2% వృద్ధి అంటే అంతకు ముందు సంవత్సరంలో ఉన్న ప్రతి వంద మందికి ఇద్దరు చొప్పున జనాభా పెరిగిందన్నమాట. ఇది చక్రవడ్డీలాగా ఉంటుంది. దీనిని వార్షిక వృద్ధి శాతం అంటారు.

10. లింగ నిష్పత్తిని ఎలా లెక్కిస్తారు?

జ: ప్రతి 1000 మంది పురుష జనాభాకు ఉండే స్త్రీల జనాభా ఆధారంగా లింగ నిష్పత్తిని లెక్కిస్తారు.

11. మనదేశంలో గత దశాబ్దకాలంలో మరణాల శాతం తగ్గడానికి గల ప్రధాన కారణమేమిటి?

జ: 1.మెరుగైన వైద్య సేవలను ప్రజలకు అందించడం వల్ల
2.వైద్య విధానంలో ఆధునిక సౌకర్యాల వినియోగం వల్ల
3.విద్య, సైన్స్ సాంకేతిక పరిజ్ఞానం పెరిగి, ప్రజల జీవన ప్రమాణం మెరుగవడం వల్ల

2 మార్కుల ప్రశ్నలు

1. దేశ జనాభాను వయసుల వారీగా వర్గీకరించి వివరించండి.

జ: భారతదేశ జనాభాను ప్రధానంగా మూడు వయసుల వర్గాలుగా విభజించారు. అవి...
1) పిల్లలు(సాధారణంగా 15 సంవత్సరాల లోపువారు) సంరక్షణను కుటుంబం చూసుకుంటుంది.
2) పనిచేసే వయసు(15-59 సంవత్సరాలు) సాధారణంగా సమాజంలో పనిచేసే జనాభా ఇది. వీరు పునరుత్పత్తి వయసులో కూడా ఉంటారు.
3) వృద్ధులు(59 సంవత్సరాలు పైబడిన వారు) వృద్ధాప్యంలో మద్దతు కోసం ఈ వయసు తమ కుటుంబాలపై ఆధారపడి ఉంటారు.

2. భారతదేశ జనసాంద్రత హెచ్చు తగ్గులకు కారణమేమిటి?

జ: 2011లో భారతదేశ జన సాంద్రత చదరపు కిలోమీటరుకి 382 వ్యక్తులు. ఈ సాంద్రతలో తేడాలు పశ్చిమబెంగాల్ లో 904 నుంచి అరుణాచల్ ప్రదేశ్ లో 13 వరకు ఉన్నాయి. అస్సాం, ద్వీపకల్ప ప్రాంత అనేక రాష్ట్రాల్లో జనసాంద్రత ఒక మాదిరిగా ఉంది. భూభాగం కొండలు, రాళ్లతో ఉండటం, ఒక మోస్తరు కాని నేలలు ఈ ప్రాంతంలోని జనసాంద్రతను ప్రభావితం చేశాయి. ఉత్తర మైదానాలు, కేరళలో చదునైన మైదానాలు, సారవంతమైన నేలలు, అధిక వర్షపాతం ఫలితంగా అధిక నుంచి చాలా అధిక జనసాంద్రత ఉంది.

3. కింది పేరాగ్రాఫ్ ను చదివి ప్రశ్నకు సమాధానం ఇవ్వండి.

జ: 'ఆడపిల్ల కంటే మగపిల్లవాడు పుట్టాలని కోరుకునే వారు ఎక్కువ అవుతున్నారు. ఫలితంగా 'లింగ వివక్ష' భారతదేశంలో ఇప్పట్లో పోయే సూచనలు కనిపించడం లేదు. మగపిల్లలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు దాంతో మగపిల్లల్లో కంటే ఆడపిల్లల్లో మరణాల శాతం ఎక్కువగా ఉంది. అనేక కుటుంబాలు ఆడపిల్లలను భారంగా భావిస్తాయి. మహిళల పట్ల ఈ వివక్షను తగ్గించడానికి బలమైన శక్తిగా మహిళల చదువు ఉపయోగపడుతుంది".



కె.తులసిలక్ష్మి
సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు

ప్రశ్న: లింగ నిష్పత్తిలోని తేడాల కారణంగా సమాజంపై పడే ప్రభావాలను పేర్కొనండి?

జ: 1) ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతుంది
2) మగ పిల్లలందరికీ వివాహాలు జరిగే అవకాశాలు భవిష్యత్తులో తగ్గుతాయి.
3) కుటుంబ వ్యవస్థ దెబ్బతింటుంది
4) లింగ వివక్ష సమాజంలో పెరుగుతోంది
5) సమాజంలో నేర స్వభావం పెరిగిపోతుంది.


4 మార్కుల ప్రశ్నలు

1. భారతదేశ జనగణన గూర్చి వివరింపుము?

జ: భారత దేశంలోని జనాభాకి సంబంధించిన సమాచారాన్ని 'సెన్సస్ ఆఫ్ ఇండియా' అందిస్తుంది. జనాభా అంతటికి సంబంధించిన సమాచారాన్ని పద్ధతి ప్రకారం సేకరించి, నమోదు చేయడాన్నే జనగణన అంటారు. పదేళ్లకు ఒకసారి భారతదేశంలోని ప్రజల సమాచారాన్ని సేకరిస్తారు. ఈ పని చేసే వాళ్లు ప్రతి ఊరు, పట్టణం, నగరంలోని ప్రతి ఇంటికి వెళ్లి అందులో ఉంటున్న వాళ్ల వివరాలు సేకరిస్తారు. ప్రజల వయసు, వృత్తి, ఇంటిరకం, చదువు, మతం వంటి అనేక వివరాలను జనగణన అందిస్తుంది. 'సెన్సస్ ఆఫ్ ఇండియా' అనే కేంద్ర ప్రభుత్వం సంస్థ ఈ సమాచార సేకరణ, నమోదులను నిర్వహిస్తుంది.

భారతదేశంలో జనగణన: భారతదేశంలో మొదటి జనగణన 1872లో జరిగింది. అయితే మొదటి సంపూర్ణ జనగణన 1881లో జరిగింది. అప్పటి నుంచి ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి క్రమం తప్పకుండా జనగణనను చేపడుతున్నారు. 2011లో భారతదేశ జనాభా 1, 21, 01,93,422. ఈ 121 కోట్ల జనాభాలో 62,37,24,248 మంది పురుషులు, 58,64,69,174 మంది స్త్రీలు ఉన్నారు.

2. కింది గ్రాఫ్ ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయండి.



ప్రశ్నలు

1) లింగ నిష్పత్తిలో 1951 నుంచి నీవు ఎలాంటి మార్పులు గమనించావు?
2) ఏ సంవత్సరంలో స్త్రీల సంఖ్య తక్కువగా ఉంది?
3) స్త్రీల సంఖ్య తగ్గడాన్ని నివారించడానికి ఏమి చేయాలి?
4) స్త్రీ, పురుష నిష్పత్తి అంటే ఏమిటి?

జవాబులు:

1) 1951 నుంచి 1971 వరకు స్త్రీ, పురుష నిష్పత్తి తగ్గుతూ వచ్చి, 1991 నుంచి క్రమేపీ పెరుగుతూ వచ్చింది.
2) 1991 సంవత్సరంలో స్త్రీల సంఖ్య తక్కువగా ఉంది.
3) ప్రకృతిలో స్త్రీ, పురుషులు సమానమే అనే భావనను ప్రచారం చేయాలి
4) జనాభాలో ప్రతి 1000 మంది పురుషులకు ఎంతమంది స్త్రీలు ఉన్నారో తెలియజేసే నిష్పత్తి స్త్రీ పురుష నిష్పత్తి.

పలమనేరు



వాహనం ఢీకొని యువకుడికి తీవ్ర గాయాలు

పలమనేరు రూరల్, జనవరి 3 : మండలంలోని నక్కపల్లె వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ధనరాజ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. పలమనేరు మండలం పందేరుపల్లె వడ్డూరుకు చెందిన ధనరాజ్(29) ద్విచక్ర వాహనంపై వస్తుండగా నక్కపల్లె వద్ద ఈచర్ వాహనం ఢీ కొని ఆపకుండా వెళ్లిపోయింది. తీవ్రగాయాలైన ధనరాజ్‌ను కుప్పం వెళ్తున్న డీఎస్పీ చౌడేశ్వరి గుర్తించి డీఎస్పీ వాహనంలో పలమనేరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అనంతరం వేలూరు సీఎంసీకి తరలించారు.

సమస్యల పరిష్కారమే జన్మభూమి ధ్యేయం

మంత్రి అమరనాథరెడ్డి







బైరెడ్డిపల్లెలో మాట్లాడుతున్న మంత్రి అమరనాథరెడ్డి, గంద్రాజుపల్లెలో ప్రసంగిస్తున్న తహసీల్దార్ జయచంద్ర, మాట్లాడుతున్న జడ్పీటీసీ సులోచన

బైరెడ్డిపల్లె/పలమనేరు/రూరల్/గంగవరం/పెద్దపంజాణి, జనవరి 3 : జన్మభూమి కార్యక్రమం ప్రజా సమస్యల పరిష్కార వేదికగా నిలుస్తోందని మంత్రి అమరనాథరెడ్డి పేర్కొన్నారు. బైరెడ్డిపల్లెలో బుధవారం జరిగిన జన్మభూమి గ్రామ సభలో మంత్రి మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అభివృద్ధి పనులను విజయవంతంగా అమలు చేస్తోందన్నారు. వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కైగల్ ప్రాజెక్టు పనులు త్వరలో చేపట్టి బైరెడ్డిపల్లె, వి.కోట మండలాలకు తాగు, సాగు నీటి సౌకర్యం కల్పిస్తామన్నారు. హంద్రీ - నీవా కాలువ పనులు పూర్తయిన వెంటనే పడమటి మండలాలకు నీటి సమస్య లేకుండా సస్యశ్యామలమవుతుందన్నారు. కైగల్ సమీపంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటునామన్నారు. అనంతరం మండలంలోని 28 డ్వాక్రా మహిళా గ్రూపులకు రూ.1.63 కోట్ల చెక్కును అందజేశారు. అలాగే రైతు రథం పథకం ద్వారా రైతులకు ట్రాక్టర్లను పంపిణీ చేసి ట్రాక్టర్‌ను నడిపారు. అలాగే చంద్రన్న సంక్రాంతి కానులకను పలువురికి పంపిణీ చేశారు. పేర్నంబట్టు అంతర్రాష్ట్ర రహదారి అభివృద్ధి చేయాలని, పుంగనూరు రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని, బైరెడ్డిపల్లెలో టీటీడీ కల్యాణ మండపం ఏర్పాటు చేయాలని స్థానికులు మంత్రికి విన్నవించారు. కార్యక్రమంలో మదనపల్లె సబ్ కలెక్టర్ వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్-2 చంద్రమౌళి, ఎంపీపీ విమలమ్మ, జడ్పీటీసీ రాధమ్మ, సర్పంచు వెంకటేష్, వైస్ ఎంపీపీ రెడ్డెప్ప, టీడీపీ జిల్లా అధ్యక్షుడు పులివర్తి నాని, మండలాధ్యక్షుడు కిషోర్‌గౌడు, జిల్లా కోశాధికారి ఆర్వీ బాలాజీ, ఎంపీడీవో రాజగోపాల్‌రావు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. అంతకుముందు ధర్మపురిలో కూడా జన్మభూమి గ్రామ సభ జరిగింది.

పలమనేరు మున్సిపాలిటీలో...

ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ వైస్ ఛైర్మన్ చాంద్‌బాషా కోరారు. బుధవారం మున్సిపాలిటీలోని 6, 7, 8 వార్డుల్లో జరిగిన జన్మభూమి సభల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. పలమనేరు డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఆరోగ్యం, వైద్యం, కుటుంబ సంక్షేమంపై పోస్టర్లను ప్రదర్శించారు. ఆరోగ్యకరమైన జీవనశైలికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన ఆహార నియమాలపై అవగాహన కల్పించారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. కౌన్సిలర్లు వాణి, భాగ్యలక్ష్మి, అముదవేణి, కమిషనర్ రామచంద్రరావు, టీడీపీ నాయకులు కిషోర్, ఖాజా, శ్యామ్, మురళీ, కుట్టి, గిరిబాబు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పలమనేరు మండలంలో...

పలమనేరు మండలంలోని టి.వడ్డూరులో బుధవారం జన్మభూమి నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి ఓబన్న మాట్లాడుతూ మరుగుదొడ్లు నిర్మించకపోతే పించన్లు ఇవ్వమని అన్నారు. తాగునీటి వసతిపై మాట్లాడుతుండగా గ్రామస్థులు కార్యదర్శిని చుట్టుముట్టారు. 15 రోజుల్లోపు నీటి సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటామనడంతో గ్రామస్థులు శాంతించారు. అనంతరం విద్యార్థులు వందేమాతరం, బాపూ మళ్లీ పుట్టాలి అనే దేశభక్తి గీతాలతోపాటు జానపద, నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. కార్యక్రమంలో స్పెషలాఫీసర్ నాగేశ్వరరావు, ఎంపీపీ గీత, సర్పంచు కృష్ణప్ప, జడ్పీటీసీ శమంతకమణి, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బాలాజీనాయుడు, వైస్ సర్పంచు ఉదయ్‌కుమార్, ఎంపీడీవో హర్మత్, ఏవో వేణుగోపాల్, హౌసింగ్ ఏఈ స్వామిదాసు, ఎంసీవో సిద్దారెడ్డి, వైద్యాధికారి మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.

గంగవరం మండలంలో....

గంద్రాజుపల్లె, కీలపల్లె పంచాయతీలలో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. తహసీల్దార్ జయచంద్ర, ఎంపీడీవో విద్యారమ, ఎంపీపీ కృష్ణమ్మ, జడ్పీటీసీ సోమశేఖర్, సర్పంచులు గట్టప్ప, భాస్కర్ టీడీపీ నాయకులు వెంకటరమణారెడ్డి, హరిబాబు, రహీంబాషా, వెంకటరమణ, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పెద్దపంజాణి మండలంలో...

పెద్దపంజాణి మండలం అమ్మరాజుపల్లె, బొమ్మరాజుపల్లె, చామనేరుల్లో జన్మభూమి సభలు నిర్వహించారు. జడ్పీటీసీ సులోచన మాట్లాడుతూ అర్హులందరికీ పెన్షన్లు, రేషన్ కార్డులు, గృహాలు మంజూరు చేశామన్నారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సురేంద్ర, ఎంపీడీవో వెంకటరత్నం, అధికారులు, ఎంపీపీ మురళీకృష్ణ, టీడీపీ నాయకులు సుధాకర్‌రెడ్డి, రోజాకృష్ణారెడ్డి, శ్రీరాములు, భానుప్రతాప్ రెడ్డి, మురహరిరెడ్డి, రామకృష్ణ, కృష్ణారెడ్డి, నాగరాజ, బట్టందొడ్డి రెడ్డెప్ప, శంకరప్ప, ముబారక్‌తాజ్, చలపతి, గంగప్ప పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేస్తాం

గంగవరం, జనవరి 3 : మండలంలోని కల్లుపల్లె సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు చనిపోయిన విషయం విదితమే. బుధవారం సంఘటనా స్థలాన్ని ఎంవీఐ శివారెడ్డి పరిశీలించి రెండు వైపులా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఆటోల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆటో డ్రైవర్లు లైసెన్సు కలిగి ఉండాలని, పరిమితికి మించి ప్రయాణీకులను రవాణా చేయరాదన్నారు.

రాజమ్మ మృతికి సంతాపం



పెద్దపంజాణి జనవరి 3 : మంత్రి సొంత పంచాయతీ కొత్తవీరపల్లెకు చెందిన తిప్పరాజు సతీమణి రాజమ్మ (65) మృతి చెందగా మంత్రి అమరనాథరెడ్డి, ఆయన సతీమణి రేణుకారెడ్డి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. తమ కుటుంబానికి ఆప్తుడైన తిప్పరాజును బుధవారం పరామర్శించి రాజమ్మ మృతదేహానికి నివాళులర్పించారు.

ఉపాధ్యాయులకు శిక్షణ

పలమనేరు, జనవరి 3 : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం గణిత ఉపాధ్యాయులకు పునశ్చరణ తరగతులు నిర్వహించారు. పలమనేరు, గంగవరం, బైరెడ్డిపల్లె, వి.కోట మండలాల్లోని గణిత ఉపాధ్యాయులకు శిక్షణ నిర్వహించారు. రీసోర్సు పర్సన్లు చెంగల్‌రెడ్డి, గిరిప్రసాద్ గణిత ఉపాధ్యాయులకు గణిత బోధనాంశాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రుక్మిణమ్మ పాల్గొన్నారు.

ఏఎస్ఐగా మనోహర్



బంగారుపాళ్యం జనవరి 3 స్థానిక పోలీస్‌స్టేషన్ లో ఏఎస్ఐగా మనోహర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. జీడీ నెల్లూరు నుంచి ఆయన బదిలీపై బంగారుపాళ్యం వచ్చారు.

బడిలోనే ఉండాలి

గంగవరం, జనవరి 3 : బడిఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని ఉపాధ్యాయుడు బాలచైతన్య పేర్కొన్నారు. బుధవారం కీలపట్ల ఉన్నత పాఠశాలలో ఒకే కుటుంబంలో 9, 7వ తరగతులు చదువుతున్న రెడ్డివర్మ, రెడ్డిశంకర్ బడి మానివేయడంతో ఉపాధ్యాయుల తల్లిదండ్రులతో చర్చించి తిరిగి పాఠశాలలో చేర్పించారు.

క్రీడా పోటీల్లో బంగారుపాళ్యం విద్యార్థుల ప్రతిభ



బంగారుపాళ్యం జనవరి 3 : బంగారుపాళ్యం ఉన్నత పాఠశాల విద్యార్థులు వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరచి అథ్లెటిక్స్ ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించినట్లు హెచ్ఎం విజయకుమారి తెలిపారు. జూనియర్ బాలుర ఛాంపియన్ షిప్ విభాగంలో ఆజాద్ 100, 200, 400 మీటర్ల పరుగు పందెం, లాంగ్‌జంప్‌లో రఫీ, బాలిక విభాగంలో 400 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానం, లాంగ్ జంప్‌లో రెండవ స్థానం, బెహరిన్ రిలేలో మొదటి స్థానం, వంద మీటర్ల పరుగు పందెంలో రెండవ స్థానం సాధించినట్లు ఆమె తెలిపారు.

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం



గంగవరం, జనవరి 3 : మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో బుధవారం సావిత్రి బాయిపూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ మహిళలు అక్షరాస్యులైతే దేశాభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందన్నారు.

నిజాయితీ చాటిన నక్కపల్లెవాసి



సొమ్మును మనోజ్‌కు అందజేస్తున్న భాస్కర్ రెడ్డి

పలమనేరు, జనవరి 3 : పట్టణంలోని టవర్ క్లాక్ వద్ద ఉన్న ఏటీఎం డిపాజిట్ కౌంటర్ బాక్సులో తనకు లభించిన రూ.20,400 సొమ్మును సీఐ వెంకటేశ్వర్లుకు అందజేసి నక్కపల్లెకు చెందిన భాస్కర్‌రెడ్డి తన నిజాయితీని చాటుకున్నారు. మంగళవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో నక్కపల్లెకు చెందిన భాస్కర్ రెడ్డి ఆ ఎస్‌బీఐ ఏటీఎంలో డిపాజిట్ చేసేందుకు వెళ్లాడు. అంతకు ముందే పట్టణానికి చెందిన శ్రీనగర్ కాలనీ వాసి మనోజ్ అనే యువకుడు అతని ఖాతాలో జమ చేసేందుకు రూ.20,400లను డిపాజిట్ బాక్సులో పెట్టి జమ చేసి వెళ్లాడు. అయితే సాంకేతికపరమైన పొరబాటు వల్ల మనోజ్ డిపాజిట్ చేసిన సొమ్ము బాక్సులోనే ఉండి పోయింది. తర్వాత భాస్కర్ రెడ్డి వెళ్లగా అప్పటికే బాక్సులో సొమ్ము కనిపించింది. లెక్కించగా రూ.20,400లు ఉన్నట్లు తేలింది. వెంటనే ఆ సొమ్మును సీఐ వెంకటేశ్వర్లుకు అందజేశారు. సీఐ వెంకటేశ్వర్లు విచారణ జరిపి ఆ సొమ్ము పట్టణంలోని శ్రీనగర్ కాలనీకి చెందిన మనోజ్‌దని తేలడంతో బుధవారం అతనిని పిలిపించి భాస్కర్ రెడ్డి నుంచి సొమ్మును మనోజ్‌కు ఇప్పించారు.

ఏపీటీఎఫ్ క్యాలెండర్లు, డైరీల ఆవిష్కరణ

పలమనేరు. జనవరి 3 : ఏపీటీఎఫ్ ముద్రించిన 2018 సంవత్సరపు క్యాలెండర్లను, డైరీలను మంత్రి అమరనాథరెడ్డి బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు తులసినాథం నాయుడు, అబీదాలీ, సుదర్శనాచారి, సుబ్రహ్మణ్యం, హరిబాబు, గురుమూర్తి, హేమంత్ కుమార్, పలమనేరు రూరల్ టీడీపీ అధ్యక్షుడు జగదీష్‌నాయుడు పాల్గొన్నారు.

సినిమా గైడ్

పద్మశ్రీ ఎ/సి :ఎంసీఏ
వి.వి.మహల్ : ఒక్క క్షణం
మంజునాథ : 2 కంట్రీస్
రంగమహల్ : హలో

సగినేకుప్పం రహదారికి భూమి పూజ



రామకుప్పం, జనవరి 3 : 89-పెద్దూరు - రామకుప్పం రహదారి నుంచి రామకుప్పం - పల్లెకుప్పం రహదారి వరకు గల రోడ్డును తారు రోడ్డుగా మార్చే పనులకు బుధవారం జడ్పీటీసీ మునస్వామి, టీడీపీ మండలాధ్యక్షుడు ఆంజినేయరెడ్డి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఖాధర్, ఎంపీడీవో శివప్రసాద్, సీఐ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు

శాంతిపురం/కుప్పం రూరల్/గుడుపల్లె, జనవరి 3 : పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం దండికుప్పం, కొలమడుగు, శివరాంపురం పంచాయతీల్లో జన్మభూమి మా ఊరు కార్యక్రమం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మూడున్నర సంవత్సరాల్లో అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టామన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు పేదలందరికీ అందాయన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రజలు అధికారులకు తెలిపితే వెంటనే వాటిని పరిష్కరిస్తామన్నారు. చంద్రన్న కానుకలు, రేషX కార్డులను, పింఛన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీడీసీఎంఎస్ చైర్మX శ్యామరాజ్, ఎంపీపీ పుష్ప, జడ్పీటీసీ శకుంతల, వైస్ ఎంపీపీ ఉదయ్‌కుమార్, మండల టీడీపీ అధ్యక్షుడు విజయరామిరెడ్డి, ఆసుపత్రి చైర్మX వెంకటాద్రినాయుడు, రెస్కో డైరెక్టర్ ఆర్.జయరాంరెడ్డి, జన్మభూమి కమిటీ సభ్యులు ఆనందరెడ్డి, మణి, చలపతిస్వామి, నాగరాజు, సుగుణమ్మ, కేశవులు, నారాయణస్వామి, మహేంద్ర, ఎంపీడీవో సత్యనారాయణ, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎపీఎం లావణ్య, ఎపీఓ చెన్నకేశవులు, సర్పంచX లు పుష్ప, బీరప్ప, యశోద పాల్గొన్నారు.

జన్మభూమితోనే నిరుపేదలకు న్యాయం

జన్మభూమితోనే నిరుపేద ప్రజలకు న్యాయం చేకూరుతుందని రెస్కో చైర్మX పీఎస్ మునిరత్నం, ఎంపీపీ సాంబశివం, జడ్పీటీసీ రాజ్‌కుమార్ అన్నారు. బుధవారం జన్మభూమి కార్యక్రమాన్ని కుప్పం మండలంలోని మిట్టపల్లె, ఎనX .కొత్తపల్లె, గరిగచీనేపల్లెలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబం ఆర్థికంగా ఎదగడానికి రాష్ట్ర ప్రభుత్వం దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మX సత్యేంద్రశేఖర్, మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేశX , ఎంపీడీవో రామచంద్ర, తహసీల్దార్ మునినారాయణ, రాష్ట్ర కాపు సంఘ కార్యదర్శి గోపినాథ్, షాదీ మహల్ చైర్మX అన్సర్, శాంతారాం తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు

అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించడమే జన్మభూమి లక్ష్యమని సీఎం పీఎ మనోహర్ పేర్కొన్నారు. బుధవారం పెద్దభజనవాడ, కంచిబందార్లపల్లె పంచాయతీల్లో జన్మభూమి - మా ఊరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారులు, నాయకుల దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశువైద్యశాల ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మX చిన్నప్ప, చంద్రశేఖర్, మునిరాజు, బేటప్ప, హేమంబర్, బాబురావు, ఆనంద్‌కుమార్, సర్పంచX లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

వైద్యం కోసం బాలింతల ఎదురుచూపు

- మధ్యాహ్నం 12 గంటలైనా తెరవని ప్రభుత్వ ఆరోగ్యకేంద్రం
- అవస్థలు పడుతున్న రోగులు



ఆస్పత్రి వద్ద బాలింతలు

కుప్పం రూరల్, జనవరి 3 : మండలంలోని పెద్దబంగానత్తం ఆరోగ్య కేంద్రంలో రోగులకు వైద్య సేవలు సక్రమంగా అందడం లేదు. మధ్యాహ్నం 12 గంటలు దాటినా తాళాలు తీయకపోవడంతో బాలింతలు, గర్భిణులు వైద్యుల కోసం నిరీక్షించడం తప్పడం లేదు. బుధవారం కుప్పం మండలం పెద్దబంగానత్తం ఆరోగ్య ఉపకేంద్రం వద్ద బాలింతలు మధ్యాహ్నం వరకు వైద్యుల రాక కోసం వేచి ఉన్నా వైద్యులు రాకపోవడంతో నిరాశగా వెనుదిరిగారు. వైద్యం కోసం ఆసుపత్రికి వస్తే ఇలా తాళాలు వేసి ఉంటే ఎలా అని వైద్యాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు జిల్లా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి

రామకుప్పం, జనవరి 3 : స్థానిక ఆదర్శ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ప్రిన్సిపాల్ పద్మశ్రీతోపాటు మహిళా ఉపాధ్యాయులను సిబ్బంది ఘనంగా సన్మానించారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



గంగవరం జనవరి 3 : మహిళలు అన్ని రంగాల్లో రాణించి దేశాభివృద్ధికి తోడ్పడాలని శ్రీవాణి, పద్మావతి మహిళా కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కళాశాలలో సావిత్రిబాయిపూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మహిళలు ఏరంగంలోనైనా రాణిస్తారనడానికి సావిత్రిబాయిపూలే ఉదాహరణ అన్నారు. విద్యార్థినులు సావిత్రిబాయిపూలేను ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో బీసీ అధ్యక్షుడు పూసలరవి, దినేష్‌కుమార్, విద్యార్థినులు పాల్గొన్నారు.

అట్టడుగు వర్గాల అభ్యున్నతే సీఎం ధ్యేయం



బందార్లపల్లెలో మాట్లాడుతున్న మునిరత్నం

రామకుప్పం, జనవరి 3 : రాష్ట్రంలో అట్టడగు వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని రెస్కో చైర్మX మునిరత్నం, టీడీపీ మండలాధ్యక్షుడు ఆంజినేయరెడ్డి, జడ్పీటీసీ మునస్వామి తెలిపారు. బుధవారం మండల పరిధి బందార్లపల్లెలో నిర్వహించిన జన్మభూమి మా ఊరు సభలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక అసమానతలు తొలగించి, పేదరికం లేని సమాజ స్థాపనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఖాదర్‌షరీఫ్, ఎంపీడీవో శివప్రసాద్, సర్పంచX రమేష్, ఎంపీటీసీ బాబునాయక్, వైస్ ఎంపీపీ భార్గవిచిన్నికృష్ణ, నేతలు పట్రనారాయణ, చలపతి, సీతాపతి, గంట్లరెడ్డి, బాలాజీ, కుద్దూస్‌సాబ్, అనందరెడ్డి, సుబ్రమణ్యం, రవి, నందారెడ్డి, రఫీ పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యం



బంగారుపాళ్యం, జనవరి 3 : మండలంలోని కల్లూరిపల్లె, కాటప్పగారిపల్లె, బోడబండ్ల, నలగాంపల్లె, తిమ్మోజుపల్లెల్లో బుధవారం జన్మభూమి సభల సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గర్భిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఎంపీపీ సుచిత్ర, జడ్పీటీసీ కళావతి మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్పెషలాఫీసర్ నవీనX కుమార్ ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో దయానందం, తహసీల్దార్ మురళీ, మార్కెట్ కమిటీ చైర్మX జయచంద్రనాయుడు, సింగిల్‌విండో చైర్మX హేమచంద్రనాయుడు, సర్పంచులు భువనేశ్వరి, హేమలత, నాయకులు జయప్రకాష్, జనార్ధనX గౌడ్, థామస్, మహేంద్ర, నాగరాజుగౌడ్, సురేంద్రనాయుడు పాల్గొన్నారు.

నేటి నుంచి చేనేత వస్త్రాల ప్రదర్శన

కుప్పం, జనవరి 3 : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుని కుప్పం పట్టణంలో గురువారం నుంచి ఈ నెల 14వ తేదీ వరకు ఆంధ్రప్రదేశX , హస్తకళల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో లేపాక్షి - హస్తకళలు, చేనేత వస్త్రాల ప్రదర్శన, అమ్మకాలు నిర్వహించనున్నట్లు తిరుపతి లేపాక్షి హస్తకళల ఎంపోరియమ్ మేనేజర్ దేవేంద్రకుమార్ తెలిపారు. స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో గురువారం సాయంత్రం ద్రావిడ విశ్వవిద్యాలయం వీసీ సత్యనారాయణ ఈ ప్రదర్శన ప్రారంభిస్తారని చెప్పారు. నిర్మల పెయింటింగ్స్, బ్లాక్ మెటల్, బ్రాస్ వస్తువులు, బంజార ఎంబ్రాయిడ్, హైదరాబాదు ముత్యాలు, ఆభరణాలు, లెదర్ బ్యాగులు, పర్సులు, లేసు, అల్లీకలు, వెండి ఆభరణాలు, కొండపల్లి ఏటికొప్పాక చెక్క బొమ్మలు, ఉడ్‌కార్వింగ్, కలంకారి పెయింటింగులు, జూట్ బ్యాగులు, రుద్రాక్షలు, స్ఫటిక మాలలు, జనపనార వస్తువులు, వెదురు, మట్టి బొమ్మలు తదితర హస్తకళ వస్తువులు ఉంటాయన్నారు. అలాగే కొతంపల్లి, వెంకటగిరి, బెంగాలి కాటనX , మదురై, మంగళగిరి, నారాయణపేట, లక్నోచికెనX వర్క్ చీరలు, చుడీదారులు, కలంకారి పోచంపల్లి, జైపూర్, రాజస్థానX దుప్పట్లు కూడా ప్రదర్శించి విక్రయిస్తామని ఆయన పేర్కొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 7, 4


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిట్‌ఫండ్‌లు, డిపాజిట్లపై ప్రతిఫలం అందుకుంటారు. ప్రముఖులతో వేడుకల్లో పాల్గొంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. బదిలీల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యం సాధిస్తారు. బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడిగా ఉంటుంది. ఇంటికి అవసరమైన వస్తువుల రవాణాకు అనుకూలం.


మిథునరాశి: (మే21-జూన్21): చెక్కులు, విలువైన డాక్యుమెంట్లు అందుకుంటారు. స్టేషనరీ, రవాణా, బోధన, ఏజెన్సీ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.


కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ప్రియతముల కోసం విలువైన వస్తువుల కొనుగోలు చేస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామ్యాలు లాభిస్తాయి. స్నేహ పరిచయాల ఆధారంగా ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.


సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి అనుకూల సమయం. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ సంస్థలు, పరిశ్రమలు, వైద్య రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.


కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దూరంలో ఉన్న ప్రియతములు ఇల్లు చేరతారు. ప్రయాణాలు, చర్చలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సినీ, రాజకీయ, న్యాయ రంగాల వారికి ఆర్థికంగా అనుకూలిస్తుంది. ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. బంధు, మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రదర్శనలు, సభలకు అనుకూలం. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి గురించి ఆలోచిస్తారు.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉద్యోగ, వ్యాపారాలకు సంబంధించిన శుభవార్త అందుకుంటారు. సోదరీ సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. పెద్దలతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన కీలక సమాచారం లభిస్తుంది.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రయణాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు. సంకల్పం ఫలిస్తుంది. వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. పెట్టుబడులకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): బీమా వ్యవహారాలకు అనుకూలం. ఆర్థిక వ్యవహారాలపై స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. ఆత్మావలోకనం చేసుకునేందుకు తగిన సమయం. పూర్వమిత్రులను కలుసుకుంటారు. మ్యూచ్యువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలు లాభిస్తాయి.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సినీ, రాజకీయ రంగాల వారికి కొత్త పరిచయాలు లాభిస్తాయి. భాగస్వామి గురించి ఆలోచిస్తారు. లక్ష్య సాధనకు పరిచయాలు తోడ్పడతాయి. సమావేశాలు, బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులతో అనుబంధం ఏర్పడుతుంది.


మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, హోటల్, రిటైల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఆహార నియమాలు పాటిస్తారు. బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆస్పత్రులు సందర్శిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

వెనకబడ్డ టెన్త్ విద్యార్థులపై దృష్టి సారించండి

డిప్యూటీ డీఈవో విజయేంద్రరావు సూచన

చిత్తూరు(విద్య), జనవరి 3: పదవ తరగతి చదువుతున్న సి, డి-గ్రేడ్ విద్యార్థుల ప్రగతిపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని డిప్యూటీ డీఈవో విజయేంద్రరావు ఆదేశించారు. 14 ఎమ్మార్సీ కేంద్రాల పరిధిలోని ఉన్నతపాఠశాలల గణితం, ఆంగ్ల ఉపాధ్యాయులకు బుధవారం స్థానిక బాలాజీనగర్ నగరపాలక, బీఎస్‌కణ్ణన్ పాఠశాలలో ఒక్కరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షణ తరగతులను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ... గత ఏడాది టెన్త్ ఫలితాల్లో జిల్లా చివరిస్థానంలో నిలిచిందనీ, ఈమారు మంచి ఫలితాలు సాధించాలనే విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని గుర్తుచేశారు. ఇదివరకు జరిగిన పరీక్షల్లో వెనుకంజలో ఉన్న విద్యార్థులకు గుర్తించి, సబ్జెక్టుల వారీగా అదనపు తరగతుల నిర్వహణతో విద్యాప్రమాణాలను పెంపొందించాలన్నారు. ఆంగ్లం, గణిత సబ్జెక్టులపై తరచూ స్లిప్‌టెస్ట్‌లు నిర్వహించి ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా చూడాలని కోరారు. అన్ని పాఠశాలలు టెన్త్‌లో వందశాతం ఫలితాలు సాధించాలనీ, ఇందుకు టీచర్లు బాధ్యతాయుతంగా పనిచేయాల్సి ఉందని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఎంవో రమేష్, అసిస్టెంట్ ఏఎంవో లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

6న మూడు సబ్జెక్టులపై శిక్షణ...

జిల్లాలోని ప్రాథమికోన్నత పాఠశాలల్లో 6, 7, 8 తరగతులకు ఆంగ్లం, గణితం, భౌతిక శాస్త్రం బోధిస్తున్న ఉపాధ్యాయులకు ఈనెల 6వతేదీ ఒక్కరోజు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఏఎంవో రమేష్ తెలిపారు. విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించడంలో భాగంగానే నిర్దేశిత కేంద్రాలలో ఉపాధ్యాయులకు శిక్షనిస్తున్నట్లు పేర్కొన్నారు.


కార్యక్రమంలో ప్రసంగిస్తున్న డిప్యూటి డీఈవో విజయేంద్రరావు

రేపు వి.కోటలో ఉద్యోగ మేళా

చిత్తూరు కలెక్టరేట్, జనవరి 3: వి.కోట, శాంతిపురం మండలాల నిరుద్యోగులకు శుక్రవారం ఉద్యోగమేళా నిర్వహిస్తున్నట్లు డ్వామా పీడీ రవిప్రకాష్‌రెడ్డి తెలిపారు. వి.కోట ఎంపీడీవో కార్యాలయంలో జరిగే మేళాకు అపోలో ఫార్మసీ సంస్థ ప్రతినిధులు హాజరవుతారని చెప్పారు. ఫార్మసీ ట్రైనీ, ఫార్మసీ అసిస్టెంట్, ఫార్మసిస్టల నియామకానికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. ఫార్మసీ ట్రైనీ పోస్టుకు 19-30 ఏళ్లుండి, డిగ్రీ, ఇంటర్ చదివిన వారు అర్హులన్నారు. ఫార్మసీ అసిస్టెంట్ పోస్టుకు 19-35 ఏళ్లుండి, ఇంటర్, డిగ్రీ పాసైన అభ్యర్థులు అర్హులన్నారు. వీరికి 2 నుంచి పదేళ్ల అనుభవం ఉండాలనీ,ఎంపికైన వారికి నెలకు రూ.8660 నుంచి రూ.12 వేల జీతం చెల్లిస్తామన్నారు. ఫార్మసిస్ట్ పోస్టుకు 20-35 ఏళ్లుండి, డిఫార్మసీ చదివిన వారు అర్హులనీ, ఎంపికైతే రూ.10,260 జీతం ఉంటుందని చెప్పారు. అభ్యర్థులు బయోడేటా, రేషన్‌కార్డు, ఆధార్‌జిరాక్స్, విద్యార్హతల వివరాలతో రావాలన్నారు.వివరాలకు నెం. 08572-242425, 9963476019సంప్రదించాలన్నారు.

మార్కెట్ ధరలు

తిరుపతి బులియన్

24 క్యారెట్ల అపరంజి	**బంగారు**
10గ్రాముల ధర	రూ.30,520
22 క్యారెట్ల ఆర్నమెంటు	**బంగారు**
గ్రాము ధర	రూ.2,819
రిటైల్ వెండి గ్రాము ధర	రూ.42.00


మదనపల్లెలో

పట్టుగూళ్ల ధరలు

కనిష్ఠం	390.00
గరిష్ఠం	420.00
సగటు	411.38

టమోటా ధరలు

మొదటి రకం	
కనిష్ఠం	4.00
గరిష్ఠం	6.40
రెండో రకం	
కనిష్ఠం	1.60
గరిష్ఠం	3.80


కోడిగుడ్లు (నెక్)

రైతు గేటు ధర-చిత్తూరు (వందగుడ్లు)	: 353.00
చెన్నై	: 360.00

ఎంజేఆర్ క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 36 మంది విద్యార్థుల ఎంపిక


క్యాంపస్ సెలెక్షన్‌లో ఎంపికైన విద్యార్థులతో ఎంజేఆర్ కళాశాల ఛైర్మన్ వెంకటరమణారెడ్డి తదితరులు

పీలేరు టౌన్, జనవరి 3: ఎంజేఆర్ కళాశాలలో బుధవారం వివిధ కంపెనీలు నిర్వహించిన క్యాంపస్ సెలెక్షన్‌లో 36 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ఛైర్మన్ వెంకటరమణారెడ్డి తెలిపారు. కళాశాలలో ఐజీఎస్ ప్రైవేటు లిమిటెడ్, హెచ్‌జీఎస్ కంపెనీ, ఐసీఐసీఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులు క్యాంపస్ సెలెక్షన్ నిర్వహించాయి. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ మాట్లాడుతూ క్యాంపస్ సెలెక్షన్‌లో తమ కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభ చూపుతున్నారని అన్నారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల ఛైర్మన్‌తో పాటు వైస్ ఛైర్మన్ అవినాష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రాము, సలహాదారు హరినాథరెడ్డి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ద్వారకనాథరెడ్డి, అకడమిక్ ఇన్‌చార్జిలు సునీల్ అభినందించారు. ప్లేస్‌మెంటు అధికారులు సునీల్, వరప్రసాద్ పాల్గొన్నారు.

ప్రతిభకు ఎక్కడైనా విలువే

మహిళా వర్సిటీ వీసీ దుర్గాభవాని



తిరుపతి (విశ్వవిద్యాలయాలు) జనవరి 3: ప్రతిభ ఉన్న వారికి ఎక్కడైనా విలువ, అవకాశాలు ఉంటాయని మహిళా వర్సిటీ వీసీ ప్రొఫెసర్ వీరమాచనేని దుర్గాభవాని పేర్కొన్నారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం వర్సిటీ ఆడిటోరియంలో నిర్వహించిన స్మార్ట్ ఐడియా కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. మన దేశంలోని విద్యార్థులు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపును పొందుతున్నారన్నారు. అటువంటి వారిని ప్రస్తుతం చదువుకుంటున్న వారు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. సృజనాత్మకత పెంచుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయన్నారు. కాగా.. ఇటీవలే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎంపిక చేసిన వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తమ ప్రత్యేక ఆలోచనలను వ్యక్తం చేసిన వారితో ఈనెల తొమ్మిదో తేదీలోపు మరోసారి జాబితాను రూపొందిస్తారు. వీరికి త్వరలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో చూపే ప్రతిభ ఆధారంగా రూ.ఐదు లక్షల దాకా నగదు బహుమతులను అందజేస్తారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ డైరెక్టర్ ప్రొఫెసర్ కాత్యాయిని, బోస్టన్ వర్సిటీ ఎంటర్‌ప్రైనర్‌షిప్ అడ్వైజర్ ఎస్.క్రిష్, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

5న జాబ్‌క్యాట్ వాహనాల మంజూరుకు ఇంటర్వ్యూలు

ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కనకనరసారెడ్డి

చిత్తూరు, జనవరి 3: జిల్లా నిరుద్యోగ యువతకు రూ.35 లక్షల విలువైన జాబ్‌క్యాట్(రోడ్డు మరమ్మతులకు వినియోగించే) వాహనం కొనుగోలుకు రుణాలు అందిస్తున్నట్లు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కనకనరసారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంజనీరింగ్ తత్సమాన కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులు శుక్రవారం డీఆర్‌డీఏ మీటింగ్‌హాలులో జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. అభ్యర్థులు తమ విద్యార్హత సర్టిఫికెట్లు, ఆధార్, కులధ్రువీకరణ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్(ఒరిజినల్), రెండుసెట్ల జిరాక్స్ కాపీలు తీసుకు రావాలని కోరారు. సఫాయి కర్మచారీ వాహనాల మంజూరుకు ఎస్సీ లు, సఫాయి కర్మచారీలు తమ విద్యార్థత, కులధ్రువీకరణపత్రాలు, ఆధార్‌కార్డులను తీసుకు రావాలన్నారు. చెత్త తరలింపు కోసం మేజర్ పంచాయతీలకు ట్రాక్టర్లు, మైనర్ పంచాయతీలకు ఎలక్ట్రానిక్ వాహనాలను ఇస్తునట్లు చెప్పారు.

గూగుల్ మొబైల్ డెవలపర్ ఫెస్టుకు విద్యార్థి ఎంపిక


సింధూబోంస్లే

కురబలకోట, జనవరి 3: అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థి గుజరాత్ రాష్ట్రంలోని రాజకోటలో జరిగే గూగుల్ మొబైల్ డెవలపర్ ఫెస్టుకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ యువరాజ్ తెలిపారు. కళాశాలలో ఫైనలియర్ సీఎస్‌ఈ విభాగానికి చెందిన సింధూబోంస్లే అమెరికా స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీ ఇన్నోవేషన్ ఫెలోషిప్‌కు ఎంపికై అక్కడ శిక్షణా తరగతులు పొంది స్వదేశానికి వచ్చింది. కాగా విద్యార్థులు వ్యాపార వేత్తలుగా ఎదిగి అభివృద్ధి ఎలా చెందాలో దానిపై రాజ్‌కోటలో ఈనెల 11న జరిగే సదస్సులో పాల్గొననున్నారు. సదస్సులో సాంకేతిక అంశాలు, నూతన ఆలోచనా విధానాలు, విద్యార్థులు వ్యాపారవేత్తలుగా ఎలా ఎదగాలి తదితర అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. విద్యార్థి ఎంపిక కావడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, విభాగాధిపతి శక్తిగణేష్, రామ్‌కుమార్, విజయలక్ష్మీ తదితరులు అభినందించారు.

ప్రతిభకు ప్రశంసలు



సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని రాష్ట్రప్రభుత్వం రెండేళ్ల నుంచి జనవరి 3వ తేదీన నిర్వహిస్తున్న మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఈ ఏడాది విశాఖలో జరిగింది.జిల్లాకు సంబంధించిన పలువురు ఉత్తమ టీచర్లుగా అవార్డులు అందుకున్నారు.అవార్డులు అందుకుంటున్న తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట పాఠశాల ఉపాధ్యాయురాలు ఎ.ఆదిలక్ష్మి - కురబలకోట కస్తూరి బా పాఠశాల ఆంగ్లోపాధ్యాయురాలు నాగరత్నమ్మ - పెద్దమండ్యం కస్తూరి బా పాఠశాల ఉపాధ్యాయురాలు రఫియా పర్వీన్ - బి.కొత్తకోట మండలం గట్టు జడ్పీ హైస్కూల్ హెచ్ ఎం పి.శ్రీదేవి - పీలేరు సహిత విద్యాబోధకురాలు జె.శైలజ - కుప్పం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.వి.శ్రీదేవి

దేవుడి బండకు దండాలు

- శేషాచలంలో ఎర్ర స్మగ్లర్ల దైవభక్తి
- ఎర్ర చందనమే నైవేద్యం



దేవుడి బండకు పూజలు చేసిన ఎర్ర స్మగ్లర్లు

తిరుపతి (అటవీశాఖ), జనవరి 3: ఎర్రచందనం వృక్షాలను అక్రమంగా నరికే పని సాఫీగా సాగిపోవాలంటూ స్మగ్లర్లు వేడుకుంటున్నారు. శ్రీవారి మెట్టు వద్ద దేవుడి బండకు పూజలు చేశారు. మంగళవారం వేకువజామున జరిగిన కూంబింగ్‌లో ఈ విషయం వెలుగు చూసింది. చంద్రగిరి మండలం శ్రీవారిమెట్టు నుంచి ఈతగుంట విప్పమాను కాలువ ప్రాంతం. సోమవారం అర్ధరాత్రి.. దట్టమైన పొగమంచు కప్పేసింది. ఆ సమయంలో దాదాపు 60 మంది స్మగ్లర్లు అడవిలోకి చొరబడ్డారు. ఆ అటవీప్రాంతంలోని ఓ చోట వారికి దేవుడి బండ కనిపించింది. ముందస్తు ఆలోచనతో వెంటతెచ్చుకున్న పసుపు, కుంకుమ, పూలతో ఆ బండను అలంకరించారు. చిన్నచిన్న ఎర్రచందనం ముక్కలు, కొబ్బరికాయను నైవేద్యంగా సమర్పించారు. ఎలాంటి ఆటంకం లేకుండా 'పని' సాఫీగా జరిగిపోవాలని వేడుకున్నారు. అక్కడ్నుంచి ముందుకుసాగి.. పనిలో నిమగ్నమయ్యారో లేదో కొద్దిసేపటికి టాస్క్‌ఫోర్స్ సిబ్బంది అటుగా వచ్చారు. దేవుడి బండ వద్ద జరిగిన పూజాతంతును గమనించారు. స్మగ్లర్లు ఇక్కడే ఎక్కడో ఉన్నారని వెంబడించారు. దొరికనట్టే దొరికి టాస్క్‌ఫోర్సు సిబ్బందిపై రాళ్లరువ్వి దుంగలు వదిలి దొంగలు పారిపోయారు. దేవుడికి మొక్కుకోవడం వల్లే దొరక్కుండా పారిపోయామని తమిళ స్మగ్లర్లు భావిస్తూ ఉండొచ్చు. పండగ సీజన్‌లో వచ్చే ఎర్రస్మగ్లర్లు దేవుడిబండకు పూజలు చేయడం ఆనవాయితీగా ఉందని టాస్క్‌ఫోర్స్ సిబ్బంది అభిప్రాయపడుతున్నారు. అందుకనే తాము కూంబింగ్‌లో దేవుడి బండను గమనించి వెళ్తుంటామని చెప్పుకొచ్చారు.

డిగ్రీ, పీజీ పరీక్ష ఫలితాలను
త్వరగా విడుదల చేస్తాం
- ఎస్వీయూ వీసీ దామోదరం



మూల్యాంకన ప్రక్రియను పర్యవేక్షిస్తున్న దామోదరం

తిరుపతి (విశ్వవిద్యాలయాలు) జనవరి 3: ఎస్వీయూ డిగ్రీ, పీజీ పరీక్షా ఫలితాలను త్వరగా విడుదల చేస్తామని వీసీ ఆవుల దామోదరం పేర్కొన్నారు. అందుకు అవసరమైన కసరత్తు చేస్తున్నట్టు తెలిపారు. పరీక్షల విభాగంలోని జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియను బుధవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ.. మూల్యాంకనం, ఫలితాల విడుదల ప్రక్రియలను వేగంగా, పారదర్శకంగా నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. విద్యార్థులకు ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ఫలితాలను త్వరగా విడుదల చేస్తామన్నారు. అందుకోసం గతంలో కంటే భిన్నంగా గురువారం నుంచి ఉదయం ఎనిమిది నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు జవాబు పత్రాల మూల్యాంకనాన్ని చేపడతామన్నారు. విద్యార్థుల ఉన్నతి కోసమే వర్సిటీ అధికార యంత్రాంగం నిత్యం పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఈ సుధాకర్, అధికారులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్ఎంసీ బిల్లుకు ఆయుష్ వైద్యుల మద్దతు
తిరుపతిలో భారీ ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న వైద్యులు

తిరుపతి (అన్నారావు సర్కిల్), జనవరి 3: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్న ఎన్ఎంసీ (నేషనల్ మెడికల్ కౌన్సిల్) బిల్లుకు మద్దతుగా బుధవారం తిరుపతిలో ఆయుష్ వైద్యులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆయుర్వేద ఆస్పత్రి నుంచి బయల్దేరిన ర్యాలీ వాల్మీకి విగ్రహం మీదుగా తిరిగి స్విమ్స్ ఆస్పత్రి వరకు సాగింది. 'సేవ్ ఆయుష్, సపోర్ట్ ఎన్ఎంసీ బిల్' అంటూ వైద్యులు నినాదాలు చేశారు. ఏపీ ఆయుష్ డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో సంఘ కార్యదర్శి డాక్టర్ ఎస్.కేదార్‌నాథ్ ప్రసంగించారు. ఈ బిల్లు ఆమోదం పొందితే ఆయుష్ వైద్యులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. ఇప్పటికే దాదాపు మూడేళ్లుగా వైద్యుల నియామకాలు జరగలేదన్నారు. బిల్లును వ్యతిరేకిస్తే తాము రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ ర్యాలీలో డాక్టర్ జనార్దనమూర్తి, డాక్టర్ సురేష్‌కుమార్, సుమారు 200 మంది ఆయుష్ జూనియర్ వైద్యులు పాల్గొన్నారు.

దిగుబడుల పెంపులో నేల ఆరోగ్యం కీలకం

ఆర్ఏఆర్ఎస్ ఏడీఆర్ డాక్టర్ టీసీఎం నాయుడు



మట్టి నమూనా సేకరణపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

తిరుపతి రూరల్, జనవరి 3: వ్యవసాయ దిగుబడుల పెంపులో నేల ఆరోగ్యం కీలకమని ఆచార్య ఎన్జీ రంగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం తిరుపతిశాఖ అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ టీసీఎం నాయుడు స్పష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో నేల ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకుని ఉత్పాదకత పెంచుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. నాబార్డు ఆర్థిక సహకారంతో తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం (ఆర్ఏఆర్ఎస్)లో బుధవారం నేల ఆరోగ్యం-ఉత్పాదకత పెంపుపై ఎన్జీవోలు, ప్రాజెక్టు అసోసియేట్స్‌కు ఒకరోజు శిక్షణ జరిగింది. అతిథిగా వచ్చిన టీసీఎం నాయుడు మాట్లాడుతూ భూసార విశ్లేషణ, ఆధారిత ఎరువుల యాజమాన్య పద్ధతులను వివరించారు. నాబార్డు ఏజీఎం డీపీ దాస్ మాట్లాడుతూ నేల ఆరోగ్య యాజమాన్య పద్ధతులు పాటించి భూసారాన్ని మరింతగా పెంచుకోవాలన్నారు. భూసార విభాగాధిపతి డాక్టర్ టి.గిరిధరకృష్ణ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన నేలలో పండే పంటలు నాణ్యతతోపాటు మంచి పోషక విలువలు కల్గి ఉంటాయన్నారు. ఆర్ఏఆర్ఎస్ శాస్త్రవేత్త డాక్టర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ సహజ వనరుల నిర్వహణ పద్ధతులను తెలియజేశారు. ఆహార, పోషక భద్రతపై కేవీకే ఊటుకూరు ప్రతినిధి స్వర్ణలత వివరించారు. అలాగే ఎన్జీవోలకు మట్టి నమూనా సేకరణ, విశ్లేషణపై ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించారు. సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ కేవీ నాగమాధురి, డాక్టర్ మదన్‌మోహన్, ఎన్జీవోలు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 10, 11 తేదీల్లో బౌద్ధ సమ్మేళనం

తిరుపతి(తిలక్‌రోడ్), జనవరి 3: తిరుపతి సమీపం తనపల్లి క్రాస్‌లోని డి.రామానాయుడు కల్యాణమండపంలో ఫిబ్రవరి 10, 11 తేదీల్లో 8వ బౌద్ధ సమ్మేళనం నిర్వహించనున్నారు. బుద్ధ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగే ఈ సమ్మేళనంలో బౌద్ధ ధర్మం, బౌద్ధ జీవన విధానంపై బౌద్ధ భిక్షువులచే ప్రసంగం ఉంటుంది. ఈ సమ్మేళనంలో ప్రజలు పాల్గొనాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. దీనిపై ఫిబ్రవరి 9న సాయంత్రం 4 గంటలకు బాలాజీకాలనీలోని జ్యోతిరావుపూలే విగ్రహం నుంచి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో గోవిందస్వామి, దినకరమూర్తి, గుర్రప్ప, భాస్కరరావు, మునిరత్నం, ధర్మారావు పాల్గొన్నారు.

[redacted] వార్తలు

శ్రీవారి హుండీ ఆదాయం రూ.2.73 కోట్లు

తిరుమల, జనవరి 3: తిరుమలేశుడికి హుండీ ద్వారా రూ.2.73 కోట్ల ఆదాయం లభించింది. మంగళవారం వచ్చిన కానుకలను బుధవారం లెక్కించగా ఈ మేరకు ఆదాయం సమకూరినట్టు టీటీడీ అధికారులు ప్రకటించారు. కాగా, తిరుమలలోని దాతల విభాగంలో పలువురు దాతలు అన్నప్రసాదానికి రూ.2.01 లక్షలు, ఆరోగ్య వరప్రసాదినికి రూ.లక్ష, విద్యాదానానికి రూ.3 లక్షలు, గోసంరక్షణకు రూ.10 వేలు అందజేశారు.

6వరకు బీఎస్ఎన్ఎల్ ఉచిత సిమ్ మేళా

తిరుపతి (యశోదనగర్), జనవరి 3: ఈనెల ఆరో తేది వరకు 64కే/128కే నార్మల్, మైక్రో, స్మార్ట్ సిమ్‌లను నూతన వినియోగదారులకు ఉచితంగా అందిస్తామని బీఎస్ఎన్ఎల్ తిరుపతి జనరల్ మేనేజర్ న్యూటన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని బీఎస్ఎన్ఎల్ వినియోగదారుల సేవాకేంద్రాలు, బీఎస్ఎన్ఎల్ మేళా కేంద్రాల్లో సిమ్‌లు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.

రేపు డయల్ యువర్ టీటీడీ ఈవో

తిరుమల, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): ప్రతినెలా మొదటి శుక్రవారం నిర్వహించే 'డయల్ యువర్ టీటీడీ ఈవో' కార్యక్రమం ఈనెల 5న జరగనుంది. తిరుమలలోని అన్నమయ్య భవనంలో ఉదయం 8.30-9.30 గంటల మధ్య నిర్వహిస్తారు.ఈ సందర్భంగా భక్తులు 0877-2263261 నెంబరుకు ఫోన్‌చేసి సూచనలు, ఫిర్యాదులను నేరుగా టీటీడీ ఈవో అనిల్‌కుమార్‌సింఘాల్‌కు తెలియజేయవచ్చు. అలాగే, శుక్రవారం ఉదయం 10గంటలకు వచ్చే ఏడాది ఏప్రిల్ నెలకు సంబంధించి శ్రీవారి ఆర్జితసేవా టికెట్ల ఆన్‌లైన్ కోటాను విడుదల చేస్తారు.

నేడు జిల్లాలోని ఎస్పీఎఫ్ సైకిల్ యాత్ర



తిరుపతి (టీటీడీ), జనవరి 3: స్టేట్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సైకిల్ యాత్ర గురువారం జిల్లాలో ప్రవేశించనుందని టీటీడీ ఎస్పీఎఫ్ కమాండర్ రామిరెడ్డి అన్నారు. అలిపిరిలోని టీటీడీ ఎస్పీఎఫ్ కార్యాలయంలో బుధవారం ఆయన అసిస్టెంట్ కమాండర్లు శంకర్‌రావు, మనోహర్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. డిసెంబరు 27న శ్రీకాకుళం నుంచి ప్రారంభమైన సైకిల్ యాత్ర అనంతపురం వరకు సాగుతుందన్నారు. ఈ క్రమంలో గురువారం ఉదయం నెల్లూరు జిల్లా నాయుడుపేట నుంచి శ్రీకాళహస్తికి చేరుకునే ఎస్పీఎఫ్ సైకిల్ యాత్రకు విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, పోలీసులు తదితరులు ఘనంగా స్వాగతం పలుకుతారన్నారు. అనంతరం రేణిగుంటలో టీటీడీ సీవీఎస్‌వో రవికృష్ణ స్వాగతం పలికి.. వారితో పాటు రైల్వేకోడూరు వరకు సైకిల్ యాత్రలో పాల్గొంటారని ఎస్పీఎఫ్ కమాండ్ రామిరెడ్డి చెప్పారు. రేణిగుంట లోనూ సైకిల్‌యాత్రకు మన స్వాగతం పలకనున్నట్లు చెప్పారు.





శ్రీవారిపై అమ్మవార్ల తరపున పూబంతులను విసురుతున్న జీయంగార్లు

అలక చాలును.. దరిచేరరా!

తిరుమలలో రసరమ్యంగా ప్రణయ కలహోత్సవం

తిరుమల, జనవరి 3: తానేం తప్పుచేయలేదంటూ ప్రాధేయపడుతూ అమ్మవార్లను శ్రీవేంకటేశ్వరస్వామి బుజ్జగించే శృంగార భరిత సన్నివేశాలు బుధవారం రసరమ్యంగా సాగాయి. చెప్పిన మాట వినకుండా వేటకు వెళ్లి వచ్చిన శ్రీనివాసుడిపై ఆగ్రహించిన శ్రీదేవి, భూదేవి అమ్మవార్లు కోపంతో పూబంతులను విసిరేసే దృశ్యాలు భక్తుల మనసుదోచాయి. ప్రతి ఏడాది వైకుంఠ ఏకాదశి ముగిసిన ఆరో రోజు తిరుమలలో ప్రణయ కలహోత్సవం జరుగుతుంది. శ్రీవారిపై ఆగ్రహించిన అమ్మవార్ల తరపున జీయంగార్లు స్వామిపై పూబంతులను విసిరారు. బెదిరినట్టుగా స్వామివారి ఉత్సవమూర్తిని ఎత్తుకుని వాహన బేరర్లు వెనక్కు పరుగెట్టారు. తిరిగి అమ్మవార్ల వద్దకొచ్చి బుజ్జగించి, మన్నించమని కోరారు.ఈ ఉత్సవంతో ఆలయ మాడవీధుల్లో సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, ఆలయ డిప్యూటీఈవో కోదండరామారావు తదితరులు పాల్గొన్నారు.



పేదలకు చేయూతనిద్దాం

వాల్మీకిపురం, జనవరి 3: సమాజంలో ప్రతి ఒక్కరూ నిరాశ్రయులైన నిరుపేదలకు చేయూతనిచ్చి ఆదుకోవాలని మల్లయ్యకొండ మాజీ చైర్మన్ కనుగొండ మద్దిరెడ్డి పేర్కొన్నారు. బుధ వారం చౌడేశ్వరిదేవి వృద్ధాశ్రమంలో తన కుమారుడు గౌతమ్‌రెడ్డి జన్మదినం సందర్భంగా వృద్ధులకు పండ్లు, రొట్టెలు, దుస్తులు పంపిణీ, అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.

సమస్యలు గుర్తించేందుకే జన్మభూమి

జన్మభూమి- మాఊరు గ్రామసభలో ఎమ్మెల్యే శంకర్



ములకలచెరువు మండలం చౌడసముద్రంలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్థులు



గుర్రంకొండ మండలం శెట్టివారిపల్లెలో మరుగుదొడ్ల, భూసమస్యలపై నిలదీస్తున్న ప్రజలు



పీటీఎం మండలం బూర్లపల్లె గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

పెద్దతిప్పసముద్రం, జనవరి 3: గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని సమస్యలను గుర్తించి శాశ్వతంగా పరిష్కరించేందుకే 'జన్మభూమి- మాఊరు ' కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు నాయుడు తీసుకువచ్చారని ఎమ్మెల్యే శంకర్ పేర్కొన్నారు. పీటీఎం మండలంలోని బూర్లపల్లె, తుమ్మరకుంట గ్రామాల్లో జరిగిన జన్మభూమి గ్రామసభల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గంలో రూ.1500కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఒక్క నియోజకవర్గానికి ఇంత పెద్దమొత్తంలో నిధులు తీసుకురావడం కోసం తాను పడ్డ శ్రమను ప్రజలు గుర్తించాలని కోరారు. అనంతరం లబ్దిదారులకు కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. అలాగే ఐసీడీఎస్, వైద్య సిబ్బంది ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి అమృత హస్తం ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కృష్ణారెడ్డి, జడ్పీటీసీ ఈశ్వర్, ప్రత్యేకాహ్వానితులు కొండా సిద్ధార్థ, తహసీల్దార్ హనుమంతు, ఎంపీడీవో పద్మారాణి, స్పెషలాఫీసర్ భాస్కర్‌రెడ్డి, శ్రీనాథరెడ్డి, సర్పంచులు ఈశ్వరమ్మ, వెంకటరమణారెడ్డి, ఆనందరెడ్డి, సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ములకలచెరువు మండలం చౌడసముద్రంలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జడ్పీటీసీ శంకర్, ఎంపీపీ ఆశాబీ పింఛన్లు, రేషన్ కార్డులు పంపిణీ చేశారు. గ్రామంలో రెండేళ్ల క్రితం అధికారులు మరుగుదొడ్ల నిర్మాణానికి మార్కింగ్ ఇవ్వడంతో 40 కుటుంబాలు మరుగుదొడ్లు నిర్మించుకున్నామని, అయితే ఇప్పటి వరకు బిల్లులు మంజూరుకాలేదని గ్రామస్తులు అధికారులను నిలదీశారు. కార్యక్రమంలో స్పెషలాఫీసర్ అబ్దుల్‌సలాం, సర్పంచ్ రెడ్డెప్ప, ఎంపీటీసీ షేక్ మహీర, మాజీ ఎంపీపీ సిగి నరసింహులు, నాయకులు చాంద్‌బాషా, సుధాకర్‌నాయుడు, శేఖర్‌నాయుడు, తిరుపాల్, ప్రత్యేకాహ్వానితులు కాలేషా, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గుర్రంకొండ మండలంలోని శెట్టివారిపల్లె, టి.రాచపల్లె గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తులు అధికారులను నిలదీశారు. జన్మభూమి-మాఊరు రెండో రోజు బుధవారం శెట్టివారిపల్లె, టి.రాచపల్లెలో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు రెవెన్యూ సమస్యలు, మరుగుదొడ్ల బిల్లులు చెల్లిపులో జాప్యం చేస్తున్నారని అధికారులను నిలదీశారు. టి.రాచపల్లె గ్రామంలో అర్హత ఉన్న ఎస్సీ వితంతువులకు ఏళ్ళ గడుస్తున్నా పింఛన్లు మంజూరు చేయలేదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవిచంద్రన్, సూపరింటెండెంట్ దివాకర్‌రెడ్డి, జడ్పీటీసీ రెడ్డిరాజు, సర్పంచ్ శ్రీదేవి, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పెద్దమండ్యం మండలం బండ్రేవు, ముసలికుంట గ్రామాల్లో జన్మభూమి సభ నిర్వహించారు. జన్మభూమిని ఉపయోగించుకోవాలని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బండ్రేవు సర్పంచి వేమయ్య, ముసలికుంట సర్పంచి భారతిలు పేర్కొన్నారు. పెద్దమండ్యం-తంబళ్లపల్లె మార్గంలో ఆర్టీసీ బస్సులు నడపాలని, . ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ ద్వారా కాలనీల్లో సీసీరోడ్లు నిర్మించాలని గ్రామస్తులు అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో స్పెషలాఫీసర్ ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ లక్ష్మీపతి, తహసీల్దార్ మహేశ్వరిబాయిలు ఎస్ఐ శంకరమల్లయ్య, ఏపీఎం సాంబశివ, టీడీపీ అధ్యక్షుడు సిద్ధవరం ప్రసాద్, ఇన్‌ఛార్జి అధికారులు ఎంపీడీవో శ్రీధర్‌రావు, ట్రాన్స్‌కో ఏఈ రామ్మూర్తినాయక్, డాక్టర్ మహినూర్, పశువైద్యాధికారి జగన్‌మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకిపురం మండలం నగిరిమడుగు, బూడిదవేడు గ్రామాల్లో జన్మభూమి-మా ఊరు గ్రామసభలను నిర్వహించారు. నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులనుత హసీల్దార్ ప్రమీల లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి గన్నేనాయక్, ఏవో మురళి, ఏఈ సదాశివరెడ్డి, ఆర్ఐ ఫిరోజ్, సూపరింటెండెంట్ షబ్బీర్‌అహ్మద్, సర్పంచులు ప్రభావతి, సునందమ్మ, మాజీ ఎంపీపీ వల్లిగట్ల వెంకటరమణ, టీడీపీ నాయకులు గాంధీపేట రమణ, కృష్ణారెడ్డి, సురేషకుమార్‌రెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం



కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

వాల్మీకిపురం, జనవరి 3: పునర్వసు నక్షత్రం సందర్భంగా వాల్మీకిపురం పట్టాభి రామాలయంలో బుధవారం కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉదయం మూల వరులకు అభిషేకం, అర్చన, ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం సీతారాములను నూతన వధూవరులుగా అలంకరించి ఆలయంలోని కల్యాణ వేదికపై మంగళవాయిద్యాలు, వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ కల్యాణం కమనీయంగా సాగింది. అనంతరం కల్యాణంలో పాల్గొన్న దంపతులకు స్వామివారి వస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అధికారి సాయికృష్ణ, అర్చకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఎస్టీయూ డైరీ ఆవిష్కరణ



డైరీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శంకర్

పెద్దతిప్పసముద్రం, జనవరి 3: ఎస్టీయూ మండల శాఖ రూపొందించిన నూతన సంవత్సర డైరీని ఎమ్మెల్యే శంకర్ చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలు తమ సంక్షేమంతో పాటు పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు లక్ష్మీనారాయణ, అశోక్‌రెడ్డి, ఎల్‌సీ రమణ, మధుకర్, రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

హత్యాయత్నంపై కేసు నమోదు

బి.కొత్తకోట, జనవరి 3: యువకుడిపై జరిగిన హత్యాయత్నంకు సంబంధించి నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మల్లికార్జున తెలిపారు. డిసెంబర్ 31న జమీర్ అనే వ్యక్తిపై అంజాద్ గొడవపడ్డాడని అది మనసులో ఉంచుకుని జనవరి 1న స్థానిక సంతబజారులో జమీర్‌పై అంజాద్ కొడవలితో హత్యాయత్నానికి పాల్పడ్డారని చెప్పారు. జమీర్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్ఐచెప్పారు. అయితే తనను అన్యాయంగా హింసిస్తున్నారని పోలీసులపై మదనపల్లె కోర్టులో అంజాద్ ఫిర్యాదు చేశాడు. కేసు నుంచి తప్పించుకునేందుకు డ్రామాలు ఆడుతున్నాడని ఎస్ఐ తెలిపారు.

సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో పనిచేద్దాం



బి. కొత్తకోటలో సావిత్రిబాయి పూలే జయంతి

బి.కొత్తకోట, జనవరి 3: సామాజిక సేవలో సావిత్రిబాయి పూలే చూపిన స్ఫూర్తితో పనిచేద్దామని మండలంలోని బుచ్చిరెడ్డిగారిపల్లె క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు ఢిల్లీ ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దే శంలో మొట్ట మొదటి సారిగా బాలికల కోసం పాఠశాలను ఏర్పాటు చేసిన ఘనత సావిత్రిబాయి పూలేకి దక్కిందన్నారు.కార్యక్రమంలో క్లస్టర్ జాయింట్ సెక్రటరీ శంకర, ఉపాధ్యాయురాళ్లు సరస్వతమ్మ, నాగమణి, విజయలక్ష్మీ, నీలిమ, లక్ష్మీ, రెడ్డిరాధిక, ప్రధానోపాధ్యాయులు రెడ్డెప్పరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రమణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తంబళ్లపల్లె కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఫోర్డ్స్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఫోర్డ్స్ కన్వీనర్ నరసింహులు మాట్లాడుతూ ఆనాటి సమాజపు కట్టుబాట్లను, బ్రాహ్మణ సంప్రదాయాలను దిక్కరించి మహిళలు చదువుకుని ఎదగాలని చాటిచెప్పిన దీరవనిత సావిత్రిబాయి పూలేగా వర్ణించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆంజలి, కుమారి, రాణెమ్మ, పోర్డుసంస్థ సిబ్బంది రమణ, రెడ్డెమ్మ, అనిత, సంపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

బ్రెయిన్ ట్యూమర్‌తో యువకుడి మృతి



అనిల్‌కుమార్ (ఫైల్‌ఫొటో)

వాల్మీకిపురం, జనవరి 3: బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతూ ఇంజనీరింగ్ చదివిన ఓ యువకుడు మంగళవారం మృతిచెందాడు. వాల్మీకిపురం మండలం ఎర్రావాండ్లపల్లెకు చెందిన భాస్కర్, సుజాతల కుమారుడు అనీల్‌కుమార్ బీటెక్ చదివాడు. తండ్రి రాళ్లు కొడుతూ కుమారుడిని చదివించాడు. ఇక ఉద్యోగానికి వెళతాడనుకున్న సమయంలో ఏడాది క్రితం అనారోగ్యానికి గురికాగా స్విమ్స్‌లో వైద్యులు బ్రెయిన్ టూమర్‌గా తేల్చారు. పరిస్థితి విషమించడంతో ఇంటి వద్దే వెంటిలేటర్లపై మూడునెలల పాటు కంటికి రెప్పలా కాపాడుకున్నారు.మంగళవారం ప్రాణాలు వదిలాడు. దీంతో తల్లిదండ్రులు కన్నీటిపర్యంతమయ్యారు.

మూడు చౌకదుకాణలపై మెట్రాలజీ కేసుల నమోదు

మదనపల్లె టౌన్, జనవరి 3: మదనపల్లె పట్టణంలోని మూడు చౌకదుకాణాలపై మెట్రాలజి కేసులు నమోదు చేసినట్లు తూనికలు, కొలతలశాఖ ఇన్స్‌పెక్టర్ రవీంద్ర చెప్పారు. బుధవారం పట్టణంలోని చౌకదుకాణాల్లో తూనికలు, కొలతలశాఖ ఆధ్వర్యంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించామన్నారు. ఇందులో భాగంగా మూడు చౌకదుకాణాల్లో 20 కిలోల తూకాలకు 900గ్రాములు తక్కువగా వున్నట్లు గుర్తించామన్నారు. ఈ మూడు దుకాణాల యజమానులకు నోటీసులు ఇచ్చి, కేసులు నమోదు చేశామన్నారు. నిబంధనల మేరకు దుకాణాలు, పెట్రోల్‌బంకులు తప్పనిసరిగా తూనికలు, కొలతలు వుండేలా చర్యలు తీసుకోవాలని ఇన్స్‌పెక్టర్ రవీంద్ర కోరారు. ఆయన వెంట సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రన్న కానుకల పంపిణీ



కానుకలను అందజేస్తున్న టీడీపీ నేత సురేంద్రయాదవ్

కురబలకోట: అంగళ్లు పంచాయతీ నందిరెడ్డిగారిపల్లెలో చంద్రన్న కానుకలను టీడీపీ మండల అధ్యక్షుడు సురేంద్ర యాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమన్నారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేకాహ్వానితుడు కోమకోటి ప్రసాదరావు, మాజీఎంపీపీ తిమ్మరాయుడు, మండల మహిళా అధ్యక్షురాలు డిష్‌కుమారి తదితరులు పాల్గొన్నారు.



దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఎస్సీ వర్గీకరణ చేయాలంటూ రిలే నిరాహారదీక్ష

పిచ్చాటూరు, జనవరి 3: ఎస్సీ వర్గీకరణ చేయాలంటూ ఎమ్మార్పీఎస్ గోపి మాదిగ ఆధ్వర్యంలో బుధవారం పిచ్చాటూరు తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు రిలే నిరాహారదీక్ష కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగలను మోసం చేసి గద్దెనెక్కిన కేసీఆర్, చంద్రబాబు, మోదీలకు తగిన బుద్ధి చెపుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాతయ్య మాదిగ, ప్రసాద్, సాలమ్మ పాల్గొన్నారు.

రాజకీయాలకతీతంగా అభివృద్ధి : ఎమ్మెల్యే ఆదిత్య







సత్యవేడులో ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే ఆదిత్య-నగరిలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ముద్దుకృష్ణమ- పులికుంద్రంలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

సత్యవేడు, జనవరి 3: పార్టీలకతీతంగా నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే తలారి ఆదిత్య తెలిపారు. మండలంలోని ఇరుగుళం, మల్లవారి పాళెం పడమర, కొల్లడం గ్రామాల్లో బుధవారం జరిగిన జన్మభూమి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. బస్సు సౌకర్యం కల్పించాలని, ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూమిని రక్షించాలని గ్రామస్తులు కోరారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ సుందరరామిరెడ్డి, ఎంపీపీ మస్తాన్, నియోజకవర్గ పరిశీలకుడు బాలకిశోర్, డివిజన్ ప్రత్యేకాధికారి విజయకుమార్, మండల ప్రత్యేకాధికారి విజయభాస్కర్, ఎంపీడీవో జ్ఞానేశ్వర్, తహసీల్దార్ శ్రీనివాసులు, మండల టీడీపీ అధ్యక్షుడు పరమశివం, సింగిల్ విండో చైర్మన్ బాలసుబ్రహ్మణ్యంరెడ్డి, సర్పంచ్ లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

ముందే వచ్చిన సంక్రాంతి శోభ : ఎమ్మెల్యే ఆదిత్య

పిచ్చాటూరు, జనవరి 3: జన్మభూమి కార్యక్రమంతో ప్రతి గ్రామాల్లో సంక్రాంతి శోభనెలకొందని ఎమ్మెల్యే ఆదిత్య అన్నారు. నాగలాపురం మండలంలోని కడివేడు, బీర కుప్పంలో సభలు నిర్వహించారు. కడివేడులో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు, మహిళ, యువత సంక్షేమా నికి ప్రభుత్వం అంకితమైందన్నారు. పింఛన్లు, రేషన్ కార్డులు, చంద్రన్న కానుకలు అందజేశారు. కడివేడులో పశు వైద్య శిబిరాన్ని పశు వైద్యాధికారి మురళీకృష్ణ నిర్వ హించారు. అనంతరం విద్యార్థులకు ఆట, పాటల పోటీలు నిర్వహించి బహుమతులందజేశారు. ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ లక్ష్మీపతి, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజల అవసరాలను తీర్చడమే లక్ష్యం : ఎమ్మెల్సీ

నగరి, జనవరి 3: ప్రజల అవసరాలను గుర్తించి తీర్చడమే జన్మభూమి ఉద్దేశమని ఎమ్మెల్సీ ముద్దుకృష్ణమనాయుడు అన్నారు. నగరి పట్టణంలోని 3,4,5 వార్డుల్లో, మండలంలోని నంబాకం గ్రామంలో జరిగిన సభల్లో ఆయన పాల్గొన్నారు నగరి నియోజకవర్గానికి అదనంగా మరో వెయ్యి ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేపించానన్నారు. మున్సిపాలిటీలో 825 మందికి అపార్ట్‌మెంట్లలో ఇళ్లు నిర్మించనున్నామన్నారు. కార్యక్రమాల్లో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి పాకారాజ, ఎంపీపీ మీర, జడ్పీటీసీ వెంకటరత్నం, రూరల్‌బ్యాంకు చైర్మన్ సురేష్, మున్సిపాలిటీ జన్మభూమి కమిటీ సభ్యులు బి.డి.భాస్కర్, మునికృష్ణారెడ్డి, గుణశేఖర్, లత, మునికళ, కౌన్సిలర్లు రేవతి, లత, బాలన్, బాబురెడ్డి, కమిషనర్ సాంబశివరావు, పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యం

విజయపురం.జనవరి3: గెలిచినా ఓడినా ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నానని ఎమ్మెల్సీ ముద్దుకృష్ణమనాయుడు పేర్కొన్నారు. నారపరాజుకండ్రిగలో ఆయన పాల్గొన్నారు. సరి హద్దుప్రాంతం గ్రావెల్, ఇసుక తమిళనాడుకు తరలించకూడ దని అధికారులను హెచ్చరించారు. అనంతరం సంక్రాంతి కానుక, పింఛను పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాగంగా మల్లారెడ్డికండ్రిగ, శ్రీహరిపురం గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామసభకు వైసీపీ నేతలు బాయ్‌కాట్ చేశారు. శ్రీహరి పురంలో అధికార పార్టీ నేతలే గ్రామసభకు దూరంగా ఉండడం విశేషం. కార్యక్రమంలో ఎంపీపీ రాజేశ్వరమ్మ, జడ్పీటీసీ వసంత, సింగిల్‌విండో అధ్యక్షుడు నారపరాజు, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ శివలింగం, ప్రత్యేకాధికారి దామోదర్‌నాయుడు, ఎంపీడీవో బాలగణేష్, తహసీల్దార్ వెంకటరమణ, వైద్యాధికారి గుణశేఖర్, వ్యవసాయాధికారి పుష్పావతి, పశువైద్యాధికారి జానకి, మండల విద్యాశాఖాధికారి ఆంజనేయులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఏఈలు చంద్రబాబు(ట్రాన్స్‌కో), లోకేశ్వర్‌రెడ్డి(ఇరిగేషన్), గణేష్‌రావ్(హౌసింగ్), సర్పంచ్ గోవిందరాజులు, మండల టీడీపీ అధ్యక్షుడు దశరథ రాజు, మాజీ అధ్యక్షుడు మణిరాజు, ఉపాధ్యక్షుడు మునికృష్ణా, కార్యదర్శి నాగభూషణంయాదవ్, కోఆప్టెడ్ మెంబరు ఏయుమలైపాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారం

పిచ్చాటూరు, జనవరి 3: గ్రామాల్లో సమస్యలు పరిష్కార మవుతున్నాయని ఎంపీపీ మధుబాల, జడ్పీటీసీ సుమాంజలి తెలిపారు. మండలంలోని కారూరు, పులికుంద్రం, అప్పలరాజుకండ్రిగ గ్రామాల్లో జరిగిన సభల్లో వారు మాట్లాడారు. మహిళ లకు రూ.9వేల కోట్ల రుణమాఫీ చేశామన్నారు. సంక్రాంతి కానుకలు, పింఛన్లు, రేషన్ కార్డులు, రుణమాఫీ పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఎంపీడీవో ఉషాసుందరి, సర్పంచ్ లు జయలకృష్ణ, ఆర్ముగం పాల్గొన్నారు.



కేబీఆర్ పురంలో మహిళలకు రేషన్ కార్డులు, చంద్రన్న కానుకలు అందజేస్తున్న ఎంపీపీ, తహసిల్దార్



తిరుమలకుప్పంలో పరిశీలిస్తున్న ఎంపీపీ గంజిమాధవయ్య

ప్రజా సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి

నింద్ర, జనవరి 3: ప్రజా సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి అని నగరి నియోజకవర్గ ప్రత్యేకాధికారి విజయ కుమార్ అన్నారు. మండలంలోని కొప్పేడు, ఐఆర్ కండ్రిగ పంచాయతీల్లో సర్పంచ్ లు అనిల్, రమేష్ అధ్యక్షతన సభలు జరిగాయి. ఈ సభలో ఆయన పాల్గొన్నారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలు, రైతురుణమాఫీ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దశరథవాసు, జన్మభూమి కమిటీ సభ్యులు తంగరాజ్, సుబ్బారావు, వడివేలురెడ్డి, రవినాయుడు, గణేష్‌యాదవ్, అర్బుదరత్నం, జగన్, మండల ప్రత్యేకాధికారి రమేష్‌రాజు, ఎంపీడీవో మోహనవర్మ, తహసిల్దార్ బాబు, ఏవో యామిని పాల్గొన్నారు.

నగరి ఎస్ఐగా మునస్వామి

నగరి, జనవరి 3: నగరి పోలీ స్స్టేషన్ నూతన ఎస్ ఐగా మునస్వామి బుధవారం బాధ్యతలు స్వీకరించార. ఈయన చిత్తూరు నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇది వరకు ఇక్కడ పనిచేసిన ఎస్ఐ విక్రమ్ గుడిపాల పోలీస్‌స్టేషన్ కు బదిలయ్యారు.



సభలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ శాంతి

జన్మభూమి సభకు మున్సిపల్ చైర్‌పర్సన్ బాయ్‌కట్

నగరి: ప్రజలకు ఉపయోగపడని జన్మభూమి కార్యక్రమాలకు పాల్గొనడం వృథా అని అందుచేత తాను బాయ్‌కట్ చేస్తున్నట్టు నగరి మున్సిపల్ చైర్‌పర్సన్ శాంతి అన్నారు. బుధవారం నగరి మున్సిపాలిటీ 3వ వార్డు జన్మభూమి గ్రామసభకు చైర్‌పర్సన్ వచ్చి కొంతసేపు కింద నుంచే మాట్లాడి వెళ్లిపోయారు. ప్రధానంగా రాత్రికి రాత్రే జన్మభూమి కమిటీలను మార్చడంపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వం న్యాయం చేయాలంటూ కమిషనర్, సీఐలకు వినతి పత్రాలు ఇచ్చి వెళ్లిపోయారు. రాష్ట్ర టీడీపీ కార్యదర్శి పాకారాజ, జన్మభూమి కమిటీ సభ్యులు భాస్కర్, మునికృష్ణారెడ్డి, గుణశేఖర్, బాబురెడ్డి మాట్లాడారు. ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత చైర్‌పర్సన్ కు లేదని వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. అసెంబ్లీనే బాయ్‌కట్ చేసిన వారికి జన్మభూమి సభలను బాయ్‌కట్ చేయడం కొత్తేమీ కాదని సభ్యులు ఆరోపించారు.

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

నగరి, జనవరి 3: నగరిలోని బాలికల హైస్కూలులో బుధవారం సావిత్రిబాయిపూలే జయంతిని పురస్కరించుకుని మహిళా ఉపాధ్యాయులకు సన్మానం జరిగింది. ఎంఈవో శ్రీదేవి మాట్లాడుతూ మొదటి మహిళా ఉపాధ్యాయునిగా సావిత్రిబాయ్‌పూలే విశిష్ట సేవలందించారని కొనియాడారు. ఉపాధ్యాయులు పద్మలత, రాణి, సాయిగీతలను ఘనంగా సత్కరించారు. హెచ్ ఎంలు నమఃశివాయం, కుప్పరాజు పాల్గొన్నారు.



నగరిలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈవో శ్రీదేవి

భారత మహిళా విద్యకు నాంది

పిచ్చాటూరు, జనవరి 3: నేడు అన్ని రంగాల్లో రాణిస్తున్న భారత మహిళా విద్యకు నాడు సావిత్రిబాయ్ పూలే పునాది వేశారని ఎస్ఎస్ పురం పాఠశాల హెచ్ఎం ఆనందన్ పేర్కొన్నారు. మహబలిపురం బీచ్ ఒక రోజు విద్యా విజ్ఞాన యాత్ర బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇసుకలో రూపొందించిన పూలే సైకత శిల్పం ఆకట్టుకుంది. విద్యార్థులు అధిక సంఖ్యలో వివరించారు.

నింద్ర బాలిక ప్రాథమిక పాఠశాలలో

నింద్ర: నింద్ర బాలిక ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయిపూలేనకు నివాళులర్పించారు. కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర యువజన కార్యదర్శి శ్యాంలాల్, నింద్ర సర్పంచ్ రేవతి, జిల్లా మహిళా కార్యదర్శి మేరీజయరాం తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

అన్నప్రాసన చేసిన జేసీ గిరీషా

కార్వేటినగరం, జనవరి 3: మండలంలోని కేఎంపురం గ్రామంలో ఏడు నెలలు పూర్తయిన చిన్నారులకు జేసీ గిరిషా అన్నప్రాసన బుధవారం చేశారు. పాఠశాలలో మొక్కలు నాటారు. సీడీపీవో వినతశ్రీ, జీడీనెల్లూరు నియోజక వర్గ టీడీపీ ఇన్‌ఛార్జి హరికృష్ణ, జడ్పీటీసీ సభ్యురాలు గీతాయాదవ్,సర్పంచ్ జ్యోతి పాల్గొన్నారు.

కైలాసనాథుడి సేవలో ఐజీ కాంతారావు

నారాయణవనం, జనవరి 3: కైలాసకోనలోని కైలాసనాథుడిని టాస్క్‌ఫోర్స్ ఐజీ కాంతారావు బుధవారం దర్శిం చుకున్నారు. ఈ సందర్భంగా పవిత్ర జలపాతంలో నీటిని చల్లుకుని స్వామివారి సేవలో పాల్గొనగా అర్చకులు సాదర స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట అరణ్యకండ్రిగ సర్పంచ్ ఉమ, కందస్వామినాయుడు, వైస్ సర్పంచ్ విజయకుమార్, బాలిరెడ్డి పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



సత్యవేడు, జనవరి 3: మండలంలోని ఎస్టీయూ క్యాలెండర్, డైరీలు స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఎంఈవో రవి ఆవిష్కరించారు. ఏపీటీఎఫ్, యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘ నాయకులు కుప్పయ్య, సుబ్రహ్మణ్యంరాజు, గురునాథం, ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ కోటీశ్వరం, జిల్లా కౌన్సిలర్లు వెంకటేశ్వరులు, రాజేష్ కుమార్, గౌరవాధ్యక్షుడు వి.చం ద్రశేఖర్, అధ్యక్షుడు మునిమోహన్, కార్యదర్శి సుబ్రహ్మణ్యం, కోశాధికారి వెంకటేశులు, మండల కన్వీనర్ చెంగయ్య, గోకుల్‌కృష్ణ పాల్గొన్నారు.

సంక్రాంతి కానుక పంపిణీ



కానుకలు పంపిణీ చేస్తున్న పాకారాజ

నగరి, జనవరి 3: పుదుపేటలో చంద్రన్న సంక్రాంతి కానుకలను రాష్ట్ర టీడీపీ కార్యదర్శి పాకారాజ బుధవారం పంపిణీ చేశారు. వార్డు కౌన్సిలర్ వాసు పాల్గొన్నారు. నగరిపేటలో ప్రజలకు కొత్త రేషన్ కార్డులు వార్డు కౌన్సిలర్ లత, టీడీపీ నాయకుడు చలపతి పంపిణీ చేశారు.

కరాటేలో సత్తాచాటిన మదనపల్లె విద్యార్థులు

మదనపల్లె టౌన్, జనవరి 3: ముంబైలో ఆలిండియా కరాటే సంఘం ఆధ్వర్యంలో జరిగిన కరాటే పోటీల్లో పట్టణానికి చెందిన బాష్యం, కేశవరెడ్డి విద్యార్థులు సత్తాచాటారు.10 మంది పతకాలు సాధించారు.వీరిలో భరత్ స్వర్ణపతకం, భగత్, నిఖిల్‌సాయి వెండి పతకాలు, రాహిల్, తేజేష్‌కుమార్, జ్ఞానేందర్, మాదేష్, బాబాజాన్, ప్రణీత్‌లు కాంస్య పతకాలు సాధించారు. విద్యార్థులను స్కూల్ ప్రిన్సిపాళ్లు దుర్గాప్రసాద్, శ్రీదేవిలు అభినందించారు.





మదనపల్లెలో చంద్రన్నకానుకలను పంపిణీ చేస్తున్న టీడీపీ నేతలు దొమ్మలపాటి రమేష్, మాజీ ఎమ్మెల్సీ బి.నరేష్‌కుమార్‌రెడ్డి తదితరులు



నిమ్మనపల్లె మండలం వెంగంవారిపల్లెలో కొత్త రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే తిప్పారెడ్డి, టీడీపీ నాయకులు

అర్హులందరికీ పక్కాగృహాలు

» జన్మభూమి- మాఊరు గ్రామసభలో టీడీపీ నేతలు

మదనపల్లె క్రైం/నిమ్మనపల్లె జనవరి 3: రెండు సంవత్సరాల్లో అర్హులైన ప్రతి కుటుంబానికి పక్కాగృహం మంజూరు చేస్తామని మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, మాజీ ఎమ్మెల్సీ బి.నరేష్‌కుమార్‌రెడ్డిలు పేర్కొన్నారు. జన్మభూమి మా ఊరు కార్యాక్రమంలో భాగంగా రెండో రోజు పట్టణంలోని 5, 6, 8వ వార్డుల్లో సభలు నిర్వహించారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ జె.భవానీప్రసాద్ అధ్యక్షతన సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అర్హులకు సంక్షేమపథకాలు అందేలా చూస్తామన్నారు. ఒకసారి జన్మభూమిలో ఇచ్చిన అర్జీలు ఆన్‌లైన్‌లో ఉంటాయన్నారు. మాజీ ఎమ్మెల్సీ బి.నరేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ 14వ ఆర్థిక సంఘం కింద సబ్‌ప్లాన్ నిధులు మురికివాడల్లో ఖర్చుచేస్తున్నట్లు చెప్పారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఏర్పాటుచేసిన పురసేవ యాప్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ భవానీప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికలు ప్రజలకు చదివి వినిపించారు. అలాగే 6వ వార్డు బాపూజీపార్కు సమీపంలో, 8వ వార్డు సుభాష్‌రోడ్డు ఎక్స్‌టెన్షన్‌లో జన్మభూమి సభలు నిర్వహించారు. 8వ వార్డులో ఎన్వీఆర్‌పార్కులో ట్యాంక్ నిర్మాణంపై కోర్టులో స్టేతీసుకురావడంతో తనపై మున్సిపల్ అధికారులు కక్షసాధింపు చర్యలకు పాల్పడుతూ తన ఇంటి ట్యాప్ కనెక్షన్ తొలగించేందుకు సిబ్బందిని పంపారని ఆరోపిస్తూ గుత్తా హరికృష్ణ జన్మభూమి సభ ముందు ధర్నా చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ భవానీప్రసాద్, ఎస్ఐ క్రిష్ణయ్యలు హరికృష్ణతో మాట్లాడి ఫిట్టర్‌తో క్షమాపణ చెప్పడంతో వివాదం సద్దుమణిగింది. 8వ వార్డులో హౌసింగ్ కోసం పెద్దసంఖ్యలో ప్రజలు అర్జీలు అందజేశారు. అయితే దరఖాస్తులు తీసుకునేందుకు సంబంధిత అధికారులు లేకపోవడంతో అర్జీలు అక్కడే ఉండిపోయాయి. విషయం తెలుసుకున్న వార్డు కౌన్సిలర్ జయమ్మ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లి అర్జీలను మున్సిపల్ కార్యాలయంలో అందజేశారు. అనంతరం లబ్దిదారులకు రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాతి, చంద్రన్న బీమాను లబ్ధిదారులకు మాజీ ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు భావన, జయమ్మ, టీడీపీ నాయకులు పులి మోహన్, శ్రీరామ విద్యాసాగర్, చలపతి, అండే శివప్రసాద్, పూల మురళి, దాదాపీర్, డాక్టర్ అనుపమ, మున్సిపల్ డీఈ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నిమ్మనపల్లె మండలం వెంగంవారిపల్లె, అగ్రహారం పంచాయతీల్లో జన్మభూమి-మా ఊరు గ్రామసభలు నిర్వహించారు. సభలో పాల్గొన్న ఎమ్మెల్యే తిప్పారెడ్డి మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం లోటు బడ్జెట్‌లో ఉన్నా చెప్పిన హామీలను నెరవేర్చిందని, టీడీపీ పాలనలో అర్హులైన ప్రతి కుటుంబానికి లబ్ది చేకూరుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, రుకియాబేగం, లక్ష్మీప్రసన్న, ఎంపీపీ పారిజాత, జడ్పీటీసీ సుజాత, జిల్లా కోఆప్షన్ సభ్యులు సుధాకర్‌రావు, ఏఎంసీ చైర్మన్ గుర్రప్పనాయుడు, నాయకులు బాబురెడ్డి, మల్లికార్జున, రెడ్డెప్పరెడ్డి, మునిరత్నం, శ్రీనివాసులు, చెంగ్రాయుడు, ట్రాన్స్‌కో డీఈ విజయభాస్కర్ నాయుడు, ఎంపీడీవో గంగయ్య, అధికారులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

రెడ్డి సంఘం క్యాలెండర్ల ఆవిష్కరణ



ఆవిష్కరిస్తున్న కనుగొండ మద్దిరెడ్డి, కంభం నాగభూషణ్‌రెడ్డి

మదనపల్లె క్రైం, జనవరి 3: రెడ్డినాడు నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆ సంఘ అఖిల భారత ఉపాధ్యక్షుడు కనుగొండ మద్దిరెడ్డి, మదనపల్లె రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంభం నాగభూషణ్‌రెడ్డిలు బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సి.తిమ్మారెడ్డి, వేమనారాయణరెడ్డి, సాంబశివారెడ్డి, సిద్దారెడ్డి, సుధాకర్‌రెడ్డి, అంకిరె డ్డి, శివరామిరెడ్డి, జయచంద్రారె డ్డి, రామ్మోహన్ రెడ్డి, సుబ్బారె డ్డి, దామోదర్‌రెడ్డి, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ గ్రామాల్లో 500 దేవాలయాలు



సమావేశంలో మాట్లాడుతున్న కోట సునిల్

మదనపల్లె క్రైం జనవరి3: తిరుమల తిరుపతి దేవస్థానం ఆర్థిక సహకారంతో రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, మత్స్యకారుల గ్రామాల్లో 500 దేవాలయాల నిర్మాణాలు జరుగుతున్నట్లు హిందూధర్మ పరిరక్షణ ట్రస్ట్ నెల్లూరు జిల్లా కోఆర్డినేటర్ కోట సునిల్ పేర్కొన్నారు. సొసైటీ కాలనీలోని రామాలయంలో బుధవారం నిర్మాణ బృందాల జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 48 ఆలమాల పనులు జరుగుతున్నాయని, 18 ఆలయాలు నిర్మాణాలు పూర్తిచేసుకుని విగ్రహా ప్రతిష్ఠ పూర్తి చేసుకున్నట్లు చెప్పారు. కాణిపాకం కేంద్రంలో ప్రతి నెలా 5నుంచి 15వరకు ఉచితంగా భజన శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో త్రిశూలపాణి, కె.రెడ్డెప్ప, రెడ్డెప్పరావు, రాజేష్ పాల్గొన్నారు.

మందకృష్ణ అరెస్ట్‌ను నిరసిస్తూ రిలేదీక్షలు

మదనపల్లె టౌన్, జనవరి 3: గాంధేయ మార్గంలో దీక్షలు చేస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరేటి వాసు ఆధ్వర్యంలో రిలేదీక్షలు నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణ సాధించుకునేంత వరకు పోరాటం ఆపమన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ మనోహర్, నాయకులు ప్రసాద్, ఆనంద్, వై.రాజా, చంద్రశేఖర్, శ్రీరాములు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

కోరేగామ్‌లో దాడులు ఆటవికం

మదనపల్టె టౌన్, జనవరి3: ఆధునిక సమాజంలో నివసిస్తూ కోరేగామ్ ప్రాంతంలోని మహర్ యోధుల విజయోత్సవ స్థూపం వద్ద జరుగుతున్న ఉత్సవాలపై అగ్రవర్ణాలు దాడులు చేయడం ఆటవిక చర్యని బాస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పీటీఎం శివప్రసాద్ విమర్శించారు. బుధవారం స్థానిక బెంగళూరు రోడ్డులోని న్యూ అంబేద్కర్ సర్కిల్ వద్ద బాస్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.

సినిమాగైడ్

మదనపల్లె

ఏఎస్ఆర్	: ఎంసీఏ మిడిల్‌క్లాస్ అబ్బాయి
ఎంఎస్ఆర్	: ప్రాజెక్టు-2
సిద్ధార్థ	: హల్లో
మినీసిద్ధార్థ	: టైగర్ జిందగి హై
శ్రీకృష్ణ	: 2 కంట్రిస్
సాయిచిత్ర	: ఒక్క క్షణం
రవి	: ఎంసీఏ మిడిల్‌క్లాస్ అబ్బాయి
సునిల్	: జ్యుమాంజీ వెల్‌కమ్ టు జంగిల్

మహిళల అభ్యున్నతికి సావిత్రిబాయి పూలే కృషి



ములకలచెరువు కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో సావిత్రిబాయిపూలేకు ఉపాధ్యాయుల నివాళి



మదనపల్లెలో సావిత్రిబాయి పూలేకు నివాళులర్పిస్తున్న బాస్ నాయకులు

మదనపల్లె టౌన్/ములకలచెరువు/నిమ్మనపల్లె జనవరి 3: అణగారిపోతున్న మహిళల అభ్యున్నతికి సావిత్రిబాయి పూలే విశేష కృషి చేశారని, బాస్ మహిళా విభాగం అధ్యక్షురాలు వరలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం బెంగళూరు రోడ్డులోని కాలనీగేట్ వద్ద సావిత్రిబాయి పూలే 187వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరలక్ష్మి మాట్లాడుతూ అప్పట్లో మహిళలు చదువుకోవడానికి వెనుకడుగు వేస్తున్న తరుణంలో, ఒక ఉపాధ్యాయురాలిగా సావిత్రి ఉద్యమ అడుగులు వేశారన్నారు. దేశంలో తొలి మహిళా విశ్వ విద్యాలయం ఏర్పాటు చేయకముందే 1848లో పూలే దంపతులు తొలి బాలికల పాఠశాలను ఏర్పాటు చేశారన్నారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలు బాలికల చదువుకు మరింత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం వుందన్నారు. మహిళలు విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గంగులమ్మ, రెడ్డెమ్మ, రమణమ్మ, స్వాతి, బాస్ నాయకులు గిరి, వెంకటరమణ, నాగరాజులు పాల్గొన్నారు.

» ములకలచెరువు కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో బుధవారం సావిత్రీబాయి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. యూటీఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులర్పించి ఆమె జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు అజంతుల్లా, రమేష్, మహ్మద్‌రఫీ, ఉపాధ్యాయులు నిర్మల, సుజాత, సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

» సావిత్రిబాయిపూలేను ఆదర్శంగా తీసుకుని ఉపాధ్యాయులు మెరుగైన విద్యను అందించాలని నిమ్మనపల్లె, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అనంత చౌడప్ప పేర్కొన్నారు. బుధవారం స్థానిక మోడల్ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సావిత్రిబాయి పూలే జయంతిని జరుపుకున్నారు. ఆయన మాట్లాడుతూ తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి పూలే సంస్కరణలను తెచ్చిందన్నారు.

టెన్త్‌లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

పుత్తూరు రూరల్, జనవరి 3: పదో తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత శాతం సాధించడానికి ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులను డీవైఈవో పంకజాక్షి ఆదేశించారు. గణితం, ఆంగ్లం అధ్యాపకులకు స్థానిక జడ్పీ పాఠశాలలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో ఆమె బుధవారం మాట్లాడారు. కోర్సు డైరెక్టర్ సురేష్, క్లస్టర్ రిసోర్స్ హెచ్‌ఎం గీతాకుమారి, రిసోర్స్‌పర్సన్ శోభనాదేవి, నాగయ్య, ప్రభాకర్‌వర్మ, అరుణ పాల్గొన్నారు.



ఉపాధ్యాయులకు సూచనలిస్తున్న డీవైఈవో పంకజాక్షి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : జడ్పీ చైర్‌పర్సన్






ఎస్‌ఆర్ పురంలో రుణమాఫీ పత్రాలను పంపిణీ చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ గిర్వాణి, టీడీపీ ఇన్‌చార్జి హరికృష్ణ -6వ వార్డు సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ముద్దుకృష్ణమనాయుడు- కార్వేటినగరం మండలం కేఎంపురం జన్మభూమి గ్రామసభలో సంక్రాంతి కానుకను అందిస్తున్న జేసీ గిరీషా- 3పీటీఆర్6: కేబీఆర్ పురంలో మాట్లాడుతున్న డీఎఫ్‌వో జగన్నాథసింగ్

శ్రీరంగరాజపురం, జనవరి 3: అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జడ్పీ చైర్‌పర్సన్ గిర్వాణి, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి హరికృష్ణ అన్నారు. బుధవారం ఎస్‌ఆర్ పురం మండలం పద్మాపురంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. రుణ మాఫీ పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ ఇన్‌చార్జి హరికృష్ణ, మండల అధ్యక్షుడు రుద్రప్పనాయుడు, జడ్పీటీసీ విజయకుమార్, సర్పంచ్ సంఘ అధ్యక్షుడు గుండయ్య, తహసిల్దార్ వెంకటలక్ష్మమ్మ, హౌసింగ్ డీఈ వెంకటేశ్వరులు, ఎంపీడీవో ఉమావాణి, వైద్యాధికారి శ్రీలత, టీడీపీ నాయకులు జయశంకర్‌నాయుడు, రాజశేఖర్‌నాయుడు, చంద్రారెడ్డి, జయరాంనాయుడు, సోము, వెంకటేష్, సర్పంచ్ లు ప్రేమ, జానకిరామయ్య, సుందరంబాబు, ఎస్ఐ వాసంతి పాల్గొన్నారు.

పుల్లూరు జన్మభూమిలో గొడవలు

శ్రీరంగరాజపురం: పుల్లూరు గ్రామానికి చెందిన జన్మభూమి కమిటీ మెంబరు వెంకటాచలం ఎంపీడీవో ఉమావాణి అధికారిగా ప్రవర్తించలేదని రాజకీయ నాయకురాలుగా చలామని చేస్తున్నారని గ్రామస్థులు, టీడీపీ కార్యకర్తలు నిలదీశారు. పోలీసులు జోక్యం చేసుకోవడంతో జన్మభూమిని నిర్వహించారు.

మరుగుదొడ్డి నిర్మించకుంటేనే సంక్షేమ పథకాలు-జేసీ

కార్వేటినగరం, జనవరి : మరుగుదొడ్డి నిర్మించుకుంటేనే సంక్షేమ పథకాలు ఇస్తామని జేసీ గిరీషా చెప్పారు. కేఎంపురం సభలో జేసీ మాట్లాడుతూ.. వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోకుంటే రేషన్, పింఛన్ కట్ చేస్తామన్నారు. సంక్రాంతి కానుకను పంపిణీ చేశారు. హౌసింగ్ పీడీ ధనంజయుడు, ఎంపీపీ జనార్దనరాజు, జడ్పీటీసీ గీతాయాదవ్, జీడీనెల్లూరు నియోజక వర్గ టీడీపీ ఇన్‌ఛార్జి హరికృష్ణ, సర్పంచ్ కుప్పయ్య, ఎంపీటీసీ సభ్యురాలు సరస్వతి, ఎంపీడీవో వెంకటరత్నమ్మ, తహసిల్దార్ జరీనా, సీడీపీవో వినతశ్రీ,టీడీపీ నాయకులు నాగేశ్వరరాజు, ఈవీ చందు పాల్గొన్నారు.

ఆదర్శ మున్సిపాలిటీగా తీర్దిదిద్దుతాం : ఎమ్మెల్సీ

పుత్తూరు, జనవరి 3: పుత్తూరు మున్సిపాలిటీని రాష్ట్రంలో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్సీ ముద్దుకృష్ణమనాయుడు తెలిపారు. స్థానిక ఆరో వార్డులో బుధవారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రోడ్లు, డ్రైనేజీలు, రోడ్లు, శాశ్వత తాగునీటికి రూ.170 కోట్లు మంజూరు కానున్నాయని వెల్లడించారు. అనంతరం సీమంతాలు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ యుగంధర్, మాజీ చైర్మన్ కరుణాకరన్ , మండల టీడీపీ అధ్యక్షుడు గణేష్, కార్యదర్శి షణ్ముగరెడ్డి, జేబీ కమిటీ సభ్యులు ధనపాల్, శంకర్, కమిషనర్ శ్రీహరిబాబు, తహసీల్దార్ వెంకటేశ్వరులు, ఐసీడీఎస్ పర్యవేక్షకులు ఇందిరాప్రియదర్శిని, రోజారమణి పాల్గొన్నారు.

జన్మభూమి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

పుత్తూరు, జనవరి 3: జన్మభూమి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఎఫ్‌వో జగన్నాథసింగ్ సూచించారు. కేబీఆర్ పురంలో జరిగిన సభలో ఆయన పాల్గొన్నారు. ఎంపీపీ గంజిమాధవయ్య, ఎంపీడీవో నిర్మలాదేవి, తహసీల్దార్ వెంకటేశ్వరులు, సీఐ కొండయ్య, ఎస్ఐ హనుమంతప్ప, పీహెచ్‌సీ చైర్మన్ మోహన్ రాజు, సింగిల్‌విండో అధ్యక్షుడు శేఖర్‌నాయుడు, ఉద్యానవనశాఖ అధికారి హరికృష్ణారెడ్డి, హౌసింగ్ ఏఈ దామోధరరాజు, వ్యవసాయాధికారిణి శ్రీలక్ష్మి, జేబీ కమిటీ సభ్యులు మహేష్, జయశేఖర్ పాల్గొన్నారు.

టీడీపీ హయాంలోనే అభివృద్ధి : ముద్దుకృష్ణమ

వడమాలపేట, జనవరి 3: టీడీపీ ప్రభుత్వంలోనే జరిగిందని ఎమ్మెల్సీ ముద్దుకృష్ణమనాయుడు చెప్పారు. పాదిరేడు సభలో ఆయన పాల్గొన్నారు. ప్రత్యేకాధికారి డీఎఫ్‌వో జగన్నాథసింగ్, నోడల్ అధికారి ఈశ్వరరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు దాము యాదవ్, సర్పంచ్ లు హేమాద్రినాయుడు, వళ్లెమ్మ, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు ధనంజయలునాయుడు, నాయకులు గణపతి, కృష్ణమనాయుడు, మురళీఆచారి, బాబు, రామస్వామి, అంకమనాయుడు, మునికృష్ణ, సుబ్రహ్మణ్యం నాయుడు, రవిరెడ్డి, ఎస్ఐ నాగేంద్రబాబు, ఎంపీడీవో శ్రీలక్ష్మి, వెలుగు ఏపీఎం సుబ్బారెడ్డి, తహసిల్దార్ గుర్రప్ప పాల్గొన్నారు.

పేదలందరికీ సంక్షేమ పథకాలు

వెదురుకుప్పం, జనవరి 3: అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే సీఎం లక్ష్యమని జిల్లా టీడీపీ కార్యదర్శి, ఎంపీటీసీల సంఘం జిల్లా కార్యదర్శి పి.మోహన మురళి చెప్పారు. సంతబైలు, జక్కిదొన,మారేపల్లెలో సభలు జరిగాయి. మారేపల్లెలో జరిగిన గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. జక్కిదొన పశువైద్య ఉప కేంద్రానికి పశు వైద్య లైవ్‌యాక్టివిటిస్ట్ రాజన్ విధులకు డుమ్మా కొడుతున్నాడని ఎంపీడీవో రాజశేఖరరెడ్డికి ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎంపీడీవో సభ నుంచే జేడీ డాక్టర్ ఎస్. వెంకట్రావుకు ఫోన్‌లో సమస్య చెప్పడంతో బదిలీ వేటు లేదా సస్పెన్షన్ చేస్తామని చెప్పడంతో జనం శాంతించారు. తహసిల్దార్ భారతి, ఏపీఎం నరసింహులు,సర్పంచ్‌లు అన్నురాశి, శ్రీదేవి, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పి.రమేష్‌రెడి పాల్గొన్నారు.

జన్మభూమి కమిటీ లేకుండా సమావేశమా...?

నారాయణవనం, జనవరి 3: గ్రామ జన్మభూమి కమిటీ లేకుండా జన్మభూమి కార్యక్రమమా.. అంటూ జన్మభూమి కమిటీ మెంబరు బాలిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని నైనారు కండ్రిగ, తుంబూరు గ్రామాల్లో సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ న్మభూమి కమిటీని విస్మరించి సమావేశాన్ని నిర్వహించడం అన్యాయమన్నారు. అనంతరం నైనారు కండ్రిగ గ్రామస్తులు సుమారు 20 మం దికి రేషన్ కార్డులు లేవన్నారు. ఎంపిపి భక్తవ త్సలం, నైనారు కండ్రిగ వైస్ సర్పంచ్ మధు, తుంబూరు సర్పంచ్ పరందామయ్య, వైస్ సర్పంచ్ పురుషోత్తం, ఎంపీటీసీ మంగమ్మ, సుబ్రహ్మణ్యం, స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఎంపీ డీవో గంగాభవాని, తహసీల్దార్ ఇంద్రసేన, జన్మభూమి కమిటీ సభ్యుడు గిరిబాబు, నాయకులు మోహన్ రాజు పాల్గొన్నారు.



పాదిరేడులో సంక్రాంతి కానుకలిస్తున్న ముద్దుకృష్ణమ



పుల్లూరులో ఎంపీడీవోని నిలదీస్తున్న వెంకటాచలం



మారేపల్లెలో ప్రసంగిస్తున్న ఎంపీటీసీల సంఘం జిల్లా కార్యదర్శి మోహనమురళి

కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలి



ధర్నా చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు

పుత్తూరు, జనవరి 3: విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలంటూ బుధవారం అంబేద్కర్ సర్కిల్‌లో ధర్నా నిర్వహించారు. ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు కాశిబాబు ఈనెల 27న నిరవదిక సమ్మె చేస్తామమని హెచ్చరించారు. డీఈ సురేంద్రనాయుడుకు వినతిపత్రం అందజేశారు. జిల్లా కన్వీనర్ సుధాకర్, నాయకుడు శివప్రసాద్, రజని, గురుమూర్తి, మునిరామయ్య, ఆదిశేఖర్, మురళి పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

సావిత్రిబాయి పూలే ఆదర్శం

పుత్తూరు, జనవరి 3: భారత దేశంలోని తొలి ఉపాధ్యాయుని అగ్రకుల పెత్తనాన్ని కుల వివక్షతను ఎదుర్కొన్న పోరాట యోధురాలు సావిత్రిబాయిపూలేను ఆదర్శంగా తీసుకుని బాలికలు విద్యనభ్యసించాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి నాగరాజు పిలుపు నిచ్చారు. సావిత్రిబాయ్‌పూలే జయంతి వేడుకలు స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. అందరికి చదువు కోసం మహిళలకు సమాన హక్కుల కోసం సావిత్రిబాయ్‌పూలే నిరంతరం పోరాటం చేశారని కొనియాడారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు వెంకటేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్టీయూ నాయకులు

నారాయణవనం, జనవరి 3: ఎస్టీయూ క్యాలెండర్‌ను, డైరీని బుధవారం ఎంపీపీ భక్తవత్సలం, సంఘ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన కార్యక్రమంలో హెచ్‌ఎం రాజమ్మ, ఎస్టీయూ నాయకులు వెంకట్రాయులశెట్టి, దొరై మురగన్ , పార్థసారథి నాయుడు, మోహన్ , దేవరాజులు, జయప్రకాష్, కుమారి, ఉషారాణి, పుష్ప పాల్గొన్నారు.

చౌక ధరల దుకాణం ప్రారంభం

నారాయణవనం, జనవరి 3: 2వ వార్డులో నూతన చౌక ధర దుకాణాన్ని మండల టీడీపీ కన్వీనర్ గిరిబాబు బుధవారం ప్రారంభించారు. 2వ వార్డుకి శాశ్వతంగా డీలరుని నియమించడంతో ఈ దుకాణాన్ని బుధవారం ప్రారంభించారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు శివకుమార్, డీసీ శేఖర్ పాల్గొన్నారు.

సంక్రాంతి కానుక పంపిణీ

నారాయణవనం, జనవరి 3: మండల కేంద్రంలోని దిగువగాండ్ల వీధిలోని సూపర్‌బజార్‌లో సంక్రాంతి కానుకలను మాజీ నెట్‌క్యాప్ చైర్మన్ ఏకాంబరం, సర్పంచ్ రవికుమార్‌లు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సంక్రాంతి కానుకలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోపాల్, డీలరు ఎలకాటూరు శేఖర్ పాల్గొన్నారు.

సినిమా గైడ్

పుత్తూరు

శాంతి:	ఎంసీఏ
విష్ణుమహల్:	హలో
శ్రీనివాస:	2 కంట్రీస్

పీలేరు

పీలేరు - కలికిరి - కలకడ - కేవీపల్లె
పులిచెర్ల - చిన్నగొట్టిగల్లు - ఎర్రావారిపాళెం

చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ

పీలేరు టౌన్, జనవరి 3: పీలేరు మండలం రేగళ్లలో బుధవారం చంద్రన్న సంక్రాంతి కానుకలను టీడీపీ మండల అధ్యక్షుడు కేశవర్ధన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జయరామిరెడ్డి, సురేంద్రరెడ్డి, ఎహసానుల్లా, గంగయ్య, నాగార్జున, రియాజ్, నరేష్‌రెడ్డి, వెంకటాద్రి, లడ్డూజాఫర్, రవి తదితరులు పాల్గొన్నారు.



సంక్షిప్తంగా...

మాతమ్మ ఆలయానికి నగదు వితరణ



రొంపిచెర్ల : రొంపిచెర్ల మండలంలోని రెడ్డివారిపల్లె మాతమ్మ ఆలయ అభివృద్ధికి సర్పంచు చింతపర్తి రాధ వెంకటరమణారెడ్డి దంపతులు రూ. 10వేలు నగదు వితరణగా రెడ్డివారిపల్లె దళితవాడలోని మహిళలకు బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో గుడి, బడి ఉంటే ఆ గ్రామం అభివృద్ధి చెందుతుందని అన్నారు. శ్రీనాథపురం కాలనీలోని ప్రాథమిక పాఠశాలకు టీవీ అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ కన్వీనర్ ఓబులేశ్వరరెడ్డి, ఎంపీపీ ప్రేమలతమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యాసామాగ్రి పంపిణీ

భాకరాపేట, జనవరి 3: చిన్నగొట్టిగల్లు ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు జనసేవ సంస్థ అధ్యక్షుడు భానుచంద్ర విద్యాసామాగ్రిని పంపిణీ చేశారు. బుధవారం వసతిగృహంలో వార్డెన్ నాగేంద్రబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని , క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షుడు పాండు, సభ్యులు నాగరాజు, రెడ్డి, దాము, వేముకుమార్, హరి, మోహన్, మునిరాజ పాల్గొన్నారు.

మహిళ అంత్యక్రియలకు చంద్రన్నబీమా సాయం

కలకడ, జనవరి 3: చంద్రన్న బీమా ద్వారా మహిళ చనిపోయిన 8 గంటల్లోనే అంత్యక్రియలకు సాయమందింది. మండలంలోని గంగాపురం పంచాయతీ కత్తివారిపల్లెకి చెందిన వేదవతి బుధవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె చంద్రన్నబీమా చేసుకోవడంతో జిల్లా సమాఖ్య కాల్ సెంటర్ టోల్‌ఫ్రీ నంబరుకు ఫోన్ చేశారు. అక్కడి నుంచి వచ్చిన సమాచారం మేరకు ఏపీఎం ఖిజర్ బీమా మిత్ర ఖాతా నుంచి రూ. 5 వేలు డ్రా చేయించారు. ఈ మొత్తాన్ని ఎంపీపీ శ్యామల, జడ్పీటీసీ తిరుపతినాయుడు, సర్పంచు కోటా రామచంద్రనాయుడులు గంగాపురం గ్రామసభలో మృతురాలు కుమారుడు ఓబులరెడ్డికి అందజేశారు.

సినిమా గైడ్

షకూర్	ఎంసీఏ
ఎస్వీ మహల్	హలో
ఎస్వీ డీలక్స్	2 కంట్రీస్
అజంతా	ఒక్కక్షణం

జన్మభూమితోనే సమస్యల పరిష్కారం



పీలేరులో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటపల్లె బాబురెడ్డి



పులిచెర్ల మండలంలో గ్రామసభలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

పీలేరు టౌన్/కల్లూరు/కలకడ/కలికిరి, జనవరి 3: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి -మా ఊరు కార్యక్రమంతో గ్రామ, వ్యక్తిగత సమస్యలు పరిష్కారమవుతున్నాయని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటపల్లె బాబురెడ్డి , పీలేరు నియోజకవర్గ టీడీపీ మాజీ ఇన్‌చార్జి ఇక్బాల్‌అహ్మద్‌ఖాన్ అన్నారు. బుధవారం పీలేరు మండలం అగ్రహారం, పులిచెర్ల మండలం పాళెం, పాతపేట, కలకడ మండలం గంగాపురం, ఎర్రకోటపల్లె, కలికిరి మండలం మహల్, ఎర్రావారిపాళెం మండలం యల్లమంద, ఉస్తికాయలపెంట పంచాయతీల్లో జన్మభూమి -మాఊరు గ్రామసభలు నిర్వహించారు. ఈ గ్రామసభల్లో రేషన్‌కార్డులు, పింఛన్లు, ఉపకార వేతనాలు, వడ్డీలేని రుణాలు, చంద్రన్న బీమా చెక్కులను పంపిణీ చేశారు. ఈ గ్రామసభల్లో పీలేరు మండలంలో సర్పంచు నాగయ్య, ఎంపీడీవో వసుంధర, తహసీల్దార్ మునిప్రకాశం, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాసులు, ఏపీఎం తిరుమల మధుసూధన్, సీడీపీవో ప్రదీప, వెటర్నరీ వైద్యాధికారి రామచంద్రారెడ్డి, ఆయుర్వేద వైద్యురాలు శైజల, టీడీపీ మండల అధ్యక్షుడు కేశవర్ధన్, నాయకులు లడ్డూజాఫర్, సుబ్రహ్మణ్యం, స్పోర్ట్స్ మల్లి, రవి, వైద్య సిబ్బంది ఆనంద, దీపిక, ఉమాదేవి, మల్లీశ్వరి, పులిచెర్ల మండలంలో ఎంపీడీవో సౌభాగ్యం, ప్రత్యేకాధికారి రాజశేఖర్, తహసీల్దార్ లక్ష్మీనరసయ్య, ఎంఈవో సిద్దరామయ్య, ఎస్ఐ విశ్వనాధనాయుడు, హౌసింగ్ ఏఈ త్యాగరాజు, ఏపీఎం గురునాథరెడ్డి, సర్పంచు షబానా, ఏవో హరిప్రసాద్‌రెడ్డి, దేవాదాయశాఖ అధికారి ప్రకాష్ , అటవీశాఖాధికారి హేమావతి, టీడీపీ నాయకులు రామనాథంనాయుడు, మండల టీడీపీ అధ్యక్షుడు కృష్ణమూర్తినాయుడు, కార్యదర్శి లోకేశ్ , మండల జన్మభూమి కమిటీ సభ్యుడు వెంకటరమణ, ఏఎంసీ ఉపాధ్యక్షుడు శ్రీనివాసులునాయుడు, కార్యదర్శి రెడ్డప్ప ఆచారి, వీఆర్వోలు ముబారక్, చెంగల్రాయులు, కలకడ మండలంలో సర్పంచు కోట రామచంద్రనాయుడు, ప్రత్యేకాధికారి గోపిచంద్, ఎంపీపీ శ్యామల, జడ్పీటీసీ తిరుపతినాయుడు, ఎంపీడీవో ధనలక్ష్మీ , మండల పార్టీ అధ్యక్షుడు మద్దిపట్ల వెంకటరమణనాయుడు, టీడీపీ నాయకులు కోట వెంకటరమణనాయుడు, సింగిల్‌విండో అధ్యక్షుడు ప్రభాకర్‌నాయుడు, ప్రత్యేకాధికారి సుభాషిణి, డీటీ నిర్మలాదేవి, అధికారులు, కలికిరిలో సర్పంచు ఖాజాహుస్సేన్, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌అహ్మద్, జడ్పీటీసీ మాలతి, మండల కో-ఆప్షన్ సభ్యుడు మహమ్మద్‌అలీ, మండల టీడీపీ అధ్యక్షుడు నిజాముద్దీన్, మున్వర్, ఎంపీడీవో ఇందిర, తహసీల్దార్ నటరాజ, ఎర్రావారిపాళెం మండలంలో ఎంపీడీవో మురళి, తహసీల్దార్ శిరీష , ఎంఈవో వెంకటబాలసుబ్రహ్మణ్యం, టీడీపీ కన్వీనర్లు శివరామిరెడ్డి, మధుసూదన్, ప్రసాద్, నాయకులు లక్ష్మీపతినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి



సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో ఎమ్మెల్సీ శ్రీనివాసులురెడ్డి తదితరులు

పీలేరు టౌన్, జనవరి 3: పీలేరులో బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం సావిత్రిబాయి పూలే జయం తి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చిన్నరెడ్డప్ప, పీలేరు డివిజన్ అధ్యక్షుడు నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కార్యదర్శి దేవి, సంఘ నాయకులు రమ, చంద్రయ్య, నాగేశ్వరరావు, వెంకటరమణ, రమణ, కృష్ణయ్య, సురేష్, సుబ్బన్న పాల్గొన్నారు. పీలేరు బాలిక ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం జయమ్మ ఆధ్వర్యంలో సావిత్రిబాయి జయంతి నిర్వహించారు. ముఖ్య అతిథి ఎమ్మెల్సీ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ చదువు ఒకటే ఈ సమాజాన్ని మార్చగలదని పేర్కొన్న వ్యక్తి సావిత్రిబాయి పూలే అన్నారు.

జగన్ పాదయాత్రకు తరలిన వైసీపీ శ్రేణులు



పీలేరు కో-ఆప్షన్ సభ్యుడు హబీబ్ బాషా ఆధ్వర్యంలో పాదయాత్రకు తరలుతున్న పీలేరు వైసీపీ శ్రేణులు

పీలేరు టౌన్, జనవరి3: జగన్ నిర్వహిస్తున్న ప్రజాసంకల్ప యాత్రకు సంఘీభావంగా పీలేరు వైసీపీ శ్రేణులు బుధవారం పెద్దఎత్తున తరలి వెళ్లాయి. పీలేరు మండల కో-ఆప్షన్ సభ్యుడు హబీబ్ బాష ఆధ్వర్యంలో ఎంపీపీ హరిత పట్టణంలోని వైసీపీ శ్రేణుల్ని సమాయత్తపరిచి పాదయాత్ర ప్రారంభమైన చింతపర్తి తీసుకెళ్లారు. వైసీపీ ప్రకటించిన 'నవరత్నాలు' పథకాలు ముద్రించిన చీరల్ని కో-ఆప్షన్ సభ్యుడు హబీబ్ స్వంత ఖర్చుతో తెప్పించారు. ఈ చీరలు ధరించిన మహిళలు పాదయాత్రలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పెద్దోడు, కుచ్చు, అల్లాబక్ష, జెట్టి మణి, మార్కెండేయ, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సీఎం టీవీ సందేశం



టీవీ ద్వారా సీఎం సందేశాన్ని వింటున్న గ్రామస్తులు

కల్లూరు, జనవరి 3: జన్మభూమి -మాఊరు కార్యక్రమంలో భాగంగా బుధవారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు టీవీ ద్వారా సందేశాన్ని వినిపించారు. పులిచెర్ల మండలం ఎల్లంకివారిపల్లెలో జన్మభూమి -మాఊరు కార్యక్రమ అధికారిణి ఈవోపీఆర్‌ఆర్‌డీ రాజేశ్వరి గ్రామస్తులకు టీవీ ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. ముఖ్యమంత్రి తమ సందేశంలో రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రగతి, నవ్యాంధ్రలో పరిశ్రమల స్థాపనకు పెట్టుబడులు, అమరావతి నిర్మాణం, కాపు, మైనారిటీ, బ్రాహ్మణ కార్పొరేషన్ల ద్వారా అందిస్తున్న పథకాలు, ఎస్సీ, ఎస్టీలకు చేయూత తదితర వాటిపై సమగ్రంగా వివరించారు. మొట్టమొదటిసారిగా జన్మభూమి గ్రామసభలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు టీవీ ద్వారా సందేశాన్ని ఇవ్వడం అందరినీ ఆకట్టుకున్నది.

సైన్సు ఒలింపియాడ్‌కు విద్యార్థుల ఎంపిక



సైన్సు ఒలింపియాడ్‌కు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్ చంద్రశేఖర్

పీలేరు టౌన్, జనవరి 3: స్థానిక నారాయణ పాఠశాల నాల్గో తరగతి విద్యార్థులు ఏడుగురు నేషనల్ సైన్సు ఒలింపియాడ్ ద్వితీయ శ్రేణి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ తెలిపారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు హరిణి, జోషితారెడ్డి, అనిశా, సౌరజ్‌రెడ్డి, రుత్విక్‌రెడ్డి, ఫయాజ్‌వసీమ్‌లు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్‌తోఓ పాటు డీజీఎం కొండల్రావు, డీన్ శ్రీనివాసులు, ఏజీఎం రమణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ నూర్‌వున్నీసా, ఏవో శివశంకర్, సైన్సు ఉపాధ్యాయురాలు ఫామీద, ఉపాధ్యాయులు అభినందించారు.

మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయం

రొంపిచెర్ల, జనవరి 3: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వం మహిళా సాధికారతే ధ్యేయంగా పనిచేస్తున్నదని పుంగనూరు నియోజకవర్గ ప్రత్యేకాధికారి ప్రభాకర్‌రావు, ఎంపీపీ చల్లా ప్రేమలతమ్మ అన్నారు. బుధవారం మండలంలోని పెద్దగొట్టిగల్లు ప్రాథమిక పాఠశాల వద్ద సర్పంచు సి. రాధ అధ్యక్షతన జన్మభూమి గ్రామసభ జరిగింది. ఎంపీపీ మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం, పెళ్లి కానుక, చంద్రన్నబీమా, స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి సీఎం కృషి ఎనలేనిదన్నారు. డీపీవో ప్రభాకర్‌రావు మాట్లాడుతూ జన్మభూమి గ్రామసభకు అధికారులు తగిన సమాచారంతో వచ్చి ప్రజలకు తెలియజేయాలన్నారు. అనంతరం సంక్రాంతి కానుక , రేషన్‌కార్డులు, పింఛన్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రవిబాబు, తహసీల్దార్ వెంకటకృష్ణుడు, ఎంపీడీవో ఉమాలక్ష్మి, ఇంజనీర్లు జీవీ రమణ, రామకృష్ణనాయక్, మధుసూదన్, జ్యోతిశ్వర, ఏడీఏ శ్రీలత, వైద్యాధికారులు తబ్రీజ్‌బాషా, రాజ, ఎస్ఐ నాగార్జునరెడ్డి పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి

ఏర్పేడు - బుచ్చినాయుడుకండ్రిగ - వరదయ్యపాళెం - కేవీబీపురం - తొట్టంబేడు



కందాడలో సీఎం సందేశాన్ని చూస్తున్న ప్రజలు

పంచాయతీలు అభివృద్ధి చెందాలి

ఏర్పేడు, జనవరి 3: గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందాలన్నదే సీఎం చంద్రబాబు సందేశం అని ఈవోపీఆర్డీ నీలకంఠేశ్వర రెడ్డి, రెవెన్యూ అధికారులు సూచించారు.రెండవరోజు జన్మభూమి కార్యక్రమంలో ఏర్పేడు మండలంలోని అన్ని పంచాయతీల్లో సీఎం సందేశాన్ని టీవీల ద్వారా ప్రదర్శించారు.అంజిమేడులో రెవెన్యూ అధికారి రమేష్, అముడూరులో వీఆర్వో దొరస్వామి,చింతలపాళెంలో వీఆర్వో రమాకాంతస్వామి, కందాడ లో వీఆర్వో విజయభాస్కర్ ప్రజలకు సీఎం సందేశాన్ని వినిపించారు.

సంక్షిప్తం

ఘనంగా పౌష్టికాహార వారోత్సవాలు



పౌష్టికాహారాన్ని అందిస్తున్న కార్యకర్తలు

ఏర్పేడు, జనవరి 3: మండలంలోని అన్ని అంగX వాడీ కేంద్రాల్లో కార్యకర్తలు బుధవారం పౌష్టికాహార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు అంగX వాడీ కార్యకర్తలు ఆయా కేంద్రాల పరిధిలోని గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. జంగాలపల్లె, నాగంపల్లె, మర్రిమందలో చిన్నారులకు అన్నప్రాసన, గర్భిణులకు సీమంతాలు చేశారు. వికృతమాల అంగX వాడీ కేంద్రంలో సర్పంచX మునిరాజా హేమాక్షి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వాహించారు.

మహిళా శిశు దర్శిని అందజేత



శిశుదర్శిని పత్రాలు అందిస్తున్న భారతీదేవి

తొట్టంబేడు, జనవరి 3: మండలంలోని చోడవరంలో బుధవారం ఎంపీడీవో భాగ్యలక్ష్మికి తొట్టంబేడు సీడీపీవో భారతీదేవి మహిళా శిశుదర్శిని పత్రాలను అందించారు. పంచాయతీ పరిధిలోని బాలింతలు, గర్భిణులు, కిషోర బాలికలు, అంగX వాడీ విద్యార్థులు, అంగX వాడీ కేంద్రానికి సంబంధించిన పూర్తి సమాచారం ఈ మహిళా శిశుదర్శినిలో పొందుపరచినట్లు సీడీపీవో తెలిపారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సీడీపీవో సూచించారు.

వరదయ్యపాళెంలో మొక్కుబడిగా 'జన్మభూమి'



అరుదూరులో సంక్రాంతి సరుకులు అందిస్తున్న అధికారులు

వరదయ్యపాళెం, జనవరి 3: మండలంలోని నెలటూరు, కడూరు, అరుదూరు పంచాయతీల్లో బుధవారం జరిగిన జన్మభూమి కార్యక్రమం మొక్కుబడిగా సాగింది. అరుదూరు సభలో జన్మభూమి ప్రత్యేకాధికారి బాలకిషోర్ మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు.అనంతరం లబ్ధిదారులకు సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ఎంపీపీ జీవమ్మ,ప్రత్యేకాధికారి రామకృష్ణారెడ్డి, అధికారులు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే 'జన్మభూమి'





కేవీబీపురంలో సంక్రాంతి కానుకలను అందజేస్తున్న అధికారులు, నేతలు - తొట్టంబేడు సభలో పాల్గొన్న పోలమ్మ తదితరులు

కేవీబీపురం, జనవరి 3: ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ప్రత్యేకాధికారి సతీష్‌కుమార్ అన్నారు. మండలంలో బుధవారం అంజూరు, గుంటిపేడు, సూరమాల గ్రామాల్లో జన్మభూమి గ్రామ సభలు నిర్వహించారు. సభలో ప్రత్యేకాధికారి మాట్లాడుతూ అధికారులు ప్రజల వద్దకే వచ్చి సమస్యలు పరిష్కరిస్తారన్నారు.అంజూరులో అర్హత ఉన్నా పింఛన్లు ఇవ్వడం లేదని కొందరు వృద్ధులు అధికారుల దృష్టికి తెచ్చారు. అంజూరుపాళెంలో అంగX వాడీ కేంద్రాన్ని నిర్మించాలని గ్రామస్థులు కోరారు. గుంటిపేడులో సిమెంటు రోడ్డు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరారు. సూరమాలలో ఆక్రమణకు గురైన గో-పొలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, నిరుపేదలకు పంచాలని కోరారు. తహసీల్దారు ప్రకాష్‌బాబు స్పందిస్తూ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

అనంతరం లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి సరుకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సీతారామయ్య, హౌసింగ్ ఏఈ రాము, ఏవో చిట్టిబాబు, ఏఎస్ఐ ప్రతాప్, ఏఎంసీ చైర్మX రామాంజుల నాయుడు, మండల టీడీపీ అధ్యక్షుడు మునస్వామి యాదవ్, వైస్ ఎంపీపీ కిరణ్ యాదవ్, జడ్పీటీసీ వాణి, సర్పంచX లు లీలావతి, కళావతి, మురళి, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

తొట్టంబేడు, జనవరి 3: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎంపీపీ పోలమ్మ తెలిపారు. మండలంలోని చోడవరం, గుండేలిగుంట, పెన్నలపాడు గ్రామాల్లో బుధవారం జరిగిన గ్రామసభల్లో ఆమె మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు ప్రజల వద్దకే వచ్చి సమస్యలు తెలుసుకోవడం ఈ గ్రామ సభల ధ్యేయమన్నారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.తహసీల్దారు యుగంధర్, ప్రత్యేకాధికారి ప్రభాకర రెడ్డి, ఎంపీడీవో భాగ్యలక్ష్మి, తొట్టంబేడు మార్కెట్ కమిటీ చైర్మX రామాంజుల నాయుడు, మండల టీడీపీ అధ్యక్షుడు మురళి నాయుడు, సీడీపీవో భారతీదేవి, ఏవో మణి, సర్పంచX లు సుధాకర రెడ్డి, యానాదయ్య, పలు శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి





కోవనూరు, లింగమనాయుడుపల్లెలో సావిత్రిబాయికి నివాళులు అర్పిస్తున్న విద్యార్థులు తదితరులు

కేవీబీపురం, జనవరి 3: మండలంలోని కోవనూరు ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు భాస్కరబాబు మాట్లాడుతూ భారతదేశంలో తొలి ఉపాధ్యాయినిగా సావిత్రిబాయి పూలే చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆ కాలంలోనే అగ్రకులాల పెత్తనాన్ని ఎదిరించి నిలిచిన వనిత అన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తొట్టంబేడు, జనవరి 3: మండలంలోని లింగమనాయుడుపల్లె ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ప్రధానోపాధ్యాయుడు చెంచయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాలికల చదువు కోసం దేశంలోనే మొట్టమొదటి పాఠశాలను స్థాపించిన ఘనత సావిత్రిబాయికే దక్కిందన్నారు.ఉపాధ్యాయులు ఉమామహేశ్వరి, గంధం చంద్రశేఖర్, ఎస్ఎంసీ సభ్యులు పాల్గొన్నారు.

బుచ్చినాయుడుకండ్రిగ, జనవరి 3: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచX ఎం విజయకుమారి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు నిర్వహించారు. సావిత్రిబాయిపూలే సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

'జన్మభూమి'ని సద్వినియోగం చేసుకోండి



పార్లపల్లె సభలో మాట్లాడుతున్న నరసింహమూర్తి

బుచ్చినాయుడుకండ్రిగ, జనవరి 3: జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో నరసింహమూర్తి తెలిపారు. మండలంలోని కొత్తపాళెం, పార్లపల్లె, పల్లమాల గ్రామాల్లో బుధవారం జన్మభూమి గ్రామ సభలు నిర్వహించారు. ప్రజలు సమస్యలపై పెద్ద ఎత్తున అర్జీలు అందజేశారు. రాష్ట్ర మేదర కార్పొరేషన్ చైర్మన్ సుందరయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కన్నయ్య నాయుడు, ప్రత్యేకాధికారి విద్యాసాగర్, టీడీపీ నేత సుధాకర నాయుడు, సర్పంచ్‌లు గిరిధర్, కృష్ణకుమారి, శ్యామలమ్మ, పెంచలయ్య, భూపయ్య, ఇన్‌చార్జి తహసీల్దార్ విజయసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. కాగా, పల్లమాల సభలో వైసీపీ నేత గోపాల్‌రెడ్డి పింఛన్లు టీడీపీ కార్యకర్తలకే ఇస్తున్నారని ఆరోపించారు. స్పందించిన టీడీపీ నేతలు పార్టీల కతీతంగా పింఛన్లు మంజూరు చేస్తుంటే ప్రజలను తప్పుతోవ పట్టించడం సబబు కాదని హితవు పలికారు.

సమస్యలు తప్పక పరిష్కరిస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న పొన్నారావు

ఏర్పేడు, జనవరి 3: ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి-మా ఊరు కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్లు శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మX రంగినేని చెంచయ్య నాయుడు అన్నారు. మండలంలోని పాగాలి, పంగూరు, జంగాలపల్లె, చిందేపల్లె గ్రామాల్లో తహసీల్దారు శేషగిరిరావు, ఎంపీడీవో చిన్నరెడ్డెప్ప ఆధ్వర్యంలో బుధవారం గ్రామ సభలు నిర్వహించారు.జంగాలపల్లె గ్రామ సభలో సీపీఎం నాయకులు ప్రజా సమస్యలపై తహసీల్దారు శేషగిరిరావుకు వినతి పత్రం అందజేశారు.కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు పొన్నారావు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గురవారెడ్డి, ఎంపీటీసీ రమణయ్య యాదవ్, ఏవో సుహార్‌లత, ఇరిగేషX జేఈ జయకుమార్, గృహ నిర్మాణ శాఖ ఏఈ రవివర్మ, టీడీపీ నేతలు నాగేశ్వరరావు, పార్థసారథి రెడ్డి, చెంచురామానాయుడు పాల్గొన్నారు. పాగాలి, చిందేపల్లె, పంగూరు,జంగాలపల్లె సభల్లో లబ్ధిదారులకు సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి



ప్రతిభ చూపిన క్రీడాకారులతో ఉపాధ్యాయులు

ఏర్పేడు, జనవరి 3: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని స్థానిక జడ్పీ ఉన్నత ప్రధానోపాధ్యాయుడు రామచంద్రనాయుడు అన్నారు.బుధవారం ఆయన ఆధ్వర్యంలో 2017-18లో వివిధ క్రీడా పోటీల్లో విజేతలైన తమ పాఠశాల విద్యార్థులను ఘనంగా సత్కరించి అభినందించారు. శ్రీకాళహస్తిలో జరిగిన జోనల్, రాష్ట్రంలోని పలు చోట్ల జరిగిన క్రీడల్లో తమ విద్యార్థులు ప్రతిభ చూపడం అభినందనీయమని హెచX ఎం అన్నారు. ఈ కార్యక్రమంలో పీడీ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పుంగనూరు

పుంగనూరు - సోమల - చౌడేపల్లె - రామసముద్రం - సదుం - రొంపిచెర్ల

నేటి నుంచి సదుంలో జగన్ పాదయాత్ర

సదుం, జనవరి 3: వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి ప్రజాసంకల్ప యాత్ర గురువారం నుంచి శనివారం వరకు సదుం మండలంలో కొనసాగనున్నట్లు జడ్పీటీసీ సోమశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పాదయాత్రకు భారీ ఎత్తున స్వాగత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. 79 ఏ చింత మాకులపల్లె, ఊటుపల్లె, రెడ్డివారిపల్లె మీదుగా పాదయాత్ర 5న శుక్రవారం సదుం చేరుకుంటుందన్నారు. స్థానిక వీఆర్ఆర్ సర్కిల్‌లో ఎంపీ మిథునరెడ్డి కేటాయించిన రూ.16 లక్షలతో నూతనంగా నిర్మించిన బస్ షెల్టర్‌ను జగన్ ప్రారంభించి బహిరంగ వేదికపై ప్రసంగిస్తారన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు



పుంగనూరు జన్మభూమిలో మాట్లాడుతున్న టీడీపీ ఇన్ చార్జి వెంకటరమణరాజు



చౌడేపల్లె మండలం చారాలలో మహిళలకు ప్లాస్టిక్ బుట్టలు పంపిణీ చేస్తున్న వెంకటరమణరాజు, శ్రీనాథరెడ్డి

పుంగనూరు/రామసముద్రం/చౌడేపల్లె/సోమల/సదుం, జనవరి 3: అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడానికి జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పుంగనూరు నియోజకవర్గ టీడీపీ ఇన్ చార్జి ఎం.వెంకటరమణ రాజు పేర్కొన్నారు. బుధవారం పుంగనూరు తాటిమాకుల పాళ్యం, ఎల్ఐసీ కాలనీ, దోబీ కాలనీల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ సీఎం అన్నివర్గాల ప్రజలు, మహిళాభివృద్ధి కోసం పని చేస్తున్నారని కొనియాడారు. ప్రతిపక్షపార్టీలు ఉనికి కోసం విమర్శలు చేస్తున్నాయని ఎద్దేవా చేశారు. మున్సిపల్ కమిషనర్ కెఎల్.వర్మ మాట్లాడుతూ మున్సిపాలిటీని స్వచ్ఛసర్వేక్షణ్‌లో ముందుకు తీసుకెళ్లడానికి ప్రజలు సహకరించాలని కోరారు. సమావేశంలో కౌన్సిలర్లు శ్రీకాంత్, ప్రకాష్, టీడీపీ నాయకులు ఖలీల్, సుబ్బరాయప్ప, రామకృష్ణమరాజు, మధుసూదన్ రాయల్, నదీం, దినేష్, మున్సిపల్ అధికారులు, మహిళలు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని నేతిగుంట్లపల్లె, సుగాలిమిట్ట గ్రామాల్లో జరిగిన జన్మభూమి గ్రామసభల్లో జరిగాయి. ఈ సందర్భంగా ఎంపీడీవో లక్ష్మీపతినాయుడు మాట్లాడుతూ పింఛన్లు, రేషన్ కార్డులు, గృహాల కోసం లబ్దిదారులు దరఖాస్తులు చేసుకోవాలని, దరఖాస్తులను పరిశీలించి అర్హులందరికి పథకాలు అందజేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సమావేశంలో తహసీల్దార్ మాధవరాజు, ఎంఈవో లీలారాణి, ఏపీవో శ్రీనివాసులు, టీడీపీ నాయకులు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

● రామసముద్రం మండలం ఎలకపల్లె, చెంబకూరు జన్మభూమి గ్రామసభల్లో టీడీపీ నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రామసభలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతు రుణమాఫీ పత్రాలు, మహిళా సంఘాల రుణాల చెక్కులు, నూతన పింఛన్లు, రేషన్ కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. సమావేశాల్లో మండల ప్రత్యేకాధికారి వెంకటరమణ, ఎంపీడీవో వెంకటసిద్దయ్య, తహసీల్దారు రామచంద్రయ్య, జన్మభూమి కమిటీ సభ్యులు, సర్పంచులు తిప్పన్న, లక్ష్మీనారాయణమ్మ, ఎంపీటీసీ చలపతినాయుడు, కాపుసంఘ మండలాధ్యక్షుడు సీతప్ప, టీడీపీ మండలాధ్యక్షుడు కృష్ణంరాజుయాదవ్, గుండ్లపల్లె రామకృష్ణారెడ్డి, శివారెడ్డి, గోపాల్‌రెడ్డి, ఏవో సంధ్య, డాక్టర్లు ప్రవీణ్‌కుమార్, సాయిసుధ, మదనపల్లె టీడీపీ నాయకులు బోడిపాటి శ్రీనివాస్, బొమ్మనచెరువు శ్రీరాములు, గౌతమ్‌రెడ్డి, రామ్‌దాస్‌చౌదరి, పూలకుంట్లపల్లె శ్రీనివాసులు, మునస్వామిరెడ్డి, మహేష్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

● చౌడేపల్లె మండలం చారాల, శెట్టిపేట పంచాయతీల్లో పుంగనూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి వెంకటరమణరాజు జన్మభూమిలో మాట్లాడుతూ చంద్రబాబునాయుడు పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. టీడీపీ సమన్వయకర్త ఎన్ . శ్రీనాథరెడ్డి మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికే జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తహసీల్దార్ భాగ్యలత మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.ఎంపీడీవో శంకరయ్య మాట్లాడుతూ గ్రామాల్లో పరిశుభ్రత కోసం పారిశ్రామికవేత్త దామోదరరాజు ఇంటింటికి రెండు ప్లాస్టిక్ బుట్టలను తడి, పొడి చెత్త వేయడానికి ఇంటింటికి రెండు బుట్టలు చొప్పున ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. దాత దామోదరరాజును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసులు, సర్పంచ్‌లు శంకర, రామలక్ష్మమ్మ, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు ప్రదీప్‌రాజు, మండల టీడీపీ అధ్యక్షుడు గువ్వల రామకృష్ణారెడ్డి, పారిశ్రామికవేత్త దామోదరరాజు, ఎస్ఐ శ్రీనివాస్, ఏవో మోహన్‌కుమార్, ఏఈ విశ్వనాథరెడ్డి, ఈవోపీఆర్డీ విద్యాసాగర్, ఆర్ఐలు, వీఆర్వోలు పాల్గొన్నారు.

● సోమల మండలం నంజంపేట, పొదలగుంటపల్లె పంచాయతీల్లో జన్మభూమి కార్యక్రమంలో జడ్పీటీసీ విమల మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి నరసింహాచారి, ఎంపీడీవో శ్రీనివాసులు, తహసీల్దార్ లక్ష్మీప్రసూన, టీడీపీ నేతలు యదుశేఖర్‌నాయుడు, సుబ్రహ్మణ్యంనాయుడు, రమేష్, శ్రీనివాసులు, అష్రఫ్‌అలీ, బాబురావు, రమణయ్య పాల్గొన్నారు.

● సదుం మండలం జోగివారిపల్లెలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ప్రభుత్వ క్షేత్రస్థాయి సిబ్బందిపై తహసీల్దార్ హనుమానాయక్ అసహనం వ్యక్తం చేశారు. గ్రామసభకు పలువురు అధికారులు గైర్హాజరు కాగా హాజరైన సిబ్బంది పలువురు సభ వెనుకవైపుకు వెళ్లి పిచ్చాపాటి మాటలతో సభకు అంతరాయం కలిగించడం సమంజసం కాదని తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. ఎంపీడీవో దేవేంద్రబాబు, డాక్టర్ శంకర్, ఏసీడీఎస్ సూపర్‌వైజర్లు నాగరత్న, నీలకంఠలు పాల్గొన్నారు.

ప్రైవేటు హజ్ యాత్రకు గడువు పెంచండి

పుంగనూరు రూరల్, జనవరి 3: ప్రైవేటు హజ్ యాత్రకు ప్రభుత్వం ఈనెల చివరివరకు గడువు పెంచాలని సెంట్రల్ హజ్ కమిటీ సభ్యులు ఇర్ఫాన్ అహ్మద్, ఇనాయత్ హుసేన్ ఖురేషిలకు బుధవారం ఢిల్లీలో వినతి చేసినట్లు బీజేపీ రాష్ట్ర మైనార్టీ మోర్చా కార్యదర్శి అయూబ్‌ఖాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటుహజ్ యాత్ర వెళ్లడానికి ఈ నెల 5 వరకు అవకాశం ఇచ్చారని, మొట్టమొదటిసారిగా ప్రవేశపెట్టడంతో ఈ పథకంపై అవగాహన లేదన్నారు. కాబట్టి ఈ నెల చివరి వరకు గడువు పెంచాలని కోరడంతో వారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ప్రధాని నరేంద్రమోదీ తలాక్‌బిల్లుతో మైనార్టీ మహిళల గుండెల్లో నిలిచిపోయారని కొనియాడారు. హజ్‌యాత్రకు ఒంటరి మహిళలకు అవకాశం కల్పించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య



చౌడేపల్లె, జనవరి 3: మనస్తాపంతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చౌడేపల్లె మండలంలో బుధవారం వెలుగుచూసింది. ఎస్ఐ శ్రీనివాస్ కథనం మేరకు.... మండలంలోని చిన్నకొండామర్రికి చెందిన గోవిందప్ప కుమారుడు సి.భాస్కర్(40) స్థానిక బస్టాండ్ సమీపంలో బార్బర్ షాపు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడేవాడు. ఈ నేపథ్యంలో భాస్కర్ తాగుడుకు బానిసై తన అన్న రమణ ఇంట్లో సుమారు లక్ష రూపాయలు విలువచేసే బంగారు నగలు, నగదును చోరీ చేయగా అతనిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో గ్రామంలో పంచాయతీ నిర్వహించగా భాస్కర్ దొంగతనం అంగీకరించి డబ్బు ఇవ్వడానికి రెండు రోజుల వ్యవధి అడిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే చెడుగుట్లపల్లె గ్రామానికి వెళ్లే మార్గంలో ఓ చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చుట్టు పక్కల పొలాల్లో ఉన్న రైతులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని భాస్కర్ శవాన్ని శవపరీక్ష నిమిత్తం పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. మృతునికి భార్య ,ఇద్దరు పిల్లలు ఉన్నారు.

ప్రతి శుక్రవారం కోర్టుకెళ్లే వ్యక్తి ప్రజలకేం సందేశం ఇస్తారు

రామసముద్రం, జనవరి 3: ప్రతి శుక్రవారం కోర్టుకెళ్లే వ్యక్తి ప్రజలకేం సందేశం ఇస్తారని టీడీపీ రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి బొమ్మనచెరువు శ్రీరాములు విమర్శించారు. బుధవారం చెంబకూరులో విలేకరులతో ఆయన మాట్లాడుతూ వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి తండ్రి సీఎంగా ఉన్న సమయంలో రూ.లక్ష కోట్లు దండుకుని 11 కేసుల్లో ముద్దాయిగా ఉండి కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని ఎన్ని మాటలు చెప్పినా ప్రజలు ఆయన్ను నమ్మరని ఎద్దేవా చేశారు. సమావేశంలో నాయకులు బోడిపాటి శ్రీనివాసులు, రాంధాస్‌చౌదరి, అఖిలభారత కాపు జిల్లా అధ్యక్షుడు శివరామ్‌రాయల్, గౌతంరెడ్డి, సర్పంచ్ తిప్పన్న, ఎంపీటీసీ చలపతినాయుడు, శివారెడ్డి, గుండ్లపల్లె రామకృష్ణారెడ్డి, కృష్ణంరాజు, మునస్వామిరెడ్డి, మహేష్ రెడ్డి పాల్గొన్నారు.

క్రికెట్ విజేత మనేవారిపల్లె జట్టు

రామసముద్రం, జనవరి 3: మూడురోజులుగా ఉత్కంఠగా జరుగుతున్న క్రికెట్ పోటీల్లో బుధవారం మనేవారిపల్లె జట్టు విజయాన్ని సొంతం చేసుకుంది. 15 జట్లు ఈ క్రికెట్ పోటీల్లో పాల్గొన్నాయి. ఫైనల్స్‌కు నారేవారిపల్లె, మనేవారిపల్లె జట్లు చేరుకుని హోరాహోరీగా తలపడ్డాయి. నారేవారిపల్లె జట్టు 12 ఓవర్లకు 80 పరుగులు తీయగా, మనేవారిపల్లె జట్టు 12 ఓవర్లకు 140 పరుగులు తీసి విన్నర్స్‌గా నిలిచింది.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



సావిత్రిబాయి పూలేకు నివాళులర్పిస్తున్న నాయకులు

పుంగనూరు రూరల్/రామసముద్రం, జనవరి 3: పుంగనూరు ఇందిరా సర్కిల్‌లో సావిత్రిబాయి పూలే 187వ జయంతి వేడుకలను బుధవారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల ఐక్యవేదిక నేతలు ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భం గా బీసీ నాయకుడు అద్దాల నాగరాజ మాట్లాడుతూ మహారాష్ట్రకు చెందిన సతారా జిల్లా నయ్‌గావ్ గ్రామంలో ఓ సాధారణ రైతు కుటుంబంలో జన్మించి దేశం కోసం ఆమె ఎంతో సేవ చేశారని, సామాజిక విప్లవ టీచర్‌గా ఎన్నో ఉద్యమాలు చేసి ధీరవనితగా నిలిచారని కొనియాడారు. ప్రస్తుతం మహిళలు రాజకీయ, విద్య, ఉద్యోగపరంగా కొనసాగుతున్నారంటే అప్పట్లో ఆమె చేసిన ఉద్యమాలే కారణమని జేవీ, నాగరాజ పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు రామచంద్రయ్య, మున స్వామి, రమణ, కృష్ణప్ప, యశ్వంత్ మాదవ్, రెడ్డెప్ప, ఇంతియాజ్, గిరి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

● రామసముద్రం టీటీసీ కాలేజీలో జరిగిన సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఉద్యోగ సంఘ నాయకులు మధుబాబు మాట్లాడుతూ దేశం కోసం ఉద్యమాలు చేసి పోరాడిన సావిత్రిబాయి ఆశయాలను అనుసరించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఉపాధ్యాయులు రాజకుమారి, నరసింహులు, ఆయూబ్ ఖాన్ , విద్యార్థి సంఘ నాయకులు శేషాద్రి, బద్రీ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

శతాధిక వృద్ధుడి మృతి



నాగరామిరెడ్డి (ఫైల్ ఫొటో)

చౌడేపల్లె, జనవరి 3: మండలంలోని కాటిపేరి పంచాయతీ వడ్డివారిపల్లెకు చెందిన శతాధిక వృద్ధుడు నాగరామిరెడ్డి (110) బుధవారం మృతి చెందాడు. గ్రామంలో మూడు తరాల తమ కుటుంబ సభ్యులను చూసిన నాగరామిరెడ్డి మృతి పట్ల పలువురు సంతాపాన్ని వ్యక్తం చేశారు.

15 ఆటోలు సీజ్

చౌడేపల్లె, జనవరి 3: నిబంధనలకు విరుద్ధంగా సామర్థ్యానికి మించి ప్రయాణికులను తరలిస్తున్న 15 ఆటోలను సీజ్ చేసినట్లు బుధవారం ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. సక్రమంగా రికార్డులు లేని, నిబంధనలకు విరుద్ధంగా చౌడేపల్లె నుంచి వివిధ ప్రాంతాలకు ప్రయాణికులను తరలిస్తున్న ఆటోలను సీజ్ చేసి మదనపల్లె మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాజగోపాల్‌కు అప్పచెప్పినట్లు ఆయన తెలిపారు.

చదివిన పాఠశాల అభివృద్ధికి సహకరిద్దాం

56 ఏళ్ల తర్వాత కలిసిన పూర్వవిద్యార్థులు



గూడూరుపల్లెలో సమావేశమైన బసవరాజ స్కూలు పూర్వ విద్యార్థులు

పుంగనూరు రూరల్, జనవరి 3: పుంగనూరులో 56ఏళ్ల క్రితం ఎస్ఎస్ఎల్‌సీ చదివి వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వవిద్యార్థులు బుధవారం సమావేశమై నాటి జ్ఞాపకాలు నెమరేసుకున్నారు. వీరు 1961-62లో జమీందారీ ఏలుబడిలో బసవరాజ ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో చదివారు. శేషజీవితంలోని చరమాంకంలో అందరూ సమావేశం కావడానికి పలమనేరు రోడ్డులోని ప్రశాంత వాతావరణంగల గూడూరుపల్లె శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని వేదికగా ఏర్పరుచుకున్నారు. అప్పటి విద్యార్థులుగా ఉన్న తమ ఫోటోలను చూసుకుని సంబరపడిపోయారు. అప్పటి రోజులు వేరు, ఇప్పటి రోజులు వేరు అంటూ ఒక్కరిని ఒక్కరూ కౌగిలించుకుంటూ బాగున్నావారా అంటూ పలకరించుకున్నారు.

సినిమాగైడ్

వెంకటేశ్వర	2 కంట్రీస్
తాజ్‌మహల్	ఎంసీఏ
గోకుల్	హలో
ఎంఎస్ఆర్	ఒక్కక్షణం

ముక్కంటి ఆలయ దర్శన వేళలు

శ్రీకాళహస్తి : ధనుర్మాసం సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో ప్రతిరోజు మొదటి కాలాభిషేకం, ద్వితీయ కాలాభిషేకం ఆలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. ధనుర్మాసం ముగిసే వరకు సుప్రభాత సేవ రద్దు చేశారు. **ఉదయం** 3-00 గంటలకు : పురవీధులలో జేగంట, 4-00 గంటలకు : మంగళవాయిద్యాలు, 4-15 గంటలకు : తిరుమంజనం, 4-30కు : గోపూజ, సర్వదర్శనం, 5-00కు : ప్రథమ కాలాభిషేకం, 6-00కు : ద్వితీయ కాలాభిషేకం, 7-00కు పరివార ఆలయాల నైవేద్యం, నిత్యోత్సవం, పురవీధులలో గొబ్బి ఉత్సవం, 10-00 గం.లకు : ఉచ్చి కాలాభిషేకం, **సాయంత్రం** 4-30 గం.లకు: ప్రదోష కాలాభిషేకం, **రాత్రి** 8-30 గం.లకు (మంగళ, బుధ, గురువారాలు), రాత్రి 9-00 గంటలకు (శుక్ర, శని, ఆది, సోమవారాలు): పళ్లియర పూజ.

రేపు ముగ్గుల పోటీ

శ్రీకాళహస్తి అర్బన్, జనవరి 3: పట్టణంలోని వరదరాజస్వామి ఆలయంలో శుక్రవారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు సిటిజన్స్ వెల్ఫేర్ ఫోరం ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు ఓ ప్రకటనలో తెలిపారు. సంక్రాంతి సందర్భంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు, వివరాలకు 92912 26699 నెంబర్లో సంప్రదించాలని తెలిపారు.

శ్రీకాళహస్తిలో సినిమాలు...

సాయిరాం :జూలియట్ లవర్ ఆఫ్ ఇడియట్
బలరాం : ఒక్క క్షణం
శ్రీనివాస : తొలిపరిచయం
విజయలక్ష్మి : ,గరుడవేగ
ఆర్.ఆర్ :ఎంసీఏ(మిడిల్‌క్లాస్‌అబ్బాయి)
రామచంద్ర : హలో

అభివృద్ధికి అద్దం చంద్రబాబు

ఇన్ చార్జి చైర్మన్ పార్థసారథి

శ్రీకాళహస్తి అర్బన్, జనవరి 3 : ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధికి నిలువుటద్దం అని శ్రీకాళహస్తి పురపాలక సంఘ ఇన్ ఛార్జి చైర్మన్ ముత్యాల పార్థసారథి అన్నారు. పట్టణంలో బుధవారం జన్మభూమి-మా ఊరు సభ జరిగింది. మొదట పురపాలక సంఘ 5వ వార్డు సభ కుందేటివారి వీధిలో జరిగింది. సాంస్కృతిక కార్యక్రమాలు, జానపద గీతాలతో సమావేశం మొదలైంది.ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలకులు, అధికారులు వచ్చి సమస్యలు పరిష్కరించడానికే గ్రామ సభలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాభివృద్ధి కోసం, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్నారని చెప్పారు. 7వ వార్డు సభ గాండ్లవీధిలో, 8వ వార్డు సభ ఎన్జీవో హోంలో జరిగాయి. ఈ కార్యక్రమాల్లో పురపాలక సంఘ కమిషనర్ రమేష్‌బాబు, శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్ గురవయ్య నాయుడు, శాప్ మాజీ చైర్మన్ పీఆర్ మోహన్ ,కౌన్సిలర్లు శాంతి,రవి, సుప్రజ, ఉదయ్, గురు నాగరాజు, విజయకుమార్, కె.జయ, టీడీపీ నాయకులు ఉష, పులి రామచంద్ర, రేణుకమ్మ, ప్రమీలమ్మ, షాకీరాలీ, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.


రేషన్ కార్డు అందజేస్తున్న గురవయ్య నాయుడు, పార్థసారథి

సంక్షిప్తం

సానుభూతి కాదు... ప్రోత్సాహం ఇవ్వాలి


చిన్నారితో మాట్లాడుతున్న శ్రీనివాస్

శ్రీకాళహస్తి రూరల్, జనవరి 3: దివ్యాంగులైన చిన్నారులపై సానుభూతి కాకుండా ప్రోత్సాహం అందించాలని జిల్లా సహిత విద్య కో-ఆర్డినేటర్ కె.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మండల కార్యాలయ ప్రాంగణంలోని భవిత కేంద్రాన్ని బుధవారం ఆయన సందర్శించారు. చిన్నారులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు.రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవిత కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. కార్యక్రమంలో ఐఈఆర్‌టీలు జనార్ధన్ , మజ్ను, తదితరులు పాల్గొన్నారు.

యానాదులను ఆదుకోండి


కలెక్టర్‌ను సన్మానిస్తున్న నేతలు

శ్రీకాళహస్తి అర్బన్, జనవరి 3: యానాదులను ఆదుకోవాలని ఏపీ యానాది సంఘం నాయకులు చందమామల కోటయ్య బుధవారం కలెక్టర్ ప్రద్యుమ్నను కోరారు. ఈ మేరకు కలెక్టర్‌ను ఆయన కార్యాలయంలో కలిసి యానాదుల సమస్యలను విన్నవించారు. అనంతరం కలెక్టర్‌ను దుశ్శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మోహన్ , మునికుమార్, లోకయ్య, తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే ఆదర్శ మహిళ


సావిత్రిబాయికి నివాళులర్పిస్తున్న కేవీపీఎస్ నాయకులు

శ్రీకాళహస్తి రూరల్ జనవరి 3: దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయమని,ఆదర్శ ఉపాధ్యాయిని అని ఎంఈవో భువనేశ్వరి అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని బుధవారం స్థానిక ఎమ్మార్సీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ సావిత్రిబాయి సేవలను కొనియాడారు. అనంతరం ఎంఈవోతో పాటు ఉపాధ్యాయినులు సునందాదేవి, శ్రీలత, పద్మశ్రీని ఘనంగా సత్కరించారు.గాలి సురేష్, కృష్ణయ్య, నాగేంద్ర, బాబు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి అర్బన్, జనవరి 3: పట్టణంలోని బీపీ అగ్రహారంలో నిర్వహించిని సావిత్రిబాయి జయంతి వేడుకల్లో శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్ గురవయ్య నాయుడు, పురపాలక సంఘ ఇన్ ఛార్జి చైర్మన్ పార్థసారథి, శాప్ మాజీ చైర్మన్ మోహన్ , టీడీపీ నాయకులు రామచంద్ర, ఉష, సుప్రజ, తదితరులు పాల్గొన్నారు.పట్టణ శివారులోని అమ్మ ఆశ్రమంలో టీడీపీ బీసీ విభాగం నాయకులు వృద్ధులకు పండ్లు,పాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నేతలు బుజ్జి, గంగాధరం, ఉమేష్, భాస్కరయ్య తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని స్కిమ్స్ డీఎడ్ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీకుమార్, కులవివక్ష పోరాట సమితి కార్యాలయంలో నాయకులు కుమార్, సురేష్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

జన్మభూమి సభలో 'గందరగోళం'

శ్రీకాళహస్తి, జనవరి 3: శ్రీకాళహస్తి పురపాలక సంఘం 6వ వార్డులో జరిగిన జన్మభూమి సభలో గందరగోళం నెలకొంది. మొదట ప్రొటోకాల్ విషయంపై టీడీపీ, వైసీపీ నేతల మధ్య వాదన మొదలైంది. వైసీపీ నేత మిద్దెల హరి మాట్లాడుతూ సభను స్థానిక ప్రజాప్రతినిధి ప్రారంభించాలని కోరారు. ఇందుకు టీడీపీ నాయకులు నిరాకరించారు. అయితే టీడీపీ నేత పీఆర్ మోహన్ మొదట స్థానిక ప్రజాప్రతినిధికే అవకాశం ఇవ్వాలని సూచించడంతో వాదన సమిసిపోయింది. వైసీపీ నేత హరి మాట్లాడుతూ జన్మభూమిలో మంజూరైన రేషన్ కార్డులు, పింఛన్లను వెల్లడించాలని పట్టుబట్టారు. అధికారులు ఐదు కార్డులు మంజూరైనట్లు చెప్పడంతో వివాదం మొదలైంది. కేవలం ఐదు కార్డులే మంజూరుకావడం ఏమిటని హరి విమర్శించారు. మంజూరైన ఐదు కార్డులను అక్కడే పంపిణీ చేయాలని పట్టుబట్టారు. దీంతో అధికార పార్టీ నేతలు మాట్లాడుతూ మంజూరైన కార్డులు ఆన్ లైన్ లో నమోదయ్యాయని, ఫిబ్రవరి నుంచే లబ్ధి చేకూరుతుందని చెప్పారు. కాగా, ఈ వార్డులో ఉన్న రెండు ఎస్టీకాలనీల అభివృద్ధికి నిధులు కేటాయించి, తిరిగి ఇతర వార్డులకు మళ్లించారని మిద్దెల హరి ఆరోపించారు. దీంతో టీడీపీ నాయకులు మాట్లాడుతూ మంగళవారం 4వ వార్డులో జరిగిన జన్మభూమికి స్థానిక కౌన్సిలర్ అయ్యుండి, గైర్హాజరైన మిద్దెల హరి ఇక్కడ మాట్లాడటం హాస్యాస్పదం అని ఎద్దేవా చేశారు. దేవి అనే వృద్ధురాలు నాలుగేళ్లగా రేషన్ కార్డు మంజూరు కావడం లేదని వాపోయింది. అదే విధంగా మరో వివాహిత తమకు రేషన్ కార్డు మంజూరు కావడం లేదని ఆరోపించింది.కాగా, ఎస్టీ వార్డు అయిన తమ ప్రాంతంపై టీడీపీ ఉద్దేశ్యపూర్వకంగా నిర్లక్ష్యంచేస్తోందని స్థానిక కౌన్సిలర్ గీత ఇన్ ఛార్జి చైర్మన్ పార్థసారథిని నిలదీశారు. ఎప్పుడూ ప్రజల్లో తిరగని వైసీపీ నాయకులు ఇలా ఆరోపణలు చేయడం వింతగా ఉందని సారథి ఎద్దేవా చేశారు. ఇలా పలు విషయాలపై టీడీపీ, వైసీపీ నాయకుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఓ దశలో ఉద్రిక్తత చోటుచేసుకోగా టీడీపీ సీనియర్ నేతల చొరవతో వివాదం సద్దుమణిగింది.


మిద్దెల హరి, పార్థసారథి వాగ్వాదం

పదికి పది పాయింట్లు సాధించాలి : డీవైఈవో

శ్రీకాళహస్తి అర్బన్, జనవరి 3: పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు పదికి పది పాయింట్లు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని పుత్తూరు డీవైఈవో పంకజాక్షి సూచించారు. సబ్ డివిజన్ పరిధిలో పాఠశాలల ఉపాధ్యాయులకు బుధవారం శ్రీకాళహస్తిలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆంగ్లం,గణితం బోధనపై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. కోర్సు డైరెక్టరు సుబ్రహ్మణ్యం రెడ్డి, పరిశీలకులు చెంగల్‌రాజు, బత్తి నాయుడు, సుబ్రహ్మణ్యం, సీఆర్పీలు పాల్గొన్నారు.

టీడీపీతోనే దళితుల అభివృద్ధి


సమావేశంలో పాల్గొన్న దళిత నాయకులు

శ్రీకాళహస్తి అర్బన్, జనవరి 3: టీడీపీతోనే దళితుల అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ దళిత నేత గోపి తెలిపారు. బుధవారం ఆయన శ్రీకాళహస్తి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ దళిత సంఘాల పేరుతో కొందరు టీడీపీని విమర్శించడం తగదని సూచించారు. టీడీపీలో దళితులు ఎందరో ఉన్నత పదవులు చేపట్టారని గుర్తు చేశారు. ఎస్సీ విభాగం నాయకులు వెంకటయ్య, ఎస్టీ నాయకులు ప్రసాద్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా కార్డుల పంపిణీ

పురపాలక సంఘం 14 వార్డులోని లబ్ధిదారులకు కౌన్సిలర్ ఉదయ్‌కుమార్ చంద్రన్న బీమా కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన బీమా ప్రయోజనాలను ప్రజలకు వివరించారు.

వైద్య శిబిరాలను వినియోగించుకోండి

జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఆయా వార్డుల్లో నిర్వహిస్తున్న వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి వైద్యాధికారి శ్రీనివాస్, హోమియో వైద్యాధికారి బాబు కోరారు.గ్రామ సభల్లో నిర్వహిస్తున్న శిబిరాల్లో అన్ని మందులు అందుబాటులో ఉంటాయని చెప్పారు. శిబిరంలో రోగులకు వైద్య సేవలు అందించి, మందులు అందజేశారు.

'జన్మభూమి' పేదలకు వరం


చంద్రన్న కానుక అందిస్తున్న చెంచయ్య

శ్రీకాళహస్తి రూరల్, జనవరి 3: జన్మభూమి - మా ఊరు కార్యక్రమం పేదలకు వరం లాంటిదని శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెంచయ్యనాయుడు అన్నారు. మండలంలోని రామలింగాపురం, కోదండరామాపురం, సుబ్బానాయుడు కండ్రిగ, బొక్కిసంపాళెం,తొండమానుపురం, తొండమనాడు గ్రామాల్లో బుధవారం జరిగిన జన్మభూమి సభల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం లబ్ధిదారులకు చంద్రన్న కానుకలు అందించారు. తహసీల్దారు సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో మహ్మద్ రఫీ, ఎంపీపీ విజయలక్ష్మి, జడ్పీటీసీ చెంగయ్య, టీడీపీ మండలాధ్యక్షుడు కామేష్‌యాదవ్, వైస్ ఎంపీపీ దొరైరాజ్ రెడ్డి, సర్పంచ్ లు గోవిందరెడ్డి, సునీత, శ్యామల, అధికారులు తదితరుల పాల్గొన్నారు.


సంక్రాంతి సరుకులు అందిస్తున్న మునికృష్ణ

శ్రీకాళహస్తి అర్బన్, జనవరి 3: శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలో ప్రజా ప్రతినిధులు లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. 12, 13, 31 వార్డుల్లో పురపాలక సంఘ ఇన్ ఛార్జి చైర్మన్ పార్థసారథి, పట్టణ బ్యాంకు ఉపాధ్యక్షుడు రామచంద్ర, టీడీపీ నేతలు షాకీరాలీ, రేణుకమ్మ, 24వ వార్డులో కౌన్సిలర్ మునికృష్ణ, 23వ వార్డులో కౌన్సిలరు దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు.